


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




హైదరాబాద్ 27-01-2026 మంగళవారం సంపుటి : 26 | సంచిక : 317 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal Follow us on



# 2026 ఘనంగా గణతంత్ర పండగ





వైవిధ్యం
ఆర్థిక
సైనిక
పాటవం



## నూతన యుద్ధ వ్యూహం

**గణతంత్ర పరేడ్ లో పాత ఆయుధాలకు స్వస్తి • కొత్త సామర్థ్యాల ప్రదర్శన**

**ఢిల్లీ, జనవరి 26 (వుదయం ప్రతినిధి) :** దేశ 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్ ఒక చారిత్రాత్మక ఘట్టం. ఇది వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని సంస్మరించుకుంటూనే, ఆధునీకరణపై బలమైన దృష్టిని ప్రదర్శించింది. కాగా, కర్తవ్యపథ్‌లో జరిగిన ఈ పరేడ్‌లో అనేక ప్రతిష్ఠాత్మక వేదికలు కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈసారి జరిగిన వైమానిక విన్యాసాలలో దేశీయంగా నిర్మించిన లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎల్‌సిఎ) తేజస్ కనిపించలేదు. గత ఏడాది నవంబర్‌లో, భారత వైమానిక దళానికి చెందిన తేజస్ దుబాయ్ ఎయిర్‌షోలో కుప్పకూలి, పైలెట్ మరణించిన విషయం తెలిసింది. అయితే, అది కనిపించకపోవడానికి కారణమిదేనా, కాదా అన్నది మాత్రం నిర్ధిష్టంగా తెలియదు. కాగా, వారసత్వంగా వస్తున్న అగ్ని–2, అగ్ని–3ని మినహాయించగా, అందరి దృష్టి తొలిసారి ప్రదర్శనలో పాల్గొన్న లాంగ్ రేంజ్ యాంటీ షిప్ హైపర్‌సానిక్ మిస్సైల్ (ఎల్ ఆర్– ఎఎస్‌హెచ్‌ఎం) పై పడ్డాయి. దాదాపు మాక్ –10 వేగంతో ఆధునిక కాలపు బ్రహ్మాస్త్రంగా అభివర్ణించే ఈ క్షిపణి, ఎప్పుడూ కనిపించే బాలిస్టిక్ క్షిపణుల ప్రదర్శనల స్థానంలో వచ్చింది. అలాగే, సంప్రదాయంగా బహుళ క్షిపణులు పెట్టగలిగే అవకాశం కున్న పినాకా మల్టీ బారెల్ రాకెట్ లాంచర్ ఈసారి కనిపించలేదు. వాటి స్థానంలో, సైన్యం యూనివర్సల్ రాకెట్ లాంచర్ వ్యవస్థ సూర్యాస్త్రను ప్రవేశపెట్టింది. దాదాపు 300 కిమీల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించగల సూర్యాస్త్ర, భారతదేశ రాకెట్ ఫోర్స్ సిద్ధాంతానికి నూతన కేంద్ర బిందువును సూచిస్తుంది. దీర్ఘశ్రేణి ఖచ్చితత్వం అన్న పరేడ్ ఇతివృత్తం పాత, తక్కువ శ్రేణి వేరియంట్లను మిగులుగా చేస్తుంది. భూతల కవాతులో, ఒకేరకమైన ట్యాంకులు పొడవైన వరుసలో ఉండే సాంప్రదాయ శైలి స్థానంలో, ఆధునిక సైనిక

మిగతా 2లో

## అభివృద్ధిలో తెలంగాణ రైజింగ్



పరేడ్ గ్రౌండ్స్ గణతంత్ర వేడుకల్లో పోలీసు వందనం స్వీకరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## క్యూర్, ప్యూర్, రేర్‌తో సమతుల్య పాలన

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** అభివృద్ధి విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కితాబిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ విజన్ – 2047'ద్వారా రాష్ట్రాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తోందని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిని క్యూర్, ప్యూర్, రేర్ గా విభజించి సమతుల్య పాలన అందిస్తోందని ప్రశంసించారు. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యంలో భాగంగా, 2047 నాటికి తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే మహత్తర లక్ష్యాన్ని పెట్టుకోవడం అభినందనీయమన్నారు. వరి ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని గవర్నర్ అన్నారు. ఇప్పటి వరకు రూ.20,617 కోట్లతో సుమారు

మిగతా 2లో

## పట్టణ పేదలకు 72గ. స్థలం

**⏭ అధికారులు ప్రభుత్వ స్థలాలు గుర్తించాలి ⏭ మంత్రి పొంగులేటి**



**వుదయం, మహబూబాబాద్ :** రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు లేని అర్హులైన పేదవారికి 72 గజాల చొప్పున కేటాయించే మహత్తరమైన కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు రాష్ట్ర హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. దానికనుగుణంగా అధికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన వారికి మంజూరైన రైతు సబ్సిడీ యంత్రాలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ తో కలిసి అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. , అలాగే ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు. నాటి ప్రభుత్వం కేవలం రైతు బంధు ఇచ్చి చేతులు దులుపుకుందని చెప్పారు. కానీ ప్రజా పాలనలో రైతు భరోసా, బోనస్ అందిస్తూనే వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ పై రైతులకు అందిస్తున్నామన్నారు. గడచిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజా ప్రభుత్వం రావాలని, ప్రజా ప్రభుత్వం వస్తేనే రైతన్నల కష్టాలు తీరతాయని, రైతులను ఇబ్బంది పెట్టిన బీఆర్ఎస్ పాలనకు చరమ గీతం పాడి రైతులకు మేలు చేసే ప్రజాప్రభుత్వాన్ని బలపర్చారన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల పాలిట గుదిబండగా మారిన ధరణిని బంగాళాఖాతంలో వేసి.. భూ భారతి చట్టాన్ని తెచ్చి భూ తగాదాల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు అన్ని విధాలా మేలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో తప్పకుండా గెలిపించాలని కోరారు. ప్రజల సుభిక్షం కోసం ఇప్పటికే నిరుపేదలకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, విద్యార్థులకు కాస్మొటిక్ మెస్ ఛార్జీలు పెంపు, ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలు, రాష్ట్రంలో సుమారు 26 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత పాలకులు పదేళ్లు అధికారంలో ఉన్నా రుణమాఫీ చేయకుండా రైతన్నలను అరిగోస పెట్టారన్నారు. డబుల్ బెడ్రూంలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్, యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

• టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం చెప్పారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన తాము మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీతో పొత్తుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. తమ అభిప్రాయాన్ని కాంగ్రెస్ నేతలకుకు స్పష్టంగా చెప్పామని తెలిపారు.

## బీజాపూర్‌లో పేలుళ్లు

**గాయపడిన 11మంది జవాన్లు**

**బీజాపూర్, జనవరి 26 :** మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లలో పాల్గొంటున్న భద్రతా సిబ్బందికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎదురుదెబ్బ తగిలింది. యధావిధిగా గాలింపు చర్యల్లో పాల్గొంటున్న సం దర్భంగా ఆరు ఐఇడిలు పేలడంతో 11మంది జవాన్లు తీవ్రంగా గాయాలపాలయ్యారు. వారిని వెంటనే హెలికాప్టర్ ద్వారా రాయ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి నిలకడగానే ఉందని తెలుస్తోంది. బీజాపూర్ జిల్లాలోని ఉసుర్ పశ్చిమ ప్రాంతంలో మావోయిస్టుల ఉనికి గురించి వచ్చిన సమాచారం మేరకు, ఛత్తీస్‌గఢ్ పోలీసుకు చెందిన జిల్లా రిజర్వ్‌గార్డ్ (డిఆర్‌జి), సిఆర్‌పిఎఫ్‌కి చెందిన కోబ్రా యూనిట్ వారిని వేటాడేందుకు బయలుదేరారు. గాయపడిన వారిలో పదిమంది జిల్లా రిజర్వ్‌గార్డ్ కు చెందినవారు కాగా, ఒకరు కోబ్రా యూనిట్ చెందిన జవాను. ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దుల్లో కొరెగుట్ట గుట్టల సమీపంలో ఈ ఆపరేషన్ జరిగింది. అక్కడ నిషేధిత మావోయిస్టు పార్టీ కి చెందిన సాయుధ విభాగమైన పీపుల్స్ లిబరేషన్ గొరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ 1 ఆశ్రయం పొందు తోందన్న సమాచారంతో గాలింపులు ప్రారంభించారు. కొరెగుట్ట గుట్టలు మావోయిస్టులకు సుదీర్ఘకాలంగా కంచుకోట, సురక్షిత స్థానం. వార్తల ప్రకారం, తొలి ఐఇడి ఆదివారం ఉదయం పేలగా, ఇతర పేలుళ్లు మధ్యాహ్నంగా జరిగాయి. జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల ముందు భారీ ప్రాణనష్టాన్ని కలిగించి, ప్రజలలో భయాన్ని వ్యాప్తి చేసేందుకు ఈ చర్యకు పాల్పడినట్టు తెలుస్తోంది. మావోయిస్టులకు వ్యతిరేకంగా దట్టమైన కర్రెగుట్ట గుట్టల వద్ద గత ఏప్రిల్– మే నెలల్లో ఇటువంటి ఆపరేషన్‌నే నిర్వహించి, 31మంది నక్సలైట్లను మట్టుపెట్టారు.

## బిసి ఉప కులాలను లెక్కించాలి

**కేంద్రం బిసిలను అవమానిస్తోంది • బిసి హక్కుల సాధనకు యుద్ధభేరి • తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో బీసీల హక్కుల కోసం తాము 'యుద్ధ భేరి'మోగిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న కులగణనలో కేవలం ప్రధాన కులాలే కాకుండా, బీసీల్లోని ప్రతి ఉప కులాన్ని కూడా విడివిడిగా లెక్కించాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం మోసానికి పాల్పడుతోందని ఆమె ఆరోపించారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన కులగణన డాక్యుమెంట్‌లో 'బీసీ' అనే స్పెషల్ కాలమ్ లేకపోవడం బీసీ సామాజిక వర్గాలను అవమానించడమేనని ఆమె మండిపడ్డారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో 2011లో కాంగ్రెస్ పార్టీ బీసీలను ఏ విధంగానైతే వంచించిందో ఇప్పుడు 2026లో బీజేపీ ప్రభుత్వం అదే పద్ధతిలో అన్యాయం చేస్తోందని విమర్శించారు.

మిగతా 2లో

## సిబ్బందిపై దాడులను సహించం

**• గంజాయి స్మగ్లర్లతో ఎదుర్కొన్న సౌమ్య కుటుంబానికి అండగా ఉంటాం • ఎక్సైజ్ పోలీసులకు త్వరలోనే ఆయుధాలు • మంత్రి జూపల్లి కృష్ణారావు**



**వుదయం, హైదరాబాద్ బ్యూరో : :** ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఇకపై స్మగ్లర్లకు ధీటైన సమాధానం చెప్పేలా ఎక్సైజ్ అధికారులకు త్వరలోనే ఆయుధాలు ఇస్తామని ప్రకటించారు.

## సంతోష్‌కు సిట్ నోటీసులు

**నేడు మధ్యాహ్నం 3 గంటలకు విచారణ**



**హైదరాబాద్ వుదయం బ్యూరో :** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ రావుకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. సంతోష్ రావుకు సిట్ నోటీసులతో ఈ కేసు కొత్త మలుపు తీసుకుంటుందనే ప్రచారం మొదలైంది. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కు అత్యంత దగ్గరగా ఉన్న సంతోష్ రావు... ప్రభుత్వ పర నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నత స్థాయి అధికారుల బదిలీల్లోనూ ఆయన చక్రం తిప్పారనే ప్రచారం అప్పట్లో జరిగింది. ఇదే క్రమంలో పోలీసు శాఖ నిర్ణయాలు.. ప్రధానంగా ఫోన్ ట్యాపింగ్ లోనూ ఆయన ప్రమేయం ఉన్నట్లు సిట్ అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారు. వరుసగా హరీష్.. ఆ తర్వాత కేటీఆర్ విచారణతో ఈ కేసులో కొత్త అంశాలు తెర మీదకు వచ్చాయి. సంతోష్ రావు కు సిట్ నోటీసులతో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. మరోవైపు ఈ కేసులో బీఆర్ఎస్ నేతలపై చర్యలు తీసుకోవటం లేదంటూ బీజేపీ ఆరోపిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వాదన భిన్నంగా ఉంది. ఇదే సమయంలో ఈ కేసులో ప్రభుత్వం ఇక కఠిన చర్యలకు సిద్ధం అవుతోంది. ఈ పరిణామాలు రాజకీయంగా కొత్త మలుపు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

## జనగణన పూర్తికాగానే నియోజకవర్గాల పునర్విభజన : ఎంపి లక్ష్మణ్



**వుదయం, హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణన ముగిసిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. , ఈ మొత్తం ప్రక్రియ వచ్చే ఎన్నికల లోపే పూర్తవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జనగణన ప్రక్రియకు ఎక్కువ సమయం పట్టదని చెప్పారు. కేవలం 6 నెలల కాలంలోనే దీన్ని పూర్తి చేసే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. జనగణన అనేది కేవలం జనాభా లెక్కలకే పరిమితం కాకుండా, శాస్త్రీయ పద్ధతిలో జరుగుతుందన్నారు. దీంతో నియోజకవర్గాల పునర్విభజనకు మార్గం సుగమం అవుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ల అమలుకు జనగణన, పునర్విభజన అనేవి కీలకమైన అడుగులని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. ఈ ప్రక్రియలన్నీ పూర్తయ్యాక, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో

మిగతా 2లో

# నూతన యుద్ధ వ్యూహం

మొదటి పేజీ తరువాయి

చర్యల క్రమాన్ని చిత్రీకరించే ఒకయుద్ధ వ్యూహంలా ప్రవేశపెట్టారు. ఫలితంగా, రోబోటిక్ డాగ్స్, మానవరహిత భూతల వాహనాలతో (యుజివీలు) అనుసంధానించిన టి-90 భీష్మ ట్యాంకులు, ఎంబిటి అర్జున్ వంటి విభిన్న శ్రేణి వాహనాలకు చోటు కల్పించడానికి, టి-72 అజేయ వంటి పాత తరం కవచ వాహనాలను తొలగించారు.

మార్చింగ్ బృందాలలో కూడా చెప్పుకోదగ్గ మార్పులు చోటు చేసుకున్నాయి. గోర్ఖా రైఫిల్స్, మద్రాస్ రెజిమెంట్ వంటి పురాతన యూనిట్లను ఈ సంవత్సరం పరేడ్ నుంచి తొలగించి, భైరవ లైట్ కమాండో బెటాలియన్‌కు తొలిసారి అవకాశం కల్పించారు. వేగవంతమైన, తేలికపాటి పోరాటంలో ప్రత్యేకత కలిగిన ఈ కొత్తగా ఏర్పాటు చేసిన ఉన్నత శ్రేణి యూనిట్‌ను, సంప్రదాయ బలగాలకు, ప్రత్యేక కమెండోలకు మధ్య వారధిగా నిలుస్తూ, భారత పదాతిదళ భవిష్యత్తుగా ప్రదర్శించారు.

సైనిక పరికరాలతో పాటు, 2026 పరేడ్‌లో రక్షణ మంత్రిత్వ శాఖ మూడేళ్ల రొటేషన్ విధానం ప్రకారం 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను మినహాయించారు.

ముఖ్యంగా, మిల్లెట్స్ టు మైక్రోచిప్స్ అనే ఇతివృత్తంతో ఒక హైటెక్ శకటాన్ని ప్రతిపాదించిన కర్ణాటకను, ఢిల్లీ, తెలంగాణతో పాటు మూడేళ్లలో రెండవ సారి మినహాయించడం జరిగింది. ప్రతి రాష్ట్రం 2027 నాటికి కనీసం ఒక్సారైనా పాల్గొనేలా చూడటమే ఈ విధాన లక్ష్యం, కానీ ఇది ప్రధాన సాంస్కృతిక కేంద్రాలను మినహాయించడంపై చర్చకు దారి తీస్తూనే ఉంది.

### జనగణన పూర్తికాగానే నియోజకవర్గాల

## పునర్విభజన : ఎంపి లక్ష్మణ్

మొదటి పేజీ తరువాయి

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' దిశగా అడుగులు పడుతున్న తరుణంలో, తెలంగాణలో కూడా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

### సిబ్బందిపై దాడులను

# సహించం

మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించి స్మగ్లర్ల దాడిలో గాయపడి.. హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను మంత్రి సోమవారం పరామర్శించారు. ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని సౌమ్య కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో జరిగిన ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే వైద్యులు, సౌమ్య కుటుంబ సభ్యులు, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వెంటనే హైదరాబాద్‌కు తరలించాలని సూచించినట్లు గుర్తుకు చేశారు. కానిస్టేబుల్ సౌమ్యకు చికిత్స కొనసాగుతోందదన్న మంత్రి ఆమె కిడ్నీని వైద్యులు తొలగించారన్నారు. మరో కిడ్నీకి డయాలసిస్ జరుగుతోందని చెప్పారు. సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సౌమ్య చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారని చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం వేట కొనసాగుతుందని వెల్లడించారు. ఇలాంటి సంఘనలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు త్వరగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణ, అక్రమ రవాణా, అమ్మ కాలు, వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా నిఘా పెంచి, దాడులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

2,457 మందిపై ఎఫ్ఐఆర్‌లు..

ఎక్సైజ్ శాఖ పరిధిలో ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 1,354 కేసులు నమోదు చేసి 2,457 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు మంత్రి జూపల్లి వెల్లడించారు. 5,196 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోనే 110 మందిపై 70 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి తెలిపారు. కొన్ని సందర్భాల్లో గంజాయి,ఇతర మాదకద్రవ్యాల సరఫరా ముఠాలు ఎక్సైజ్ అధికారులపై దాడులకు పాల్పడుతున్నాయని, దీనిని అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖకు కూడా ఆయుధాలు అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ అంశం పరిశీలనలో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. సౌమ్య ఆరోగ్య పరిస్థితి, ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం వారి వెంట నిలబడుతుందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి వెంట ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ ఖురేషి, నిజామాబాద్, మెదక్ జిల్లాల డిప్యూటీ కమిషనర్లు సోమిరెడ్డి, హరికిషన్ పాల్గొన్నారు.

## మోడీ పాలనలో ప్రాజెక్టులకు పరుగులు

*బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్*

*పెండింగ్ ప్రాజెక్టులకు వంద శాతం నిధులు*



**వుదయం, మల్కాజిగిరి :** తెలంగాణలో ఏండ్ల నుంచి అతీగతి లేని రైల్వే ప్రాజెక్టులకు కేంద్రంలోని మోడీ సర్కార్... పరిష్కార మార్గం చూపుతోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గతంలో కేంద్రం రాష్ట్రం కాంట్రిబ్యూషన్ తో రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం జరిగేది. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉండేపోయేవన్నారు. మోడీ ప్రధాని అయిన తర్వాత వందశాతం నిధులు కేంద్రం విడుదల చేసి రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేస్తోందన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ కమ్యూనిటీ హాల్ లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ ఈటల మాట్లాడారు. మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో అనేక రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్లు ఉన్నాయన్నారు. వీటి గురించి తానే స్వయంగా పార్లమెంట్లో మాట్లాడానని చెప్పారు. రైల్వే ప్రాజెక్ట్ ఉండడం లాభమే అయినా ప్రజలకు శాపంగా పరిగణిస్తుందని వ్యాఖ్యానించారు. గంటల తరబడి గేట్ల దగ్గర ప్రజలు ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వీటికి పరిష్కారం చూపించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవిని కోరగా వెంటనే స్పందించి రూ. వేల కోట్లు ఖర్చయినా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అమృత రైల్వే స్టేషన్లో భాగంగా మల్కాజ్గిరి, మేడ్చల్, సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, చర్లపల్లి రైల్వే స్టేషన్లను ఎయిర్పోర్టు తలపించే విధంగా తయారు చేసుకున్నామని చెప్పారు. గతంలో గౌరవెల్లి వద్ద మంజూరైన ఒక బ్రిడ్జి నిర్మాణం, ట్రాన్స్ఫార్మర్లు షిఫ్ట్ కాక, ఫండ్స్ ఇవ్వలేక నత్తనడకన నడిచాయన్నారు. ప్రస్తుతం ఆ పనులు పూర్తయ్యాయన్నారు. ఈఏడాది లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. వీటితో పాటు గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి దగ్గర ఫోర్ వే అండర్ బ్రిడ్జిని 2026 పూర్తయ్యలోపు పూర్తి చేస్తామన్నారు. గుండ్ల పోచంపల్లి, తుర్కపల్లి, జనప్రియ, మచ్చ బొల్లారం, లయోలా కాలేజ్, ఓల్డ్ ఆల్వాల్ దగ్గర రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల పనుల టెండర్లకు భూమి పూజ చేస్తామన్నారు. షాఫిల్ గూడా, వాజ్పేయి నగర్, వినాయక నగర్, ఉప్పరగూడ, ఆనంద్ బాగ్ ఇలా ఆరేడు ప్రాంతాలలో అండర్ పాసులు పెండింగ్లో ఉన్నాయనీ వాటిలో ఒక్కటీ పూర్తి కాలేదన్నారు. నేడు 11 గంటలకు సఫిల్ గూడా, వాజ్పేయి నగర్ దగ్గర రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు భూమి పూజ చేయనున్నట్లు చెప్పారు. వీటితో పాటు కాకతీయ నగర్, గౌతమ్ నగర్, చంద్రగిరి కాలనీ, ఉప్పరగూడ, ఆనంద్ బాగ్ రైల్వే స్టేషన్ వద్ద రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జి పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

# క్యూర్, ప్యూర్, రేర్‌తో సమతుల్య పాలన

మొదటి పేజీ తరువాయి







26 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణ విముక్తి కల్పించిందని అన్నారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించడం, ధరణి సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు అనుకూలమైన భూభారతి చట్టాన్ని తీసుకురావడం వంటివి విప్లవాత్మక మార్పులని ఆయన పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.... ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మార్చ్‌ఫాస్ట్, శకటాల ప్రదర్శన, కళారూపాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రసంగించిన గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం, మెట్రో రెండో దశ వంటి ప్రాజెక్టులు హైదరాబాద్ రూపురేఖలను మారుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. శాంతిభద్రతల విషయంలో 'ఇండియా జస్టిస్ రిపోర్ట్–2025'లో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం రాష్ట్ర ప్రతిష్టను పెంచిందన్నారు. 'వికసిత్ భారత్'ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంటే తెలంగాణ రాష్ట్రం కూడా 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న టార్గెట్ పెట్టుకున్నట్టు గవర్నర్ వెల్లడించారు. దీని కోసం గత డిసెంబరులో జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచ ప్రతినిధుల మధ్య తెలంగాణ రైజింగ్ – 2047 దార్శనిక పత్రాన్ని ఆవిష్కరించామని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిబద్ధతతో నిర్వర్తించడమే మనం రాజ్యాంగ నిర్మాతలకు ఇచ్చే అసలైన నివాళి అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదు... మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, వైవిధ్యంలో ఐక్యతను సాధించాలనే గురుతర బాధ్యతను గుర్తు చేసే పవిత్ర దినం అంటూ అభివర్ణించారు. ఇది భారత ఆత్మను ప్రతిబింబించే జాతీయ పండుగని కొనియాడారు. "మన రాజ్యాంగ నిర్మాణానికి ప్రజాస్వామ్యమే పునాది. ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజల ద్వారా పాలనను అందించడానికి ఇది మార్గనిర్దేశం చేస్తుంది. ఈ పవిత్ర దినాన... న్యాయం, సమానత్వం, సోదరభావం వంటి విలువలను మరింత పరిరక్షించడానికి పునరంకితమవుతూ ముందుకు సాగాలి. ఇవే ఒక బలమైన దేశానికి మూల స్థంభాలు." అని పిలుపునిచ్చారు.

### సాగుకు ప్రాధాన్యం

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని గవర్నర్ వెల్లడించారు. "వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తోంది. రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేసి రూ.20,617 కోట్ల వ్యయంతో సుమారు 26 లక్షల మంది రైతులకు లబ్ధి చేశాం. రైతు భరోసా పథకం కింద ఎకరాకు సంవత్సరానికి అందించే సహాయాన్ని గత సంవత్సరం రూ.10,000 నుంచి రూ.12,000కు పెంచి సాగు పెట్టుబడిని అందిస్తోంది. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. సన్న ధాన్యంపై క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా అందిస్తోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 14.24 లక్షల మంది రైతుల నుంచి సుమారు 72 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశాం. ఇప్పటివరకు రూ.17,079.50 కోట్ల చెల్లించాం. అదనంగా రూ.1,453 కోట్లను బోనస్ సబ్సిడీ అందించాం. ఈ విధానాలతో తెలంగాణ దేశంలోనే వరి ఉత్పత్తిలో అగ్ర స్థానంలో నిలిచింది. ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తూ అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఉనికి చాటింది. రైతుల ఆర్థికాభివృద్ధికి స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతలు, మట్టిసార నిర్వహణ, సేంద్రీయ వ్యవసాయం, సంక్షేమ పథకాల సమర్థ అమలు లక్ష్యంగా ఫార్మర్ కమిషన్‌ను తొలిసారిగా ఏర్పాటు చేసింది. దీని ద్వారా ఉత్పాదకత పెరిగి, రుణ బాధలు తగ్గనున్నాయి." అని గవర్నర్ వెల్లడించారు.సమస్యలతో నిండిన ధరణి పోర్టల్ స్థానంలో రైతులకు అనుకూలమైన భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. దీని ద్వారా దీర్ఘకాలిక భూవివాదాలకు పరిష్కారం లభించినట్టు వెల్లడించారు.

### *62 వేల ఉద్యోగాలు*

చాలా కాలం తర్వాత టీఎస్‌పీఎస్సీ ద్వారా గ్రూప్-I, II, III, IV నియామకాలు పూర్తి అయినట్టు గవర్నర్ వెల్లడించారు. ఇప్పటివరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 62,749 ఉద్యోగాలు కల్పించినట్టు వివరించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ప్రారంభించారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 1,22,337 మంది నమోదు కాగా, 1,892 వివిధ కంపెనీల యజమానులు ఇందులో చేరినట్టు తెలిపారు. యువతకు ఉపాధి నైపుణ్యాన్ని అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడమే కాకుండా పాఠశాల, ఉన్నత విద్య రంగాల్లో కీలక సంస్కరణలు చేపట్టామన్నారు. ఫ్యూచర్ సిటీలో సమగ్ర క్రీడా కేంద్రంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. "ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రైవేట్ సంస్థలతో పోటీ పడేలా చర్యలు చేపట్టింది. సమర్థమైన విద్యా విధానాల రూపకల్పన కోసం ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు చేసింది. మెస్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచింది. 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. పోలీస్ సిబ్బంది పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభించిందన్నారు.

### *అసెంబ్లీలో స్పీకర్... మండలిలో గుత్తా*

77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ అసెంబ్లీలో వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా స్పీకర్ ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో శాసన మండలి సభ్యులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, అసెంబ్లీ సెక్రటరీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శాసనసభ సిబ్బంది, మార్షల్స్ పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ గీతాన్ని ఆలపించారు. శాసనమండలి ప్రాంగణంలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం

*బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

*తెలంగాణ భవన్ లో జెండావిష్కరణ*



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** దేశంలో రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి పునరంకితమవుదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. దీనికోసం ప్రతి ఒక్కరూ ప్రతీనబూనాలని సూచించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్ లో ఆయన జెండావిష్కరణ చేసి మాట్లాడారు. భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించే దిశగా భారతదేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన పండుగ వేళ ఈ రోజు అన్నారు. రాజ్యాంగాన్ని రూకల్పన చేసిన మహానుభావుల దూరదృష్టిని, వారు మనకు అప్పగించిన విలువలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ విలువలు కాపాడుకుంటూ, దేశ సమగ్రతను రక్షించేందుకు ప్రజలంతా ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ రాజ్యాంగ విరుద్ధ చర్యల్లో ఒకరితో ఒకరు పోటీ పడుతున్నాయని ఆరోపించారు. రాజ్యాంగాన్ని బొంద పెట్టడంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు ఏమాత్రం తేడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసే నాయకుడు సరైన వాడు కాకపోతే ఫలితం శూన్యమని నాడు అంబేద్కర్ చెప్పిన మాటలు ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సరిగ్గా సరిపోతాయని విశ్లేషించారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక కళ్లు తెరిపించేలా ఉందని కొనియాడారు. తుక్కుగూడలో రాహుల్ గాంధీ ప్రకటించిన న్యాయ పత్రం కాస్తా నేడు అన్యాయ పత్రంగా మారిందని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామన్న రాహుల్ గాంధీ వెనకే ఫిరాయింపుదారులు ఉండటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులను సైతం ఉగ్రవాదుల్లా అరెస్టు చేస్తున్నారన్న కేటీఆర్.. కోదాడలో దళితుడైన కర్ర రాజేష్ లాకప్ డెత్‌కు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ గద్దెలు కూల్చాలంటూ ప్రజలను రెచ్చగొడుతోన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, రైతులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఇది ప్రజా పాలన కాదు.. రాజ్యాంగాన్ని పరిహసిస్తున్న రాక్షస పాలన అని అభివర్ణించారు. హెచ్‌సీయూకి చెందిన 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కోవాలని చూస్తే.. విద్యార్థులు చేసిన పోరాటంతో ఏకంగా సుప్రీంకోర్టు కదిలి వచ్చిందన్నారు. ఎంపవర్డ్ కమిటీ రూ.10 వేల కోట్ల భూకుంభకోణం జరిగిందని తేల్చినా కేంద్రం ఇప్పటికీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రదర్శించిన 'రాజ్యాంగ పరిరక్షణ' నాటిక ఆలోచింపజేసింది. కేటీఆర్.. విద్యార్థుల ప్రదర్శనను అభినందిస్తూనే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరిగారు. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడే రాహుల్ గాంధీ, ఆచరణలో దాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. అంబేద్కర్ నినాదమైన 'బోధించు, సమీకరించు, పోరాడు' అనే స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణను సాధించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తుచేశారు. ఆర్టికల్ 3 ద్వారా చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన అంబేద్కర్ దార్శనికత వల్లే తెలంగాణ కల సాకారమైందమన్నారు.

## కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

మొదటి పేజీ తరువాయి

సోమవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ తెలంగాణ బిడ్డపై ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సింగరేణిని కార్పొరేట్ శక్తుల చేతిలో బంధీ కానీయొద్దని పిలుపునిచ్చారు. తాను కూడా ఫోన్ ట్యాపింగ్ కేసు బాధితుడినే అన్నారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ చేసేటప్పుడు లేని భయం.. విచారణ సమయంలో మొదలైందని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే.. బీఆర్ఎస్ నేతలు చేయని అవినీతి లేదని విమర్శించారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం తప్పా ఎవరూ బాగుపడలేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని కోదండరాం పిలుపునిచ్చారు.

## బిసి ఉప కులాలను లెక్కించాలి

మొదటి పేజీ తరువాయి

కేంద్రం నిర్వహించే జనగణనలో బీసీల కాలమ్ లేకపోవడం, సబ్ క్యాస్ట్ ను లెక్కించే కాలమ్ లేకపోవడం సహా జనగణనలో ఆయా కులాల డిమాండ్లపై ఈ నెల 29న హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఈ విషయంలో బీసీ మేధావులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఈ భేటీలో బీసీలు, ఉప కులాలు, సంచార జాతులతో చర్చించి, ఏ కులం ఎంత శాతం ఉందో శాస్త్రీయంగా ఒక నివేదికను తయారు చేస్తామని అన్నారు. ఆ డాక్యుమెంట్‌ను తెలంగాణ జాగృతి తరపున కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి, మా హక్కులను సాధించుకుంటామని కవిత తెలిపారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీసీ కులగణనపై తప్పుడు గణాంకాలను వెల్లడిస్తోందని మండిపడ్డారు. దీంతో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.

## రిపబ్లిక్ వేడుకల వైభవోపేత దృశ్యాలు











# గ్రేటర్ హైదరాబాద్



## సిటీ సివిల్ కోర్టు ఉద్యోగుల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**హైదరాబాద్, (వుదయం):** హైదరాబాద్ నగర సివిల్ కోర్టులో న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర న్యాయ ఉద్యోగుల సంఘం ప్రముఖులు శ్రీ ఎస్.వి. సుబ్బయ్య గారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. దేశాభివృద్ధిలో న్యాయ విభాగం పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ వేడుకల్లో సంఘ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బి. రామసుబ్బారెడ్డి, జి. సాయి కుమార్, వజ్రం, ప్రసాద్, ఆర్ ఉదయ్, శివశంకర్, రాకేష్ కుమార్, నరేష్ యాదవ్, మనీష్ ఉన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

*గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా 1) డిపిఎస్ నాదర్గుల్ (చెక్ దే ఇండియా దేశభక్తినిత్యం) 2) ఎం జె పి పాలమాకుల (గళ్ళు గళ్ళు గళ్ళు జోడెడ్ల బండి జానపద నృత్యం) 3) భాష్యం మహేశ్వరం (జై జవాన్ జై కిసాన్, ఆర్మీ) 4) కేజీబీవీ ఆమనగల్ (బోనాల నృత్యం). 5) జడ్.పి.హెచ్.ఎస్ సాహెబ్ నగర్ (ఆపరేషన్ సింధూరపై నృత్యం) 6) జడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ (బంజారా నృత్యం) చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు.*





**రంగారెడ్డి,జనవరి 26 (వుదయం):** సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య, హౌసింగ్, అగ్నిమాపక, సివిల్ సప్లయ్, శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన నిర్వహించడం జరిగినది. అనంతరం గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య, హౌసింగ్, అగ్నిమాపక, సివిల్ సప్లయ్, మత్స శాఖ, అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించిన స్టాల్స్ సందర్శించారు. దివ్యాంగులకు ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్లు, చెవి మిషన్లు, చేనేతే రుణమఫి పథకం కింద 82,51,257/ రూపాయల చెక్కును, జ్యోతి జిల్లా మహిళా సమాఖ్యకు 797,21,00,000/ రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కె, చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, శంషాబాద్ డి.సి.పి బి.రాజేశ్ ఐపిఎస్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఉత్తమ పిఆర్‌పిగా ధరూర్



**గద్వాల, జనవరి 26 (వుదయం) :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో విద్యా శాఖ సమగ్ర శిక్ష విభాగము పిఎంఎస్ హెచ్ ఆర్ ఐ జెడ్ పి హెచ్ఎస్ ధరూర్ కాంప్లెక్స్ లో పని చేస్తున్న పిఆర్ పి నర్సింలు విధి నిర్వహణలో చిత్తశుద్ధి అంకితభావం కలిగిన అధికారులకు ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందనడానికి ధరూర్ పిఆర్ పి నర్సింలు నిదర్శనంగా నిలిచారు77.వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా యంత్రాంగం ప్రకటించిన ఉత్తమ ఉద్యోగుల జాబితాలో ధరూర్ సిఆర్ పి నర్సింలు బెస్ట్ పిఆర్ పి గా ఎంపికయ్యారు ధరూర్ మండలంలోని 2025 సంవత్సరంలో ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగాను ఈ గుర్తింపు లభించింది. సోమవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పరేడ్ గ్రౌండ్ లో జరిగే 77.వ గణతంత్ర దినోత్సవం వేడుకలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పిఆర్ పి నర్సింలు ప్రశంసా పత్రాన్ని అందు కోనున్నారు. ఈ సందర్భంగా పిఆర్ పి నర్సింహులకి ధరూర్ ఎంఈఓ రవీంద్రబాబు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు ఎం.హెచ్ పిఎం ఎస్ హెచ్ ఆర్ ఐ జడ్ పి హెచ్ ఎస్ ధరూర్ వీళ్ళు అందరూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు

## ఉత్తమ అవార్డు ఎంపికైన ఎంపీడీవో



**ఊర్కొండ, జనవరి 26 (వుదయం):** ఊర్కొండ మండలం యందు సేవ చేసేందుకు నాకు అవకాశం కల్పించిన గౌరవ జిల్లా కలెక్టర్ కి, శాసనసభ్యులు, జడ్చర్ల, ఇతర జిల్లా యంత్రాంగానికి హృదయ పూర్వక ధన్యవాదములు, మండలానికి వచ్చినప్పటి నుండి నాకు అన్ని రకాలుగా సహకరిస్తున్న మా కార్యాలయ సిబ్బంది, గ్రామ స్థాయిలో నేను కోరిన సమాచారం అడిగిన వెంటనే ఇచ్చిన అందరు పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, అన్ని శాఖల గ్రామ, మండల స్థాయి అధికారులకు, ఏ గ్రామానికి వెళ్లినా సాదరంగా స్పందించిన ప్రజా ప్రతినిధులు, ప్రజలు, నాకు అన్ని విధాలుగా సహకరించిన నా శ్రేయోభిలాషులకు, నేను క్షేత్రస్థాయిలో చేసే ప్రతి పనిని ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసిన పత్రిక, మీడియా సోదరులకు ధన్యవాదములు, నాకు లభించిన ఈ అవార్డు పై అందరిది. ఇది మీకే అంకితం. ఇక ముందు కూడ ఇలాంటి సహకారం అందిస్తారని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## సేవలకు పునరంకితం కావాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల, జనవరి 26 (వుదయం) :** శాసన, న్యాయ, కార్యనిర్వహక వ్యవస్థలతో ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అధికారులందరూ పునరంకితులు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పరిష్కరించుకొని ఐడిఓసి ఆవరణలో అదనపు కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం జాతిపిత మహాత్మా గాంధీజీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పరాయి పాలన నుంచి దేశానికి స్వాతంత్రం వచ్చాక మన దేశ పరిపాలన, చట్టాలు, తదితర నిర్మాణంతో కూడిన రాజ్యాంగాన్ని రూపకల్పన చేసుకుని 1950 జనవరి 26న అమల్లోకి తీసుకొచ్చిన సందర్భంలో ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవమును నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. దేశంలో నేటికి నిరక్షరాస్యత ఉందని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం ఎల్లవేళలా కృషి చేయడంతో మన విధులకు న్యాయం చేసిన వాళ్ళం అవుతామన్నారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు ముఖ్య అతిధులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, (వుదయం) :** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్, ఇందిరమ్మ కాలనీ లో పలుచోట్ల భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఘనంగా ఎగురవేసారు. అనంతరం గౌరవ వందనం చేసి, దేశభక్తి నినాదాలు చేసారు.

భౌరంపేట్ లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందచేసారు. అనంతరం వారు మాట్లాడుతూ మన పాఠశాలలో ఎంతో మంచి ఉపాధ్యాయులు ఉన్నారని పిల్లల భవిష్యత్ కొరకు పాఠశాల అభివృద్ధి కొరకు అనునిత్యం పాటుపడుతున్నారని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ వి. సురేందర్ రెడ్డి, మురళి యాదవ్, కామేశ్వరరావు, భూషణ్, లక్ష్మణ్, శ్యామ్, బాబు, బాబీ, గోపాల్, ఎల్లయ్య, సాయి పాల్గొన్నారు.

### నిజాంపేట్ సర్కిల్ లో



**కుత్బుల్లాపూర్, (వుదయం):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద, అంబేద్కర్ స్టాచ్యూ, కొలన్ తులసి రెడ్డి పార్క్ (కేటీఆర్ పార్క్), ఫేస్ వన్ అంబేద్కర్ స్టాచు, ఫేస్ వన్ పోచమ్మ టెంపుల్, ఫేస్ వన్ 21వ బ్లాక్, ఫేస్ టు, మధురానగర్ ఆటో స్టాండ్,ఇందిరన్న కాలనీ దుర్గమ్మ టెంపుల్, రాజీవ్ గృహకల్ప మదర్ తెరిసా స్టాచ్యూ, రాజీవ్ గృహకల్ప గాంధీజీ స్టాచ్యూ, 191 వాటర్ ట్యాంక్ వద్ద, నిజాంపేట్ సర్కిల్ లోని పలుచోట్ల ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ త్రివర్ణ పతాకం ఎగురవేశారు. కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### సూరారంలో..



**కుత్బుల్లాపూర్, (వుదయం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ పరిధిలోని న్యూ శివాలయ నగర్ లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సూరారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ సుధీర్ కృష్ణ, ఎస్సై మురళి గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అసోసియేషన్ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఇదే తేదీన గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరికి వారు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బస్తి పెద్దలు వెంకట్ రావు, ఆంజనేయులు చారి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సాయిబాబా, సంతోష్ కుమార్, వంజరి వినయ్ పాల్ కాలేరు, సంతన్ కుమార్, నాగరాజు, సమీర్, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**కుత్బుల్లాపూర్, (వుదయం):** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంపేట్ సర్కిల్ శ్రీ సాయి నగర్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్హా జరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కాలనీ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి నగర్ బి అర్ ఎస్ అధ్యక్షులు ఎండీ జహంగీర్, శ్రీనివాస్ చారి, రామ్ నర్సయ్య, చంద్రయ్య, నర్సింగ్ రావు, వడ్ల రాజు, నరేందర్, రాజు, ఎండీ సలీం, వడ్డెర నర్సింహా,సగీర్, అక్బర్, భారతి, లక్ష్మి, పద్మావతి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో



**మేడిపల్లి, వుదయం :** పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాసనం చెన్నప్ప హాజరై జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఐక్యంగా ఉండాలని,మానవ సంబంధాలు పెంచుకోవాలని, ఇతరులకు సహాయపడుతూ.. సహకారంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సాయి అమృతం, డాక్టర్ దశరథ, మెరుగు శ్రీహరి, సంఘం అధ్యక్షులు కందగట్ల గణేష్‌నేత, కార్యదర్శి గోపు సుభాష్, షాపూరి వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**వట్టిపల్లి (వుదయం) :** బిఆర్ఎస్వి నాయకులు నాగరాజు ముద్రించిన క్యాలెండర్ను నేడు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పోతులబోగుడ గ్రామంలో తన నివాసం వద్ద బిఆర్ఎస్ నాయకులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం ముచ్చటిస్తూ ప్రభుత్వం కేసుల పేరుతో వేధిస్తుందని ఇది మంచి పద్ధతి కాదు అని హెచ్చరించారు ఇటీవల మా నాయకులు కేటీఆర్ హరీష్ రావు గారికి నోటీసుల పేరుతో వేధించడం మంచి పద్ధతి కాదు అని హెచ్చరించారు ఇకనైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వీరారెడ్డి నారాయణ శేఖర్ వీరన్న శ్రీకాంత్ అనిల్ మోహన్ వివిధ గ్రామ నాయకులు పాల్గొన్నారు.






## శ్రీరంగాపూర్ లో గణతంత్ర వేడుకలు

శ్రీరంగాపూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షాద్ నగర్ సయ్యద్ సాదిక్, సినీ నిర్మాత శిరీష్ రెడ్డి శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ బ్యాగరి రమేష్ ఉప సర్పంచ్ సయ్యద్ ముస్తఫా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆఫీస్ లో జండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న వార్డ్ మెంబర్స్ రుబీనా ఖాజా మెరుగు నర్సింలు అంబికా లింగం నాగారం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బియ్యని రవీందర్ యాదవ్ బ్యాగరి జగన్ పత్తి బాలరాజ్ సామ గోపాల్ గౌడ్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు బారీగా పాల్గొనడం జరిగింది..



"దేశ రెండవ అత్యున్నత పౌర అవార్డు పద్మవిభూషణ్‌ను కీర్తి శేషుడైన నా భర్త, శిఖర ప్రాయుడైన నటుడు ధర్మేంద్రకు ఇచ్చినందుకు భారత ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. చలన చిత్ర రంగానికి ధర్మాజీ చేసిన ఘనమైన కృషిని ప్రభుత్వం గుర్తించడం నాకు గర్వకారణం. ఈ వార్త ఉదయమే నాకు తెలిసింది. నటుడుగా ఉత్తమ మానవీయ లక్షణాలు కలిగిన వ్యక్తిగా ఆయన చెప్పుకోదగ్గ వ్యక్తి తరచుగా ఇతరులకు సాయం చేసేవాడు. అది ఆయనలోని ప్రత్యేక లక్షణం. ఐతే ఆయనకు ఈ అవార్డు ఎప్పుడో వచ్చి ఉండవలసింది. చాలాకాలం ముందే ఇది ఆయనను వరించి ఉండవలసింది. ఏమైనప్పటికి ఇప్పటికైనా ప్రభుత్వం ఈ అవార్డు ప్రకటించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను."

ప్రముఖ నటి హేమమాలిని

## వే'మన'పద్యం

నీళ్లలోన మొసలి నిగిడి యేనుగు బట్టు
బైట కుక్కచేత భంగపడును
స్థానబల్మిగాని తనబల్మి కాదయా
విశ్వదాభిరామ! వినురవేమ!



## సంపాదకీయం

# రాజ్యాంగం గొప్పదే, కాని....

భారత 77 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా శాంతియుతంగా జరుపుకొన్న సందర్భం జాతి గర్వించదగిన ఘట్టం. ఇందుకు ప్రజలను, దేశ నాయకత్వాన్ని అభినందించవలసి ఉన్నది. 140 కోట్ల జనాభా కలిగిన అతి పెద్ద ప్రజాస్వామ్యంగా భారత దేశం ఎమర్జెన్సీ వంటి కొన్ని ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ రాజ్యాంగంలో సంకల్పం చెప్పుకున్న ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థను చెక్కు చెదరకుండా కాపాడుకొంటున్నది.ఏక వ్యక్తి నియంతృత్వ పాలనకు బదులు ప్రజలు ఐదేళ్లకు ఒకసారి తాము కోరుకొన్న వారికి అధికారాన్ని అప్పగించే విధానాన్ని కాపాడుకో గలుగుతున్నాం. ప్రజందరికీ ఓటు హక్కు, కుల మతాలకు అతీతంగా సర్వజన సమానత,సమాన హక్కుల సమానవీయ పవిత్ర గ్రంథంగా తీర్చి దిద్దుకొన్న రాజ్యాంగాన్ని నెమ్మదిగానే అయినప్పటికీ దృఢ చిత్తంతో అమలు చేసుకొంటున్నాం. చిరకాలంగా దుర్మార్గమైన ఫ్యూడల్ అణచివేతకు గురైన గ్రామీణ అణగారిన ప్రజలకు హక్కుల రుచి చూపించ గలుగుతున్నాము. అంటరాని తనాన్ని అంత మొందించగలుగుతున్నాము. ఇందుకు న్యాయవ్యవస్థ అండగా ఉంటున్నది. కేంద్రం, రాష్ట్రాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేదలకు కనీస స్థాయిలోనైనా కూడు, గూడు సమకూరుతున్నాయి. అయితే సంపన్నులు, కార్పొరేట్ శక్తుల ఆస్తులు అమానవీయ స్థాయిలో పెరిగిపోయి వారి అత్యాశల వల్ల, దేశ ఆర్థిక శక్తి తగ్గిపోవడం వల్ల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి, నిరుద్యోగం విర్రవీగు తోంది జనం బతుకు ఖర్చు పెరిగి పోతున్నది. ఆర్థిక వ్యత్యాసాలు అధికమైపోతున్నాయి.ఈ పరిస్థితి సామాన్య జనం బతుకులను దుర్భరం చేస్తున్నది. ఆదివాసీల బతుకు బాధలు నానాటికీ పెరిగిపోతున్నాయి.సంపన్నుల దోపిడీని తగ్గించి, సంపదలో పేదల న్యాయమైన వాటా వారికి అందించే దిశగా అడుగులు పడడం లేదు

ఈ దశలో ప్రజల నుంచి ప్రశ్న, ప్రతిఘటన ఎదురు కావడం సహజం. ఇదేమి అని అడిగేవారిని తిరుగు బాటుదారులుగా, హింసను ప్రోత్సాహిస్తున్న వారుగా ముద్రవేసి నిర్బంధ చట్టాలతో వేధిస్తున్నారనే అభిప్రాయానికి ఆస్కారం కలుగుతున్నది. అసమ్మతి,ప్రతిపక్షం ప్రజాస్వామ్యానికి ప్రాణసమానాలు. వాటిని హరించివేసి వేయడమే నిరంకుశత్వం. ఈ నేపథ్యం లో రాజ్యాంగం విఫలమయిందని అనగలమా, ఏది మంచో, ఏది మోసమో తెలుసుకోలేని, ప్రజాస్వామ్య చైతన్యం కొరవడిన ప్రజలే రాజ్యాంగన్ని వమ్ము చేసుకొంటున్నారనే అభిప్రాయాన్ని కాదనగలమా?



## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# పాఠ్యాంశంగా రాజ్యాంగం

భారతదేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తర్వాత స్వతంత్ర పరిపాలన వ్యవస్థ కొరకు 1930 సంవత్సరంలో ఇదే రోజున భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ ప్రకటించిన రోజు జ్ఞాపకార్థంగా 26 జనవరి నాడు 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం రాజ్యాంగబద్ధమైన పాలన ఈరోజు నుండి ప్రారంభమైంది . భారతదేశంలో ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా అవతరించిన రోజు. ప్రజలకు సార్వభౌమాధికారం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం రాజ్యాంగం పీఠికలో పొంద పరచడం జరిగింది. ఈరోజు రాజ్యాంగ విలువల గురించి స్మరించుకుంటారు. బ్రిటిష్ పరిపాలన చట్టాల స్థానంలో సొంత పాలన ప్రారంభమైంది. 2026 సంవత్సరం గణతంత్ర దినోత్సవ యొక్క థీమ్★ వందేమాతరం ఆత్మనిర్భర్ భారత్ ఇతివృత్తంగా నిర్వహించడం జరుగుతుంది. 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం వందేమాతర గీతం జాతి విముక్తి పై కలిగించిన ప్రభావాన్ని రిపబ్లిక్ డే లో ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు,. ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రజలే ప్రభువులు అన్న సూత్రంతో అధికార పీఠం అత్యున్నత స్థానంప్రజలకు( ఓటర్లకు) రాజ్యాంగంలో ఇవ్వడం జరిగింది ప్రజాస్వామిక విధానాలే దేశానికి శరణ్యం. రాజ్యాంగం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పునాదిగా నిలిచింది.

### రాజ్యాంగం పై అవగాహన కల్పించాలి

ప్రభుత్వం విద్యా సంస్థల్లో ప్రాథమిక స్థాయి నుండి 'పీ'జీ స్థాయి వరకు రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టి రాజ్యాంగంపై అవగాహన కలిగించాలి. భారత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చి77 సం" రాల సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపు కుంటున్నప్పటికి జన బాహుళ్యంలోకి రాజ్యాంగం గురించి ప్రచారం చేయడం అవగాహన కల్పించడంలో కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి.

### హక్కులు పరిపాలన చట్టాల మీద అవగాహన కల్పించాలి




రాజ్యాంగంలోని అంశాలు స్థానిక' రాష్ట్ర :కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటు పరిపాలన చట్టాలు మానవ హ క్కులు' ప్రాథ మిక హక్కులు ఆదేశిక సూత్రాలు రాష్ట్ర' కేంద్ర జాబితా ఉమ్మడి జాబితా లోని అంశాలుమరియు సూక్ష్మ స్థూల స్థాయి ఆర్థిక ప్రణాళికల అమలు అధికార వికేంద్రీకరణ మొదలగు అంశాల పై అవగాహన చైతన్యం కలిగించాలి. సామాజిక భద్రత చట్టాలపట్ల ప్రజలకు అవగాహన కలిగించే ప్రయత్నం జరుగలేదు. రాజ్యాంగం అంటే ఎవ్వరికీ అర్థం కాని బ్రహ్మపదార్థం ఐయ్యింది.రాజ్యాంగ మంటే అంబేడ్కర్ రచించాడు అని మాత్రమే చాలా మందికి తెలుసు. రోడు మీద! భగవద్గీత' బైబిల్' కురాన్ మత గ్రంథాలను ఉచితంగా లేదా తక్కువ ధరలకు అమ్మినట్లు రాజ్యాంగాన్ని వాడుక బాషలో ప్రింట్ చేసి ప్రజలకు ఉచితంగా పంచిపెట్టాలి. విద్యాసంస్థల్లో కళాశాలలో రాజ్యాంగ పట్ల అవగాహన చైతన్య సదస్సులు చర్చా గోస్టులు నిర్వహించాలి .వివిధ సామాజికమాధ్యమాలద్వారా కళారూపాల ద్వారా వాడుక బాషలో నాటకాల ప్రదర్శన ద్వారా గ్రామీణులకు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలి. ఇటీవల రాజ్యాంగం మార్చాలని రద్దుచేయాలని కొత్త రాజ్యాంగం రూపొందించాలని జాతీయ స్థాయిలోచర్చలు వాదోపవాదాలు జరుగుతున్నాయి.

### రాజ్యాంగబద్ధమైన పాలన విఫలం

78 సం" రాల స్వాతంత్ర్య చరిత్ర లో అధికారంలో వున్న పార్టీలు ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా పాలనా వ్యవహారాలను నిర్వహిస్తే ఆశించిన ప్రజా సంక్షేమం సామాజిక ఆర్థిక ప్రగతి సిద్ధించేది. నిజానికి రాజ్యాంగం గురించి తెలిస్తే ప్రజలు పాలకులను ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తారు. రాజకీయ పార్టీలు అధికారంలో వున్న ప్రభుత్వాలకుపాలకులలో / పారదర్శకనికత జవాబు దారీతనం లోపించింది .ప్రజలు ప్రశ్నిస్తారనే నెపంతో పాలకులు ప్రజలవద్దకు సుపరి పాలన అందిచడంలో విఫలకావడం శోచనీయం. ప్రజాస మస్యల పరిష్కారదిశగా దృష్టి పెట్టకుండా ప్రజలను మాయ మాటల ప్రపంచం లోకి నెట్టి వేస్తూ కాలయాపన చేస్తున్నారు. దేశంలో కొంత మంది మేధావులకు మాత్రమేరాజ్యాంగం మీద అవగాహన వుంది..దేశంలోరాజ్యాంగంపై సంపూర్ణ అవగాహనవున్న అద్వకేట్స్ సంఖ్య కొద్దిగానే వుంది. రాజకీయ పార్టీలు తమ కార్యకర్తలకు రాజ్యాంగం చట్టాల పట్ల.శిక్షణ అవగాహన తరగతులు నిర్వహించాలి . రాజ్యాంగ పరిజ్ఞానం వున్న అభ్యర్థులకు ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలి . జాతీయ స్థాయిలో పొలిటికల్ సర్వీస్ కమీషన్ ఏర్పాటు చేసిఆల్ ఇండియా స్థాయిలో రాజకీయాల్లో ప్రవేశించే అభ్యర్థులకు ఎలిజిబిలిటీ పరీక్ష నిర్వహించాలి. (లాసెట్ ఎంసెట్ మాదిరి) అర్హత పరీక్షలో పాసైన అభ్యర్థులు మాత్రమే చట్టసభలకు సభ్యులుగా పోటీ చేసేట్లు రాజ్యాంగాన్ని సవరించాలి. ప్రతి కుటుంబాన్ని యూనిట్ గా తీసుకోనితల్లి తండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహనకలిగించాలి

### విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

ప్రభుత్వం విద్యాసంస్థల్లో కళాశాలల్లో యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి. విద్యార్థి దశలోనే ప్రజాస్వామ్యం రాజ్యాం గం మానవ హక్కులు విధులు ప్రజాస్వామ్య ప్రక్రియ పైన అవగాహన చైతన్యం కలిగించాలి. విద్యార్థి రాజకీయాల్లో రాణించిన వారు జాతీయ స్థాయి నాయకులుగా ఎదిగి ప్రజా సేవలో తరిం చి ఆదర్శ రాజకీయాలకు స్ఫూర్తిగానిలుస్తారు. రాజకీయ సైద్ధాంతిక నాయకత్వమున్న ప్రజా ప్రతినిధులు తయారవుతారు. రాజ్యాంగ లక్ష్యాల సాధనకు అవసరమైన పరిజ్ఞానాన్ని పుణికి పుచ్చు కుంటారు.ప్రభుత్వం కే 'జీ టు పి'జి వరకు రాజ్యాంగాన్ని కంపల్సరీపాఠ్యాంశంగాప్రవేశపెట్టాలి.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం
9440245771

# ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యత లేదా?

సంఘర్షణలతో, పర్యావరణ సంక్షోభాలతో ప్రపంచం కునారిల్లుతున్న తరుణంలో దేశంలో జరిగే ప్రమాదాలు, కొద్ది మరణాలూ చాలా చిన్నవిగా అనిపిస్తుంటాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలపై రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధంలో ఎంతమంది మరణించారు, ఇరాన్‌లో ఎంత మంది హతమయ్యారు అంటూ లెక్కలు కనిపిస్తున్న తరుణంలో జలకాలుష్యం వల్ల ఇందోర్‌లో ప్రజలు అనారోగ్యం పాలు కావడం, పౌర సంస్థల నిర్లక్ష్యం వల్ల ఒక టెకీ మరణించడం, ఢిల్లీలో వాయు కాలుష్యం వంటి అంశాలు అంత పట్టించుకోదగ్గవి కాదన్నట్టు అనిపిస్తుంది. కానీ, భారత్‌లో జరుగుతున్న ఇటువంటి ఘటనల వెనుక ప్రభుత్వ ఏజెన్సీలు, కార్పొరేట్లు, పౌరులకు కూడా మానవ జీవితం పట్ల ఉన్న నిర్లక్ష్యమే. జవాబుదారీతనాన్ని గరిపేందుకు మరణం లేదా వ్యక్తిగత గాయాలు అయిన నేపథ్యంలో ఆర్థిక నష్టపరిహారాన్ని అనుమతిస్తూ ఒక చట్టాన్ని తెచ్చేందుకు శాసన, న్యాయశాఖలు ఆలోచించాలి.

### అసమాన జవాబుదారీతనం

ప్రైవేట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల మానవ జీవితానికి తీవ్రమైన హాని లేదా మరణం సంభవిస్తే, వారిని జవాబుదారీ చేసి, జైలు శిక్షలు లేదా జరిమానాలు వేస్తారు. కానీ, ఈ ప్రైవేట్ సంస్థలు నిబంధనలు పాటిం చేలా చూడటంలో విఫలమైన ప్రభుత్వ సంస్థలు, అధికారులకు శిక్ష లేదు. పౌరు జీవితం, వారి సంక్షేమం కూడా ప్రత్యక్షంగా ప్రభావితం అవుతున్నప్పటికీ, అధికారులను మహా అయితే బదిలీ చేస్తారు లేదా సస్పెండ్ చేస్తారు.

### నాయిడా విషాదం

ఈ మధ్యకాలంలో నాయిడాలో జనవరి 17వ తేదీన ఒక నిర్మాణ స్థలంలో నీటితో నిండి ఉన్న గుంటలో పడి మరణించిన యువరాజ్ మెహతా 27 ఉదంతాన్నే తీసుకుందాం. పొగమంచులో డ్రైవింగ్ చేస్తూ, మలుపు తిప్పవలసి రావడంతో, అతడి కారు వెళ్లి 20 అడుగుల లోతైన గుంతలో పడింది. అక్కడ వీధి దీపాలు కానీ, సంకేతాలు, రిఫ్లెక్టర్లు కానీ లేవు. ఈత రాక అతడు 90 నిమిషాల పాటు కారు మీదే నిలబడి చివరికి మునిగి మరణించాడు. గత రెండేళ్లుగా దీనిని ప్రమాదకర ప్రాంతంగా పౌరులు హెచ్చరిస్తున్నారు, అంతకు 10 రోజుల ముందే అటువంటి ప్రమాదం జరిగింది. కానీ, నోయిడా అథారిటీ తన విధిని నిర్వర్తించడంలో విఫలమైంది.

డెవలపర్ కూడా ఇందులో నేరస్తుడే, అతడి నిర్లక్ష్యానికి అతడిని అరెస్టు చేయడం సమంజసమే. మరి, ఈ సమస్య గురించి తెలిసిన నోయిడా అథారిటీ అపరాథం మాటేమిటి? ఈ సమస్య గురించి 2015 నుంచి 2023 వరకూ పదేపదే చర్చించిన నీరు నిలిచిపోవడమన్న సంగతి మీడియాలో వచ్చినప్పటికీ స్పందించనందుకు వారికి ఏమిటి శిక్ష? ఈ మరణానంతరం మీడియాలో వెల్లువెత్తిన విమర్శల వల్ల అథారిటీలో కొన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, యువరాజ్ మరణానికి ఎవరు మూల్యం చెల్లిస్తారు?

### ఆగ్రహం సన్నగిల్లినప్పుడు

ప్రజాగ్రహం సన్నగిల్లిన తర్వాత నిందితుడు



బెయిల్ తెచ్చుకొంటాడు, న్యాయప్రక్రియ అలా సాగుతూనే ఉంది, ఇక జవాబు దారీతనం అనేది కింద కప్పెట్టేస్తారు. బిల్డర్లను భారతీయ న్యాయసంహిత (బిఎన్ఎస్)లోని నేర నిబంధనల కింద బుక్ చేసినప్పటికీ, మహా అయితే స్వల్పకాలిక జైలు శిక్ష, జరిమానా మాత్రమే విధిస్తారు. ఇక, అధికారులకు పురావాసం కల్పిస్తారు. మెహతా మరణానికి ఎవరూ పూర్తిగా మూల్యం చెల్లించరు. ఒక్క బాధిత కుటుంబం మినహా.

### నిందకు అతీతమైన పౌర సంస్థలు

ప్రజల పట్ల పౌర అధికారులకు బాధ్యత ఉంటుందన్న విషయాన్ని అరుదుగా పరిగణలోకి తీసుకుంటారు. మహా అయితే, కోర్టులు తప్పు చేసిన ఏజెన్సీ పై చిన్న జరిమానా విధించి, దిగువ స్థాయి అధికారులను మారుస్తుంది. 2024లో ముగ్గురు విద్యార్థులు ఒక ఢిల్లీ కోచింగ్ సంస్థ బేస్‌మెంట్‌లో మునిగిపోయినప్పుడు, ఆ ఆవరణకు సంబంధించిన యజమానులను అరెస్టు చేశారు. కానీ, మురుగుకాలువలు వెల్లువెత్తి, వరద పరిస్థితికి దారి తీసిన విషయం పెద్దగా ఎవరూ గుర్తించలేదు. ప్రభుత్వ సంస్థలు ఏ తప్పూ చేయలేవు అన్నట్టుగా ఉంటుంది వారి వ్యవహారం. ఒకవేళ వారిని బాధ్యులను చేసినా ఒక మొట్టికాయ వేసి వదిలేస్తారు.

### ఇండోర్ జలకాలుష్యం కేసు

దాదాపు 15మంది మరణానికి, 200మంది ఆసుపత్రి పాలు కావడానికి కారణమైన ఇండోర్ జలకాలుష్యం కేసులో ప్రైవేటు సంస్థల జోక్యం లేదు. ఆ ప్రాంత నివాసితులు పదే పదే కలుషిత నీటి గురించి ఫిర్యాదు చేసినా, మునిసిపల్ సంస్థ ప్రవర్తన అన్యాయంగా తోస్తుంది. ప్రజలు మరణించడం మొదలు పెట్టిన తర్వాత మాత్రమే పౌర సంస్థ స్పందించి, నీటి సరఫరా నిలిపి వేసి, నీటి సరఫరా వ్యవస్థను శుభ్రం చేయడం ప్రారంభించింది. బాధితుల తరుపున మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైనప్పుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచినీరు కలుషితం అయిందని అంగీకరించారు. సహజంగానే ఆ ఐఎఎస్ అధికారిని బదిలీ చేయగా, దిగువ స్థాయి అధికారులను సస్పెండ్ చేయడం, ఉద్యోగం లోంచి తొలగించడం చేశారు. ఇండోర్‌లో జరిగింది అదే. ఈ దుర్ఘటనకు బాధ్యులైన పౌర అధికారులపై సెక్షన్ 304 ఎ కింద నేరపూరిత నిర్లక్ష్యం కేసు నమోదు చేయాలా వద్దే అనేది న్యాయస్థానాలు నిర్ణయిస్తాయి. తన బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం, మునిసిపల్ కమిషనర్‌ను బయటకు పంపి, అతడి దిగువ ఉన్న ఉద్యోగులు ఇద్దరిని సస్పెండ్ చేసి, ఒక సబ్ ఇంజినీర్‌ను డిస్మిస్ చేసింది. ఆగ్రహంతో ఉన్న పిటిషనర్ల తరపున న్యాయవాది ,మున్సిపల్ కమిషనర్‌ను మధ్య ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేయడం ద్వారా వాస్తవానికి అతనికి బహుమతి ఇచ్చారంటూ హైకోర్టుకు తెలియచేశారు. అయితే, అక్కడితో విషయం ఆగిపోకూడదు కదా?

### నామమాత్రపు నష్టపరిహారం

బాధిత కుటుంబాలకు రూ. 2 లక్షల చెల్లిస్తామంటూ ప్రకటించి బాధితుల పట్ల తమ బాధ్యతను మధ్య ప్రదేశ్ ప్రభుత్వం తీర్చుకుంది. కాంగ్రెస్ పార్టీ మరొక లక్షను జత చేసి, బాధితులు ఒక్కొక్కరికీ కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. బాధితులకు నష్టపరిహారం ఇచ్చేటప్పుడు తర్వాత కోర్టులు దానిని పెంచుతాయేమోననే భావనతో ప్రభుత్వాలు కావాలనే తక్కువ మొత్తాలను నిర్ణయిస్తాయి.

### టోర్ట్స్ చట్టం ఎందుకు అవసరం?

తప్పు చేసిన సంస్థ లేదా వ్యక్తి బాధ్యతను, జరిగిన నష్టపు పరిమాణాన్ని, చెల్లించాల్సిన పరిహారం మొత్తాన్ని నిర్ణయించే బాధ్యత న్యాయవ్యవస్థపై ఉంది. న్యాయమూర్తులు బాధ కలిగించే స్థాయిలో నష్టపరిహారాన్ని విధించినప్పుడే, తప్పు చేసే సంస్థలు లేదా వ్యక్తుల ప్రవర్తనలో మార్పు వస్తుంది. పరిహారం విషయంలో 'పెద్ద సంస్థల సామర్థ్యం' అనే సిద్ధాంతం ప్రకారం, సంస్థ ఎంత పెద్దదైతే, చెల్లించాల్సిన పరిహారం కూడా అంత ఎక్కువగా ఉండాలి. ఒక మునిసిపల్ సంస్థపై విధించే రూ. 30 లక్షల జరిమానా అధికారుల దుష్ప్రవర్తనను నిరోధించదు, కానీ ఆ మొత్తాన్ని వంద రెట్లు పెంచితే అది ఖచ్చితంగా నిరోధకంగా పని చేస్తుంది. టోర్ట్స్ చట్టం అమలు చేయడం వల్ల వ్యక్తిగత పౌరుల ప్రజా ప్రవర్తన కూడా మెరుగుపడుతుంది. తోటి పౌరుడిని వేధించడం నేరం, కానీ బాధితులు నష్టపరిహారం పొందే హక్కు కలిగి ఉండాలి. అదేవిధంగా, పర్యావరణ విష కాలుష్యాల కారణంగా పౌరులు అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భాల్లో టాక్సిక్ టోర్ట్స్ అమలు చేయడం వల్ల గాలి, నీరు, శబ్ద కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించవచ్చు. చాలా మంది పౌరులు టార్ట్ వ్యాజ్యాల గురించి తెలియదు, అందుకే నిశ్శబ్దంగా బాధపడతారు లేదా వీధుల్లోకి వస్తారు. పౌర తప్పులను సరిదిద్దడానికి ఒక ఆచరణీయ వ్యవస్థను రూపొందించాల్సిన సమయం ఇది. యువరాజ్ లేదా ఇండోర్ బాధితులను వారి కుటుంబాలకు తిరిగి తీసుకురావడానికి ఏదీ లేదు. కానీ బాధ్యులకు ఒక మంచి పాఠం కొంత ఓదార్పునిస్తుంది.

రవి

# మానవత్వం మతోన్మాదం

మతం ఒకప్పుడు...
చీకటి గుహల్లో
మనిషికి వెలుగునిచ్చిన దీపం.

చేతులు జోడించినప్పుడు
హృదయాలు దగ్గరైన ప్రార్థనల భాష.

మానవత్వం అది మతానికి మూలం,
దైవాన్ని చేర్చే దారి.

ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టినప్పుడు
ఏ గ్రంథం పేరూ అడగలేదు,
ఏ దేవుడి గుర్తింపూ చూడలేదు,
అప్పుడు మనిషి మాత్రమే కనిపించాడు.



కానీ... ఎక్కడో
అక్షరాలు ఆయుధాలయ్యాయి,
వాక్యాలు విషమయ్యాయి.

ప్రేమ పేరుతో ద్వేషం,
రక్షణ పేరుతో రక్తం పొంగిపొర్లింది.

అక్కడే పుట్టింది మతోన్మాదం,
దేవుణ్ని ముందుపెట్టుకుని
మనిషిని చంపే పాపం.

మానవత్వం మాత్రం
మధ్యలో నిలబడి
రక్తంతో తడిచిన చేతులను
కడుక్కోమని వేడుకుంది.

మతం మానవత్వాన్ని మరిచిన రోజు
అది మతం కాదు,
దాని పేరు మతోన్మాదం.

మానవత్వం ఉన్నచోట
మతోన్మాదానికి చోటులేదు.
మతోన్మాదం ఉన్నచోట
దేవుని పేరు ఉన్మాద నినాదమౌతుంది.

అందుకే,
మతాన్ని కాదు,
మనిషిని
కాపాడాలి,
మనిషిలోని మాన
వత్వాన్ని వెలికి
తీయాలి.!



యండి. ఉస్మాన్ ఖాన్

# తెలంగాణ సింహం జాదవ్

కేశవరావు జాదవ్ (జనవరి 27, 1933 – జూన్ 16, 2018) తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర తొలి ప్రతిపాద కులలో ఒకరైన ప్రముఖ సీనియర్ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కేశవ రావు జాదవ్. తెలంగాణ సాయుధ పోరాటం, ముల్కీ ఉద్యమం, జై తెలంగాణ పోరాటంతో పాటు తెలంగాణ



తొలి, మలి దశ ఉద్య మాలలో చురుగ్గా పాల్గొన్న నిఖార్సయిన నాయకుడు. తొలి తరం తెలంగాణ ఉద్యమ కారునిగా, అణగారిన వర్గాల పక్షపాతిగా, పౌరహక్కుల సంఘం నేతగా గుర్తింపు పొందాడు. పత్రికా రచయితగా, సంపాదకునిగా, చరిత్రకారుని గా, కవిగా, హక్కుల ఉద్యమకారునిగా, తెలంగాణ ఉద్యమకారునిగా, 'లోహియా విచార్ మంచ్' స్థాపకు నిగా, 'సంపూర్ణ తెలంగాణ ప్రజాసమితి' స్థాపకునిగా, సోషలిస్టు ఉద్యమ నాయకునిగా ఆయన కృషి, పట్టుదల, అకుంఠిత కార్య దీక్ష, రాజీలేని పోరాట పటిమ మరవ లేనివి. కేశవరావు జాదవ్ 1933, జనవరి 27న శంకర్‌రావు, అమృత దంపతులకు హైదరాబాదు పాత బస్తీ లోని హుస్సేనీ ఆలంలో జన్మించాడు. ఎమర్జెన్సీలో హైదరాబాద్‌లో మొట్ట మొదటి అరెస్టు జాదవ్‌దే కావడం గమనార్హం. 1952 నాన్ ముల్కీ గో బ్యాక్ ఉద్యమాన్ని నిర్వహించిన వారిలో ప్రముఖుడైన కేశవరావు 1975 ఎమర్జెన్సీ సమయంలో 18 నెలలపాటు జైలు జీవితాన్ని అనుభవించాడు. తెలంగాణ పోరాటంలో 1960, 70 దశకా ల్లో విశేషమైన పాత్ర పోషించిన ఆయన, తెలంగాణ ప్రజలకు జరిగి న అన్యాయాన్ని ఎత్తి చూపుతూ, ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను సంఘటితం చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ స్థాపించాడు. ఒలింపస్' అనే పత్రికను తెలంగాణ ఉద్యమానికి, విద్యార్థుల కార్యక్రమాలకు బాసటగా నిలుస్తూ వెలువరించాడు. 1969 ఉద్యమంలో క్రియా శీలకంగా పని చేశాడు. 1952 ముల్కీ ఉద్యమం నుంచి పోరాటం మొదలై, ఉపాధ్యాయ ఉద్యమా లలో భాగస్వామి అయినాడు.

2006లో తెలంగాణ జన ఐక్య కార్యాచరణ సమితి, 2008లో తెలంగాణ జన పరిషత్‌లో కీలక పాత్ర పోషించాడు. టు వర్డ్స్ మ్యాన్ కైండ్ (ఇంగ్లీషు), యువ పోరాటం (హిందీ) పత్రికలను నడి పాడు. భాషా సమస్య, మార్క్స్- గాంధీ- సోషలిజం (ఇంగ్లిష్), లోహి యా ఇన్ పార్లమెంట్ పుస్తకాలను వెలువరిం చాడు. నక్సల్స్ కు, ప్రభుత్వానికి మధ్య జరిగిన చర్చలలో కీలక భూమిక పోషించాడు. అట్ట డుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పీపుల్స్ యూనియన్ ఆఫ్ సివిల్ లిబర్టీస్‌కు కేశవరావు నాయ కత్వం వహించాడు. తెలంగాణ మలి దశ ఉద్యమంలోనూ జేఏసీ ద్వారా జయశంకర్, కోదండ రామ్‌తో కలిసి కేశవరావు జాదవ్ పని చేశాడు. ఆయన పౌరహక్కుల సంఘం అధ్యక్షునిగా, తెలంగాణ జన పరిషత్ కన్వీనర్‌గా బాధ్యత లు నిర్వర్తించాడు. సోషలిస్టు నాయకుడు లోహియా అనుచరు డిగా జాదవ్‌కు గుర్తింపు ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీషు విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన కేశవరావు జాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశాడు. తెలంగాణ ప్రజలకు జరిగిన సవతి తల్లి ప్రేమను ఎదిరించాడు. నిరసించాడు. ఒకనాడు నైజాం ఏలుబడిలో ప్రాంతీయులకు ఇంగ్లీష్ భాష రాదని ఇక్కడ ఉద్యోగాలు చేయడానికి మద్రాసీ, బెంగాలీ, ఉత్తర భారతీయులను వేల సంఖ్యలో తీసుకువచ్చి ఉద్యోగాలు ఇవ్వడం, ఈ తతంగం ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక కూడా కొనసాగిన నేప థ్యంలో... కేశవ రావు తన నిరసన గళాన్ని ఎత్తి వినిపించాడు. "మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు తెలుగు అర్థమవు తుందని, తెలుగు రాయ గలరనీ, చదవ గలరనీ, అట్లాంట ప్పుడు అడ్మినిస్ట్రేషన్ ఇంగ్లీష్‌లో ఎందుకు సాగాలనీ? అంతా ఇంగ్లీష్ లోనే సాగాలి అనుకున్నప్పుడు భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటు ఉద్దేశం, లక్ష్యం ఏమిటని ప్రశ్నించాడు. రమీజాబీ ఉదంతానికి నిరసన గా ఉద్యమాలు నిర్వహించాడు. 1968 నుంచి చనిపోయే నాటి వరకూ తెలంగాణ ఉద్యమంతో మమేకమయినాడు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా జరగాల్సిన పనుల గురించి గొంతు వినిపిస్తూనే ఉన్నాడు. చెన్నారెడ్డి లాంటి నాయకులతో విభేదించాడు. చెన్నారెడ్డికి పోటీగా 'సంపూర్ణ తెలంగాణ ప్రజా సమితి' అనే పార్టీని స్థాపించిన వారిలో జాదవ్ కూడా ఒకరు. తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా, పీయూసీఎల్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా, పౌర హక్కుల సంఘం అధ్యక్షునిగా, తెలంగాణ జనపరిషత్ కన్వీనర్‌గా, సోషలిస్టు నాయకుడు లోహియా అనుచరుడిగా గుర్తింపు పొందాడు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కేశవరావు 2018, జూన్ 16న మరణించాడు.



సంగనబట్ల
9440595494

# జాతీయం-అంతర్జాతీయం

## ప్రపంచ దేశాల అధినేతల శుభాకాంక్షలు

### భారత్‌కు మేక్రాన్, ట్రంప్, జిన్‌పింగ్ అభినందనలు



ఢీల్లీ, జనవరి 26 (వుదయం ప్రతినిధి) :

77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న భారత్‌కు అమెరికా, చైనా, ఫ్రాన్స్, రష్యా సహా పలు దేశాలు శుభాకాంక్షలు చెప్పాయి. ఈ సందర్భంగా భారత్, చైనాలు మంచి పొరుగు దేశాలు, మిత్రులు, భాగస్వాములని ఆ దేశాధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అభివర్ణించారు. "డ్రాగన్, ఏనుగు కలిసి నృత్యం చేయడం" ఇరుదేశాలకు మేలైన మార్గమని ఆయన అన్నారు. భారత్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు శుభాకాంక్షలు తెలుపుతూ, భారత్‌చైనా సంబంధాలు నిరంతరం మరింతగా మెరుగుపడుతున్నాయని జిన్‌పింగ్ అన్నారు. ఇది ఇరుదేశాల ప్రజల ప్రాథమిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండటమే కాకుండా, ప్రపంచ శాంతి, శ్రేయస్సును పెంపొందించడంలో గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఒకరి విజయానికి మరొకరు సహకరించుకునే ఇరుగుపొరుగువారిగా, మిత్రులుగా ఉండడమే భారత్, చైనాలకు మంచిదని జిన్‌పింగ్ నొక్కి చెప్పినట్లు చైనా ప్రభుత్వ మీడియా జిన్హువా తెలిపింది. భారత్ చైనాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడం, పరస్పర సహకారాన్ని విస్తరించడం, సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా భారత్‌చైనా సంబంధాలు ఆరోగ్యకరమైన, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించాలని ఆయన ఆకాంక్షించారు. మరోవైపు చైనా ప్రీమియర్ లీ కియాంగ్ కూడా భారత ప్రధాని నరేంద్ర మోదీకి అభినందన సందేశాన్ని పంపించారు.

2020లో తూర్పు లద్ధాఖ్ సరిహద్దు ఉద్రిక్తతల తర్వాత ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే తరువాత ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగిన రెండు శిఖరాగ్ర సమావేశాల అనంతరం ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడడం ప్రారంభించాయి. వీరిద్దరూ మొదటిగా 2024 కజాన్‌లో సమావేశం కాగా, గతేడాది ఆగస్టులో టియాంజిన్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మరోసారి భేటీ అయ్యారు. ప్రస్తుతం తూర్పు లద్ధాఖ్‌లోని వాస్తవాధీన రేఖ వద్ద సైనిక ప్రతిష్టంభన ముగిసింది. జులైలో భారత్, చైనీయులకు పర్యాటక వీసాల మంజూరును పునరుద్ధరించింది. 2020 మేలో సరిహద్దు గొడవలు ప్రారంభమైనప్పటి నుంచి ఈ వీసాల జారీని నిలిపివేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కైలాస మానస సరోవర యాత్ర పునరుద్ధరణ, ప్రత్యక్ష విమాన సర్వీసులు, దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాలు కూడా జరగడంతో ఇరుదేశాల మధ్య ప్రస్తుతం పరిస్థితులు సాధారణ స్థితిలో ఉండడం గమనార్హం.

**భారత్-అమెరికా మధ్య చారిత్రక బంధం!**

మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎక్స్ వేదికగా భారత్‌కు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. "అమెరికా ప్రజల తరపున 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న భారత్‌కు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రపంచంలోని అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా భారత్, అమెరికా చారిత్రక బంధాన్ని పంచుకుంటున్నాయి" అని ట్రంప్ అన్నారు.

**మాక్రాన్ శుభాకాంక్షలు**

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, తాను 2024 గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా వచ్చినప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రధాని మోదీతో తాను దిగిన సెల్ఫీని పోస్టు చేస్తూ, భారత్‌కు హృదయపూర్వకంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**భారత్‌తో ప్రత్యేకమైన బంధం**

భారత ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు చెప్పిన రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్, భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నట్లు తెలిపారు. భారత్ అంతర్జాతీయ అజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.

ఏటా జనవరి 26న జరుపుకునే భారత గణతంత్ర దినోత్సవం, 1950లో భారతదేశం తన రాజ్యాంగాన్ని ఆమోదించి, అధికారికంగా సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిన రోజును సూచిస్తుంది.

## హసీనా ప్రసంగం పై బాంగ్లా అభ్యంతరాలు

వుదయం, జనవరి 26 :

పదవీచ్యుతురాలైన బాంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్ నుంచి చేసిన ఉద్వేగభరితమైన తొలి ప్రసంగంతో దేశంలో రాజకీయ అస్థిరత నెలకొంటుందనే భయాలను బాంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం వ్యక్తం చేసింది. బాంగ్లాదేశ్‌లో ఫిబ్రవరి 12న సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో హసీనా చేసిన ప్రసంగం తమకు చేటు తేగలదని తాత్కాలిక ప్రభుత్వం ఆందోళన చెందుతున్నట్టుంది. ఈ రకంగా ఢిల్లీలో కూర్చుని హసీనాను ప్రసంగించనివ్వడం, భారత్ బాంగ్లాదేశ్ భవిష్యత్ సంబంధాలపై తీవ్రప్రభావాన్ని చూపగలదని, ప్రమాదకరమైన ఉదాహరణను సెట్ చేస్తుందని తాత్కాలిక ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

భారత్ నుంచి షేక్ హసీనా గత శుక్రవారం చేసిన ప్రసంగంలో, మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడమని పౌరులకు సలహా ఇచ్చారు. ఆయన నిజాయితీతో కూడిన స్వేచ్ఛాయుత ఎన్నికలను జరుపలేని అసమర్థుడని ఆమె అన్నారు. యూనుస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం హింసను, వేదనను, మైనారిటీలపై దాడులను, మహిళలపై అత్యాచారాలను అనుమతిస్తోందంటూ ఆమె గంభీరమైన ఆరోపణలు చేశారు.



పదవీచ్యుతురాలైన ప్రధానమంత్రి షేక్ హసీనాను భారత్ నుంచి ఉపన్యసించేందుకు అనుమతించడం అన్నది తమ దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు రాజకీయ స్థిరత్వాన్ని దెబ్బతీయగలదని బాంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

ప్రభుత్వ సంస్థ బాంగ్లాదేశ్ సంఘ్‌బాద్ సంస్థ (బిఎస్ఎస్) వార్తా ఏజెన్సీ ప్రచురించిన ప్రకటన ప్రకారం, న్యూఢిల్లీలో జరిగిన ఒక ప్రజా కార్యక్రమంలో ప్రసంగించేందుకు, తాత్కాలిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయ వ్యాఖ్యలను చేసేందుకు అనుమతించడం తమకు ఆశ్చర్యాన్ని, దిగ్భ్రమను కలిగించిందని బాంగ్లాదేశీ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## అక్రమ వలసలు .. రోజుకు 65 మంది భారతీయులు అరెస్ట్

ఢీల్లీ, జనవరి 26 (వుదయం ప్రతినిధి) :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆ దేశ సరిహద్దుల వద్ద రోజుకు 65 మంది భారతీయులు అరెస్టు అవుతున్నట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం వెల్లడించింది. 2025 జనవరి డిసెంబర్ మధ్యలో 23,830 మంది భారతీయులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపింది. 2024లో ఈ సంఖ్య 85,119గా ఉంది. గతేడాది అదుపులోకి తీసుకున్న వారి సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ.. ఇలా పట్టుబడుతున్న అక్రమ వలసదారుల్లో అత్యధికులు భారతీయులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

ఉద్యోగాలు, మెరుగైన వేతనం కోసమే భారత్‌తో సహా పలు దేశాలకు చెందినవారు అమెరికా (USA)లోకి అక్రమంగా వచ్చేందుకు యత్నిస్తున్నారు. అయితే వారిలో ఒక్కోసారి ఎలాంటి తోడు లేని పిల్లలు కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తుందని యూఎస్ అధికారులు తెలిపారు. సరిహద్దు వద్ద నిబంధనలను కఠినంగా అమలు చేస్తుండటంతో సరిహద్దులు దాటుతున్న వారి సంఖ్య తగ్గినప్పటికీ.. పూర్తిస్థాయిలో మాత్రం ఆగిపోలేదు. ఇదిలా ఉంటే.. అక్రమంగా అమెరికా వెళ్లడానికి మెక్సికో ఒక మార్గంగా ఉంది. అయితే 2025 నుంచి పలువురు మెక్సికో కాకుండా కెనడాను ఎంచుకుంటున్నారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. ''దుబాయ్, ఇస్తాంబుల్ నుంచి మెక్సికో, కెనడా మీదుగా యూఎస్‌లోకి వెళ్లేందుకు యత్నిస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ మార్గాల్లో ఆటంకం ఏర్పడుతుండటంతో.. అత్యంత ప్రమాదకరమైన కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు'' అని వెల్లడించాయి.

## రాహుల్ సీటింగ్‌పై మళ్లీ లొల్లి



వుదయం, జనవరి 26 :

లోక్‌సభ, రాజ్యసభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులైన రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే సోమవారం కర్తవ్యపథ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. అయితే, వారికి మూడవ వరుసలో చోటు కల్పించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. వారికి మూడవ వరుసలో చోటు కల్పించడం అన్నది ప్రోటోకాల్ ఉల్లంఘన అంటూ, తమ వాదనను సమర్థించుకునేందుకు 2014 నాటి ఫోటోను వెతికి ప్రదర్శిస్తున్నారు. దేశంలోని ప్రతిపక్ష నాయకుడి పట్ల ఇలాంటి ప్రవర్తన ఏమైనా మర్యాద, సంప్రదాయం, ప్రోటోకాల్ ప్రమాణాలకు అనుగుణంగా ఉందా? ఇది కేవలం ఆత్మన్యూనతా భావంతో బాధపడుతున్న ఒక ప్రభుత్వ నిరాశను మాత్రమే వెల్లడిస్తోంది అంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సురేజ్‌వాలా ఎక్స్‌పై తన పోస్టులో విమర్శల వర్షం కురిపించారు.

రాహుల్ గాంధీని అవమానించేందుకు బీజేపీ ఈ పనిని ఉద్దేశపూర్వకంగా చేసిందని కాంగ్రెస్ ఎంపీ మణికం టాగోర్ ఆరోపించారు. 2014 వేడుకలకు సంబంధించిన ఫోటోను పంచుకుంటూ అద్వానీ కూర్చున్న స్థానాన్ని చూపుతూ, చూడండి అప్పుడు ఎల్‌కె అద్వానీజీ ఎక్కడ కూర్చున్నారో. ఇప్పుడు ఎందుకు ప్రోటోకాల్‌ను గందరగోళం చేస్తున్నారు? ఖర్గేజీని, రాహుల్‌జీని అవమానించాలని మోడీ, షాలు అనుకుంటున్నారనా? అంటూ ప్రశ్నించారు. కాగా, 2014లో ఎల్‌కె అద్వానీ రాజ్యసభ లేదా లోక్‌సభలో నాయకుడు కాదు. అయితే, రాజ్యసభ లో ప్రతిపక్ష నాయకుడు అరుణ్‌జైట్లీ ముందు వరుసలో కూర్చోగా, లోక్‌సభలో నాయకురాలిగా సుష్మాస్వరాజ్ వ్యవహరించారు.

**ప్రోటోకాల్ ఏమిటి?**

ఈ ఆరోపణలకు కేంద్రం అధికారికంగా స్పందించవలసి ఉండగా, దేశానికి సంబంధించిన వేడుకలలో కేటాయింపు అనేది రాష్ట్రపతి సెక్రటేరియేట్ జారీ చేసిన ఉత్తర్వులను బట్టి ఉంటుంది.

అధ్యక్షుడు, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్లు, మాజీ రాష్ట్రపతులు, ఉప ప్రధానమంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ స్పీకర్, క్యాబినెట్ మంత్రులు, ముఖ్యమంత్రులు, మాజీ ప్రధానమంత్రుల తర్వాత, ప్రతిపక్ష నాయకులు అధికార ప్రాధాన్యతా క్రమంలో 7వ స్థానంలో ఉంటారు.

ఈ కార్యక్రమాన్ని రాజకీయం చేస్తున్నందుకు బీజేపీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించింది. రాహుల్ గాంధీ మూడో వరుసలో కూర్చోవడం గురించి ఆందోళన చెందడం లేదు; కర్తవ్యపథ్‌లో దేశం బ్రహ్మోస్ క్షిపణులను సత్కరిస్తున్న సమయంలో ఫోన్‌లో చూస్తూ పట్టుబడటం నుంచి దృష్టి మళ్లించడానికి అతను ప్రయత్నిస్తున్నాడు, అని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ భండారి ఎక్స్ లో పోస్ట్ చేశారు. తాజా వివాదం గత గణతంత్ర దినోత్సవ జ్ఞాపకాలను కూడా తిరిగి తీసుకువచ్చింది, ఆ సమయంలో ఈ కార్యక్రమానికి హాజరు కానందుకు ఖర్గే, గాంధీలను బీజేపీ తీవ్రంగా విమర్శించింది. స్పష్టంగా చెప్పాలంటే, రాజ్యాంగానికి స్వయం ప్రకటిత సంరక్షకులైన రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి గైర్హాజరయ్యారు అంటూ బీజేపీ నాయకుడు అమిత్ మాలవ్య ఎక్స్ పై పోస్టు చేశారు.

ఈ సంవత్సరం 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌ను యూరోపియన్ యూనియన్ అగ్రశ్రేణి నాయకులైన ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరై వీక్షించారు. వారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, విదేశీ దౌత్యవేత్తలతో కలిసి సైనిక కవాతును, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇద్దరు అగ్రశ్రేణి యూరోపియన్ యూనియన్ నాయకులు ముఖ్య అతిథులుగా కలిసి హాజరవడం ఇదే తొలిసారి.

## రిపబ్లిక్ డేలో 'సిందూర్' స్పెషల్




ఢీల్లీ, జనవరి 26 (వుదయం ప్రతినిధి) :

దేశ రాజధాని దిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలు మన సైనిక బలగాల సత్తాను చాటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన ఈ వేడుకల పరేడ్‌లో 'ఆపరేషన్ సిందూర్'లో వాడిన పలు స్వదేశీ ఆయుధ వ్యవస్థల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారి 'బ్యాటిల్ అరే ఫార్మాట్'లో మన సైన్యం ఈ కవాతులో పాల్గొంది. అంటే యుద్ధ క్షేత్రంలో పాల్గొంటున్నట్లుగా మన ఆయుధాలు, నిఘా వ్యవస్థలు, బలగాలను ఈ పరేడ్‌లో ప్రదర్శించారు.

'ఆపరేషన్ సిందూర్' థీమ్‌తో రూపొందించిన భారత సైన్యం శకటం మరింత ఆకట్టుకుంది. త్రివిధ దళాల సమన్వయం ఎంత శక్తిమంతంగా ఉంటుందో చాటిచెప్పేలా దీన్ని రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ ఆయుధ వ్యవస్థలు, 300 కి.మీ. దూరం వరకు లక్ష్యాలను ఛేదించగలిగే 'సూర్యాస్త్ర' రాకెట్ లాంఛర్ వ్యవస్థ, యుద్ధట్యాంకు అర్జున్ వంటివి ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్, శక్తిబన్ రెజిమెంట్, రెండు మూపురాల ఒంటెలు, జన్‌స్కార్ గుర్రాలు వంటివి తొలిసారిగా కవాతులో పాల్గొన్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం కనువిందు చేసింది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్లు, నాగ్ క్షిపణి వ్యవస్థలు, ధనుష్ తుపాకులు, డ్రోన్లను ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో వినియోగించిన ఎస్400 క్షిపణి వ్యవస్థ ఆకట్టుకుంది. మరోవైపు, గగనతలంలో యుద్ధ విమానాలు వివిధ ఆకృతుల్ని ఏర్పరిచాయి. ధ్రువ్ చాపర్ 'సిందూర్' జెండాతో కనిపించింది.

## డ్యూటీఫ్రీ సౌకర్యం తొలగించాలి

### బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ

ఢీల్లీ, జనవరి 26 (వుదయం ప్రతినిధి) :

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్‌బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి. ఇప్పటివరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో ఉన్న డ్యూటీఫ్రీ సౌకర్యం తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది. జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉప సంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్ యూనిట్లలో కార్యకలాపాలు



నిలిపేస్తామని దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ వస్త్ర పరిశ్రమలో 12వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన అమ్ముడుపోని నిల్వలు మిగిలిపోయాయని తెలిపారు. 50కి పైగా వస్త్ర పరిశ్రమలు మూసేయడం వల్ల వేలాది మంది కార్మికులు నిరుద్యోగులుగా మారారన్నారు. మరోవైపు బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ వర్గాల డిమాండ్‌ను అక్కడి వస్త్ర ఎగుమతిదారుల సంఘం వ్యతిరేకిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకున్న నూలుతో పోలిస్తే స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న నూలు ఖరీదైనదని వస్త్ర ఎగుమతిదారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ దుస్తుల బ్రాండ్లు, మెరుగైన నాణ్యత విషయాల్లో ప్రపంచ దేశాలు భారత్‌లో ఉత్పత్తి అయ్యే నూలుకు ప్రాముఖ్యత ఇస్తాయన్నారు. ఇప్పుడు భారత్‌కు ఉన్న డ్యూటీఫ్రీ సదుపాయాన్ని నిలిపివేస్తే అక్కడి నుంచి ఎగుమతులు తగ్గుతాయన్నారు. దీనివల్ల ప్రపంచ దుస్తుల మార్కెట్‌లో పోటీని బంగ్లాదేశ్ ఎదుర్కోలేదన్నారు.

## చైనా అణు రహస్యాలు లీక్.. టాప్ జనరల్‌పై దర్యాప్తు

ఢీల్లీ, జనవరి 26 (వుదయం ఎఎంఎస్) :

చైనాలో అత్యంత శక్తిమంతమైన సైనికాధికారి ఒకరు వివాదంలో ఇరుక్కున్నారు. అవినీతితో పాటు కీలకమైన అణ్వాయుధాల రహస్యాలను అగ్రరాజ్యానికి లీక్ చేశారన్న ఆరోపణలు రావడంతో ఆయనపై దర్యాప్తు మొదలైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ వార్త చైనా మిలిటరీలో తీవ్ర చర్చనీయాంశమైంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కు సన్నిహితుడైన జనరల్ జాంగ్ యూక్సియా.. ప్రస్తుతం ఆ దేశ సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలో అత్యున్నత స్థాయి అధికారి ఈయనే. ఇటీవల జాంగ్‌పై అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ సంచలనాత్మక కథనం ప్రచురించింది. చైనా అణ్వాయుధ ప్రోగ్రామ్‌కు సంబంధించిన కీలక సాంకేతిక డేటాను జాంగ్ అమెరికాకు లీక్ చేశారన్నది దాని సారాంశం. చైనీస్ మిలిటరీలోని ఉన్నతస్థాయి వర్గాలను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ఆ కథనం రాసింది. అంతేకాదు.. ప్రమోషన్ల విషయంలో జాంగ్ యూక్సియా పెద్దఎత్తున లంచాలు తీసుకున్నాడని, కిందిస్థాయి ఉద్యోగులపై వేధింపులు, ఆయుధ పరికరాల కొనుగోళ్లలో అవినీతికి పాల్పడ్డాడని ఆయనపై ఆరోపణలు వచ్చినట్లు ఆ కథనం తెలిపింది. దీంతో చైనా రక్షణ మంత్రిత్వశాఖ ఆయనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు పేర్కొంది. అవినీతి నిర్మూలనకు చైనా కమ్యూనిస్ట్ పార్టీ చేపట్టిన కఠిన చర్యల్లో భాగంగానే జాంగ్‌పై దర్యాప్తు జరుగుతోందని వాషింగ్టన్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి చెప్పినట్లు ఆ కథనం తెలిపింది. అయితే, దీనిపై చైనా నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటనేదీ రాలేదు. ఇదిలాఉండగా.. ఈ కథనం తర్వాత సామాజిక మాధ్యమాల్లో జాంగ్‌పై మరిన్ని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా సైనిక తిరుగుబాటుకు ప్రయత్నం జరిగిందనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలోనే జాంగ్‌తో పాటు మరికొంతమంది సీనియర్ జనరల్స్‌ను నిర్బంధించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, వీటిని చైనా అధికారులు గానీ.. పశ్చిమదేశాల నిఘా సంస్థలు గానీ ధ్రువీకరించలేదు.





# రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు

**ఖానాపురం, వుదయం :**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని 21 గ్రామపంచాయతీల పరిధిలోని మువ్వన్నెల జెండాలు రెపరె పలాడాయి. మండల కేంద్రంలోని తహ సిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నంగునూరి రమేష్, ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో వనపర్తి అద్వైత, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సిహెచ్ రఘుపతి, ఎంఈఓ కార్యాల యంలో ఎంఈఓ ఎం చరణ్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధి కారి జ్యోతి, పశువైద్యశాలలో పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో భోగ శ్రీనివాస్, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి సట్ల సుప్రజా, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ప్రత్యూష, 21 గ్రామపంచాయ తీల కార్యాలయాలలో ఆయా పంచాయతీ కార్యదర్శిలు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల లోని ఆయా ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మోడల్ స్కూల్ లోని, సైనిక్ స్కూల్లోని కస్తూరిబా గురుకుల పాఠశాలలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలోని ఆయా ప్రిన్సిపల్స్ జెండాలను ఆవిష్కరిం చారు. అంగన్వాడి సెంటర్ లో ఆయా టీచర్లు జండాలను ఆవిష్కరించారు. అలాగే మండల కేంద్రంలోని క్రింది బస్టాండ్ ఆవరణలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి కూడలి వద్ద నర్సంపేట ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు జెండాను ఆవిష్కరించారు. తాసిల్దారు కార్యాలయం జండా కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ వేముల పల్లి ప్రకాష్ రావు, డిప్యూటీ తాసిల్దార్ రాజారేణుక, ఆర్ ఐ స్వామి, ఎమ్మార్వై గాయత్రి రావు, సర్పంచ్ దాసరి రమేష్, జిల్లా నాయకుడు వల్లెపు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యుడు ఎండి అజహర్, నాయకులు బోడ పూలు నాయక్, మర్రి రామస్వామి, మల్యాల పోశెట్టి, బొప్పిడి పూర్ణచందర్ రావు, వేములపల్లి సునీత, బోడ భారతి, వెంకన్న, తాహసిల్దార్ కార్యాలయం అధికారులు గ్రామ పరిపాలన అధికా రులు కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయపర్తి, వుదయం:**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని 40 గ్రామపంచాయతీల పరిధిలోని మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జి కిషన్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎం రాజేందర్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ వి శ్రీనివాస్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి , పశువైద్యశాలలో పశు వైద్యాధికారి డాక్టర్ శృతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో వీరభద్రం, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్ సరిత, కస్తూరిబాయ్ పాఠశాల లో ప్రిన్సిపాల్ బుర్ర కవిత, మహనీయుల దగ్గర సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, ఇంద్ర కాంతి కార్యాలయంలో ఏపిఎం రవీందర్, అమరవీరుల స్థూపం దగ్గర బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పల్లె వినోద్, శివరాంపురం గ్రామంలో యూత్ మేకల సురేష్ , 40 గ్రామపంచాయతీల కార్యాలయాలలో ఆయా పంచాయతీ కార్యదర్శిలు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని ఆయా ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని జెండాలను ఆవిష్కరించారు.అంగన్వాడి సెంటర్ లో ఆయా టీచర్లు జండాలను ఆవిష్కరించారు.జండా కార్యక్రమంలో పాల్గొన్న వారు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ చంద్రమోహన్ , తాహసిల్దార్ కార్యాలయం అధికారులు గ్రామ పరిపాలన అధికారులు కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట, వుదయం:**



వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవనీ పురస్కరించుకొని వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకానికి వందనం సమర్పించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,భారత రాజ్యాంగం మన దేశానికి దిశానిర్దేశం చేసే మహాగ్రంథమని, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి విలువలు భారతదేశ బలమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని గుర్తు చేశారు.దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా యువత విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులతో పాటు విధులను కూడా ప్రతి ఒక్కరూ నిజాయితీగా నిర్వర్తించాలని సూచించారు.కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేరేలా ప్రజాప్రతినిధులుగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మహిళా మండల అధ్యక్షురాలు మారుపట్ల అరుణ సాయి కుమార్, బ్లాక్ అద్యక్షులు అబ్బి రాజిరెడ్డి, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధికారులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### టి ఆర్ పి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి , వుదయం :**

.జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పల్లె బోయిన అశోక్ ముదిరాజ్ హాజరయ్యారు.
ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి దేశ పౌరులకు సంపూర్ణ హక్కులు, స్వేచ్ఛలు కల్పించబడినట్లు పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు, సమాన హక్కులు వంటి అనేక ప్రజాస్వామ్య విలువలు ప్రజలకు లభించాయని తెలిపారు. ఈ రాజ్యాంగం వల్లే దేశ ప్రజలు గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు.అనంతరం టిఆర్పి పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కి మరియు రాజ్యాంగ నిర్మాణ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యాంగం అమలైన ఈ పుణ్యదినాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, భూపాలపల్లి జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముఖ్య అతిథిగా విచ్చేసిన అశోక్ ముదిరాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, సామల శ్రీలత రాజు, ఎస్బీఐ అనంతల సంపత్ బొట్టు, అశోక్ మడే, సంతోష్ ముక్తేశ్వర్, రొడ్డ శ్రీను, జింకల శ్రీను, మామిడి శ్రీకాంత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

– శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం

**మామిల్లగూడెం వుదయం :**



శ్రీ చైతన్య స్కూల్ మామిల్లగూడెం బ్రాంచ్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, డీన్ ఉమా, ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక, ప్రీ–ప్రైమరీ ఇన్‌చార్జ్ గీత, మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా భారత రాజ్యాంగ రథయాత్ర నిర్వహణ

**భూపాలపల్లి , వుదయం :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రథయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది .ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. బీసీ జేఏసీ జిల్లా చైర్మెన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ... భూపాలపల్లి జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు భారత రాజ్యాంగం అమలైన రోజు అతి పవిత్రమైన రోజు పీడిత ప్రజలు శూద్రులు అతి శూద్రులు జన్మించిన రోజు 2500 సంవత్సరాల బానిస సంకెళ్లు తెంచిన రోజు ఈ రోజు భారత రాజ్యాంగం శ్వాస తీసుకుని నుండి శాసించే వరకు పుట్టిన పుటినుంచి చనిపోయే వరకు ప్రతి అంశము భారత రాజ్యాంగం నుంచి వచ్చినయే నేడు భారత రాజ్యాంగ సమానత్వ భావనను నాశనం చేస్తున్నారు ఈ అగ్రకులాలు ఈ రాజ్యాంగాన్ని ప్రాథమికంగా బోధించాలి రాజ్యాంగ విలువలు ప్రజలందరూ తెలియపరచాలి అప్పుడే సాంఘిక అసమానతలు రూపుమాపగలుగుతాము రాజ్యాంగంలో ఉన్న హక్కు ప్రకారం 90% ప్రజలమైన బీసీ ఎస్సీ ఎస్టీలమంతా ఏకమై ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రేణుకుట్ల కొమురయ్య, సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్, బీసీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ అమృత అశోక్, నేతకానీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గం రవి, బీసీ ఎస్సి ఎస్టీ జిల్లా కోశాధికారి, శిలపాక నాగరాజు,మండలం కో ఆర్డినేటర్ గుండ్ల ఓంకార్, బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ నాయకులు చంద్రగిరి శంకర్, బండారి దశరథం, మైస సంజీవ్, గద్దం సుధాకర్,ముస్కె లక్ష్మణ్, ఎర్రం రాజ్ కుమార్,
బుర్రి కుమారస్వామి, కొడపాక సమ్మయ్య , మాట్లేవాడ కుమార్, రత్నం రమేష్, నేరెళ్ల రమేష్, వంశీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి – 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల శ్రీనివాస్



**పరకాల, వుదయం:**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పరకాల మున్సిపాలిటీ పట్టణం అంబేద్కర్ సెంటర్ లో ఘనంగా జరిగాయి. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ 18వ వార్డు అధ్యక్షులు పసుల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,జెండాకు గౌరవ వందనాన్ని స్వీకరించారు.స్థానికులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.సోమవారం ఉదయం నిర్వహించిన వేడుకల్లో వివిధ పార్టీలకు అతిథంగా అంబేద్కర్ వాదులు బహుజన నాయకుల మధ్య గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం ధించుకున్నామని,స్వయం పరిపాలనపై ప్రజాస్వామ్య సార్వభౌమాధికారానికి,లౌకిక వ్యవస్థకు పునాదిగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగానే మనం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని శ్రీనివాస్ అన్నారు.అసలు రిపబ్లిక్‌డేను జనవరి 26నే ఎందుకు జరుపుకుంటామంటే.. దేశానికి 1947, ఆగస్టు 15న స్వాతంత్యం వచ్చినప్పటికీ రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 1950, జనవరి 26న. అందుకే ఏటా ఆ రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటాం. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. 1930, జనవరి 26న త్రివర్ణ పతాకం తొలిసారి ఎగిరింది. లాహోర్ వేదికగా 1930, జనవరి 26న జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు.స్వతంత్ర ఉద్యమంలో మహనీయుల సేవలను, ప్రాణత్యాగాలను శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒంటెరు కుమార్, పసుల లక్ష్మణ్,గోవిందా సురేష్, గోవింద రవీందర్,
గోవింద శ్రీనివాస్, కోయిల పాణి, ఏకు సాంబయ్య, ఒంటెరు రాజేష్, ఒంటెరు రోహిత్, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర అధ్యక్షులు గా అశోక్

**ములుగు, వుదయం:**



ములుగు జిల్లా ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "శ్రమశక్తి" అవార్డు గ్రహీత, మాజీ ఎంపీటీసీ శానబోయిన అశోక్ ముదిరాజ్ ను సామాజిక న్యాయ వేదిక ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు గా నియమించినట్లు సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ ప్రకటించారు. గతంలో అశోక్ ముదిరాజ్ సోషల్ వర్కర్ గా, కార్మిక సంఘాల నాయకునిగా, రాష్ట్ర స్థాయిలో పనిచేసిన ఉద్యమ నాయకులు రాష్ట్రంలో మంచి పరిచయాలు పేరు ప్రఖ్యాతులుగల నాయకుడు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు, ముదిరాజ్ లు రాష్ట్రంలో బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన కులం, రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ లను రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయాలని కృత నిశ్చయంతో ఉన్నందున.. ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గా శానబోయిన అశోక్ ముదిరాజ్ ను నియమిస్తూ ఈ ఉత్తర్వులు జారీచేశారు.

ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ల రాజన్న పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ధర్మసాగర్ వుదయం :**

ఈరోజు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నందు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఐ. శ్రీధర్ రావు జెండా ఆవిష్కరించారు. సీఐ. శ్రీధర్ రావు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఈరోజు భారత రాజ్యాంగం,నిర్మించుకొని అమల్లోకి తీసుకొని వచ్చిన రోజు కాబట్టి త్యాగాలు , హక్కులను, ప్రజలు సుఖశాంతులతో ఉండటానికి, ప్రజల యొక్క హక్కులు కాపాడటానికి, జనవరి 26 ఎంతగానో దోహద పడిందని అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

*జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి*

*సన్న వడ్లు పండించిన 39,475 రైతుల ఖాతాలో 113 కోట్ల 57 లక్షలు జమ*

*26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్ లు*

*సరఫరా200 కోట్ల 53 లక్షల తో 2,46,855 గృహాలకు 200 యూనిట్ల*

*ఉచిత విద్యుత్ సరఫరా162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు*

*లింక్ కేనాల్ పనులు*

*విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణగణతంత్ర*

*దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరించి*

*తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్*



**ఖమ్మం, వుదయం:**

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పోలీసు గౌరవం వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సన్న వడ్లు పండించిన 39 వేల 475 మంది రైతుల ఖాతాలలో 113 కోట్ల 57 లక్షల బోనస్ జమ చేశామని, 19 కోట్ల రూపాయల సబ్సిడీ మంజూరు చేసి ప్రస్తుత సంవత్సరం నూతనంగా మరో 8 వేల 636 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ క్రింద సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 55 వేల 494 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 2,16,543 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, మహాలక్ష్మి పథకం క్రింద జిల్లాలోని 2 లక్షల 43 వేల మంది లబ్దిదారులకు 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సీడితో 500 రూపాయలకే అందజేశామని, ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 255 కోట్ల 97 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 16 వేల 523 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న ఎన్.ఎస్.పి. ఎడమ కాలువ, వైరా, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని, సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు (ప్యాకేజీ 9 & 10), కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభించామని, చింతకాని మండలంలో 2500 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం సెకండ్ ఫేజ్ లిఫ్ట్ పనులు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టినట్లు తెలిపారు.వృథాగా పోతున్న 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు జలాలను వినియోగించుకుంటూ లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, ప్రతి సంవత్సరం 120 కోట్ల విద్యుత్ భారం తగ్గించుకునేందుకు 4500 క్యూసెక్కుల సామర్థ్యంతో కూడిన మున్నేరు పాలేరు లింక్ కేనాల్ ను 162 కోట్ల 54 లక్షలతో చేపట్టామని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద జిల్లాలో 29 వేల 578 మంది రోగులు 85 కోట్ల 52 లక్షల లబ్ది పొందారని అన్నారు. జిల్లాలో 38 ఆరోగ్య ఉప కేంద్రాలు, సత్తుపల్లి లోని 100 పడకల ఆసుపత్రి, కల్లూరు లోని 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో ఆ భవనాలను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ అన్నారు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా ఎప్రీ చైల్డ్స్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, ఫోనెటిక్స్ ద్వారా పదాలను గుర్తించడం, వ్యాక్యాలను సొంతంగా చదవడం లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి కొనసాగుతోందని రు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. విధానం ద్వారా విద్యార్థుల సరాసరి హాజరు 85 శాతం, ఉపాధ్యాయుల హాజరు 87 శాతంఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజులపాలెం గ్రామం, కల్లూరు మండలంలోని చిన్న కోరుకోండి గ్రామంలో మహిళా సంఘాల రా 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తి ప్రణాళికలు చేపట్టామని, జిల్లాలోని బోనకల్ మండలంలోని 22 గ్రామాలలో పూర్తి స్థాయిలో సోలార్ ద్వారా విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టామన్నారు.10 వేల 714 సంఘాలకు 1 వేయి 158 కోట్ల 74 లక్షలు బ్యాంకు లింకేజ్ రుణాలను పంపిణీ చేసామని అన్నారు ఇందిరా మహిళా డెయిరీ పైలెట్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో ఒక్కొక్కరికి 2 పాడి గేదేల చొప్పున పంపిణీ చేయుటకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని అన్నారు.
వడ్డీ లేని రుణాల పథకం క్రింద పట్టణ ప్రాంతంలోని 936 మహిళా సంఘాల సభ్యులకు 3 కోట్ల 96 లక్షల వడ్డి లేని రుణాలు అందించామని అన్నారు.ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందించిన శిక్షణ కారణంగా జిల్లాలో ఉన్న 173 మంది నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారని అన్నారు. జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని, 29 కోట్లతో ఖమ్మం ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాల అభివృద్ధి, మధిర పెద్ద చెరువు, మామునూరు పేట చెరువు వద్ద పర్యాటక వసతుల కల్పనకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులను జిల్లా కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో పందిళ్లపల్లి పిఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్., హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకొనగా, సంభాని నగర్ జిపిఎస్., కొత్తగూడెంకు చెందిన ఎంపీపిఎస్ విద్యార్థినీ, విద్యార్థులు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న డిఆర్డిఏ, అటవీ శాఖ, ఎన్పిడిసిఎల్ ద్వార చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన శకటాలను ప్రదర్శించారు.సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రభుత్వ శాఖలు తెలంగాణ పునరుద్ధనీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్ ఇందిరా మహిళా శక్తి ఉత్పత్తులు, జిల్లా విద్యా శాఖ, గిరిజన సంక్షేమం, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, గురుకులాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎన్పిడిసిఎల్, డిఆర్డిఏ., వ్యవసాయ, ఉద్యాన వన శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ,
విద్యార్థులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# పద్మావతి మీసేవాకు ఉత్తమ అవార్డు

**కోదాడ , వుదయం:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4,500 మీసేవా కేంద్రాల్లో అత్యుత్తమ సేవలు అందించిన ఆపరేటర్‌గా సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన పద్మావతి మీసేవా కేంద్రం నిర్వాహకుడు
కొదుమూరి ప్రవీణ్ ఎంపికయ్యారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ESD) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ESD స్టేట్ కమిషనర్ రవికిరణ్ చేతుల మీదుగా ప్రవీణ్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ మీసేవా ఆపరేటర్ అవార్డు అందజేశారు.ప్రజలకు తక్కువ సమయంలో పారదర్శకంగా, సమర్థవంతమైన సేవలు అందిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రవికిరణ్ మాట్లాడుతూ ఇతర మీసేవా కేంద్రాల నిర్వాహకులు ప్రవీణ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ సేవలను వేగవంతంగా ప్రజలకు అందించాలని సూచించారు.ఈ అవార్డు లభించడంపై మీసేవా ఆపరేటర్ల సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు మండవ వీరబాబు, గొట్టిపాటి శ్రీకాంత్, కుక్కడపు గురవయ్య, రాజు, యర్రబాతి ప్రసాద్, బుర్రా శంకర్, గంధం రాము తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# లిల్లీ మేరీ ఉత్తమ సేవ పురస్కారం

### కోడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ ఉత్తమ సేవ పురస్కారం

**వికారాబాద్ ,వుదయం:**



77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కోడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ గా ఆమె అందించిన సేవలకు గాను ప్రభుత్వ లిల్లీ మేరీకి ఈ పురస్కారాన్ని అందజేసింది.

# నూతన యుద్ధ వ్యూహం

మొదటి పేజీ తరువాయి

చర్యల క్రమాన్ని చిత్రీకరించే ఒకయుద్ధ వ్యూహంలా ప్రవేశపెట్టారు. ఫలితంగా, రోబోటిక్ డాగ్స్, మానవరహిత భూతల వాహనాలతో (యుజీవీలు) అనుసంధానించిన టి–90 భీష్మ ట్యాంకులు, ఎంబిటి అర్జున్ వంటి విభిన్న శ్రేణి వాహనాలకు చోటు కల్పించడానికి, టి–72 అజేయ వంటి పాత తరం కవచ వాహనాలను తొలగించారు.

మార్చింగ్ బృందాలలో కూడా చెప్పుకోదగ్గ మార్పులు చోటు చేసుకున్నాయి. గోర్ఖా రైఫిల్స్, మద్రాస్ రెజిమెంట్ వంటి పురాతన యూనిట్లను ఈ సంవత్సరం పరేడ్ నుంచి తొలగించి, భైరవ లైట్ కమాండో బెటాలియన్‌కు తొలిసారి అవకాశం కల్పించారు. వేగవంతమైన, తేలికపాటి పోరాటంలో ప్రత్యేకత కలిగిన ఈ కొత్తగా ఏర్పాటు చేసిన ఉన్నత శ్రేణి యూనిట్‌ను, సంప్రదాయ బలగాలకు, ప్రత్యేక కమెండోలకు మధ్య వారధిగా నిలుస్తూ, భారత పదాతిదళ భవిష్యత్తుగా ప్రదర్శించారు.

సైనిక పరికరాలతో పాటు, 2026 పరేడ్‌లో రక్షణ మంత్రిత్వ శాఖ మూడేళ్ల రొటేషన్ విధానం ప్రకారం 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను మినహాయించారు.

ముఖ్యంగా, మిల్లెట్స్ టు మైక్రోచిప్స్ అనే ఇతివృత్తంతో ఒక హైటెక్ శకటాన్ని ప్రతిపాదించిన కర్ణాటకను, ఢిల్లీ, తెలంగాణతో పాటు మూడేళ్లలో రెండవ సారి మినహాయించడం జరిగింది. ప్రతి రాష్ట్రం 2027 నాటికి కనీసం ఒక్కసారైనా పాల్గొనేలా చూడటమే ఈ విధాన లక్ష్యం, కానీ ఇది ప్రధాన సాంస్కృతిక కేంద్రాలను మినహాయించడంపై చర్చకు దారి తీస్తూనే ఉంది.

### జనగణన పూర్తికాగానే నియోజకవర్గాల

# పునర్విభజన : ఎంపి లక్ష్మణ్

మొదటి పేజీ తరువాయి

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' దిశగా అడుగులు పడుతున్న తరుణంలో, తెలంగాణలో కూడా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

### సిబ్బందిపై దాడులను

# సహించం

మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించి స్మగ్లర్ల దాడిలో గాయపడి.. హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను మంత్రి సోమవారం పరామర్శించారు. ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని సౌమ్య కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో జరిగిన ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే వైద్యులు, సౌమ్య కుటుంబ సభ్యులు, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వెంటనే హైదరాబాద్‌కు తరలించాలని సూచించినట్లు గుర్తుకు చేశారు. కానిస్టేబుల్ సౌమ్యకు చికిత్స కొనసాగుతోందదన్న మంత్రి ఆమె కిడ్నీని వైద్యులు తొలగించారన్నారు. మరో కిడ్నీకి డయాలసిస్ జరుగుతోందని చెప్పారు. సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సౌమ్య చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారని చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం వేట కొనసాగుతుందని వెల్లడించారు. ఇలాంటి సంఘనలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు త్వరగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణ, అక్రమ రవాణా, అమ్మ కాలు, వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా నిఘా పెంచి, దాడులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

2,457 మందిపై ఎఫ్ఐఆర్‌లు..

ఎక్సైజ్ శాఖ పరిధిలో ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 1,354 కేసులు నమోదు చేసి 2,457 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు మంత్రి జూపల్లి వెల్లడించారు. 5,196 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోనే 110 మందిపై 70 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి తెలిపారు. కొన్ని సందర్భాల్లో గంజాయి,ఇతర మాదకద్రవ్యాల సరఫరా ముఠాలు ఎక్సైజ్ అధికారులపై దాడులకు పాల్పడుతున్నాయని, దీనిని అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖకు కూడా ఆయుధాలు అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ అంశం పరిశీలనలో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. సౌమ్య ఆరోగ్య పరిస్థితి, ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం వారి వెంట నిలబడుతుందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి వెంట ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ ఖురేషి, నిజామాబాద్, మెదక్ జిల్లాల డిప్యూటీ కమిషనర్లు సోమిరెడ్డి, హరికిషన్ పాల్గొన్నారు.

# మోడీ పాలనలో ప్రాజెక్టులకు పరుగులు

### బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

### పెండింగ్ ప్రాజెక్టులకు వంద శాతం నిధులు



**వుదయం, మల్కాజిగిరి :** తెలంగాణలో ఏండ్ల నుంచి అతీగతి లేని రైల్వే ప్రాజెక్టులకు కేంద్రంలోని మోడీ సర్కార్... పరిష్కార మార్గం చూపుతోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గతంలో కేంద్రం రాష్ట్రం కాంట్రిబ్యూషన్ తో రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం జరిగేది. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉండేపోయేవన్నారు. మోడీ ప్రధాని అయిన తర్వాత వందశాతం నిధులు కేంద్రం విడుదల చేసి రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేస్తోందన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ కమ్యూనిటీ హాల్ లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ ఈటల మాట్లాడారు. మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో అనేక రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్లు ఉన్నాయన్నారు. వీటి గురించి తానే స్వయంగా పార్లమెంట్లో మాట్లాడానని చెప్పారు. రైల్వే ప్రాజెక్ట్ ఉండడం లాభమే అయినా ప్రజలకు శాపంగా పరిగణిస్తుందని వ్యాఖ్యానించారు. గంటల తరబడి గేట్ల దగ్గర ప్రజలు ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వీటికి పరిష్కారం చూపించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవిని కోరగా వెంటనే స్పందించి రూ. వేల కోట్లు ఖర్చయినా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అమృత రైల్వే స్టేషన్లో భాగంగా మల్కాజ్గిరి, మేడ్చల్, సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, చర్లపల్లి రైల్వే స్టేషన్లను ఎయిర్పోర్ట్లు తలపించే విధంగా తయారు చేసుకున్నామని చెప్పారు. గతంలో గౌరవెల్లి వద్ద మంజూరైన ఒక బ్రిడ్జి నిర్మాణం, ట్రాన్స్ఫార్మర్లు షిఫ్ట్ కాక, ఫండ్స్ ఇవ్వలేక నత్తనడకన నడిచాయన్నారు. ప్రస్తుతం ఆ పనులు పూర్తయ్యాయన్నారు. ఈఏడాది లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. వీటితో పాటు గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి దగ్గర ఫోర్ వే అండర్ బ్రిడ్జిని 2026 పూర్తయ్యేలోపు పూర్తి చేస్తామన్నారు. గుండ్ల పోచంపల్లి, తుర్కపల్లి, జనప్రియ, మచ్చ బొల్లారం, లయోలా కాలేజ్, ఓల్డ్ ఆల్వాల్ దగ్గర రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల పనుల టెండర్లకు భూమి పూజ చేస్తామన్నారు. షాఫిల్ గూడా, వాజ్పేయి నగర్, వినాయక నగర్, ఉప్పరగూడ, ఆనంద్ బాగ్ ఇలా ఆరేడు ప్రాంతాలలో అండర్ పాసులు పెండింగ్లో ఉన్నాయనీ వాటిలో ఒక్కటీ పూర్తి కాలేదన్నారు. నేడు 11 గంటలకు సఫిల్ గూడా, వాజ్పేయి నగర్ దగ్గర రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు భూమి పూజ చేయనున్నట్లు చెప్పారు. వీటితో పాటు కాకతీయ నగర్, గౌతమ్ నగర్, చంద్రగిరి కాలనీ, ఉప్పరగూడ, ఆనంద్ బాగ్ రైల్వే స్టేషన్ వద్ద రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జి పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

# క్యూర్, ప్యూర్, రేర్‌తో సమతుల్య పాలన

మొదటి పేజీ తరువాయి







26 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణ విముక్తి కల్పించిందని అన్నారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించడం, ధరణి సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు అనుకూలమైన భూభారతి చట్టాన్ని తీసుకురావడం వంటివి విప్లవాత్మక మార్పులని ఆయన పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.... ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మార్చ్‌ఫాస్ట్, శకటాల ప్రదర్శన, కళారూపాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రసంగించిన గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం, మెట్రో రెండో దశ వంటి ప్రాజెక్టులు హైదరాబాద్ రూపురేఖలను మారుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. శాంతిభద్రతల విషయంలో 'ఇండియా జస్టిస్ రిపోర్ట్–2025'లో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం రాష్ట్ర ప్రతిష్టను పెంచిందన్నారు. 'వికసిత్ భారత్'ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంటే తెలంగాణ రాష్ట్రం కూడా 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న టార్గెట్ పెట్టుకున్నట్లు గవర్నర్ వెల్లడించారు. దీని కోసం గత డిసెంబరులో జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచ ప్రతినిధుల మధ్య తెలంగాణ రైజింగ్ – 2047 దార్శనిక పత్రాన్ని ఆవిష్కరించామని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిబద్ధతతో నిర్వర్తించడమే మనం రాజ్యాంగ నిర్మాతలకు ఇచ్చే అసలైన నివాళి అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదు... మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, వైవిధ్యంలో ఐక్యతను సాధించాలనే గురుతర బాధ్యతను గుర్తు చేసే పవిత్ర దినం అంటూ అభివర్ణించారు. ఇది భారత ఆత్మను ప్రతిబింబించే జాతీయ పండుగని కొనియాడారు. "మన రాజ్యాంగ నిర్మాణానికి ప్రజాస్వామ్యమే పునాది. ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజల ద్వారా పాలనను అందించడానికి ఇది మార్గనిర్దేశం చేస్తుంది. ఈ పవిత్ర దినాన... న్యాయం, సమానత్వం, సోదరభావం వంటి విలువలను మరింత పరిరక్షించడానికి పునరంకితమవుతూ ముందుకు సాగాలి. ఇవే ఒక బలమైన దేశానికి మూల స్థంభాలు." అని పిలుపునిచ్చారు.

### సాగుకు ప్రాధాన్యం

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని గవర్నర్ వెల్లడించారు. "వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తోంది. రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేసి రూ.20,617 కోట్ల వ్యయంతో సుమారు 26 లక్షల మంది రైతులకు లబ్ధి చేశాం. రైతు భరోసా పథకం కింద ఎకరాకు సంవత్సరానికి అందించే సహాయాన్ని గత సంవత్సరం రూ.10,000 నుంచి రూ.12,000కు పెంచి సాగు పెట్టుబడిని అందిస్తోంది. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. సన్న ధాన్యంపై క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా అందిస్తోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 14.24 లక్షల మంది రైతుల నుంచి సుమారు 72 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశాం. ఇప్పటివరకు రూ.17,079.50 కోట్లు చెల్లించాం. అదనంగా రూ.1,453 కోట్లను బోనస్ సబ్సిడీ అందించాం. ఈ విధానాలతో తెలంగాణ దేశంలోనే వరి ఉత్పత్తిలో అగ్ర స్థానంలో నిలిచింది. ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తూ అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఉనికి చాటింది. రైతుల ఆర్థికాభివృద్ధికి స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతలు, మట్టిసార నిర్వహణ, సేంద్రీయ వ్యవసాయం, సంక్షేమ పథకాల సమర్థ అమలు లక్ష్యంగా ఫార్మర్ కమిషన్‌ను తొలిసారిగా ఏర్పాటు చేసింది. దీని ద్వారా ఉత్పాదకత పెరిగి, రుణ బాధలు తగ్గనున్నాయి." అని గవర్నర్ వెల్లడించారు.సమస్యలతో నిండిన ధరణి పోర్టల్ స్థానంలో రైతులకు అనుకూలమైన భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. దీని ద్వారా దీర్ఘకాలిక భూవివాదాలకు పరిష్కారం లభించినట్టు వెల్లడించారు.

### 62 వేల ఉద్యోగాలు

చాలా కాలం తర్వాత టీఎస్‌పీఎస్సీ ద్వారా గ్రూప్–I, II, III, IV నియామకాలు పూర్తి అయినట్టు గవర్నర్ వెల్లడించారు. ఇప్పటివరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 62,749 ఉద్యోగాలు కల్పించినట్టు వివరించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ప్రారంభించారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 1,22,337 మంది నమోదు కాగా, 1,892 వివిధ కంపెనీల యజమానులు ఇందులో చేరినట్టు తెలిపారు. యువతకు ఉపాధి నైపుణ్యాన్ని అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడమే కాకుండా పాఠశాల, ఉన్నత విద్య రంగాల్లో కీలక సంస్కరణలు చేపట్టామన్నారు. ఫ్యూచర్ సిటీలో సమగ్ర క్రీడా కేంద్రంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. "ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రైవేట్ సంస్థలతో పోటీ పడేలా చర్యలు చేపట్టింది. సమర్థమైన విద్యా విధానాల రూపకల్పన కోసం ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు చేసింది. మెస్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచింది. 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. పోలీస్ సిబ్బంది పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభించిందన్నారు.

### అసెంబ్లీలో స్పీకర్... మండలిలో గుత్తా

77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ అసెంబ్లీలో వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా స్పీకర్ ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో శాసన మండలి సభ్యులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, అసెంబ్లీ సెక్రటరీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శాసనసభ సిబ్బంది, మార్షల్స్ పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ గీతాన్ని ఆలపించారు. శాసనమండలి ప్రాంగణంలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### తెలంగాణ భవన్ లో జెండావిష్కరణ



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** దేశంలో రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి పునరంకితమవుదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. దీనికోసం ప్రతి ఒక్కరూ ప్రతీనబూనాలని సూచించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్ లో ఆయన జెండావిష్కరణ చేసి మాట్లాడారు. భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించే దిశగా భారతదేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన పండుగ వేళ ఈ రోజు అన్నారు. రాజ్యాంగాన్ని రూకల్పన చేసిన మహానుభావుల దూరదృష్టిని, వారు మనకు అప్పగించిన విలువలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ విలువలు కాపాడుకుంటూ, దేశ సమగ్రతను రక్షించేందుకు ప్రజలంతా ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ రాజ్యాంగ విరుద్ధ చర్యల్లో ఒకరితో ఒకరు పోటీ పడుతున్నాయని ఆరోపించారు. రాజ్యాంగాన్ని బొంద పెట్టడంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు ఏమాత్రం తేడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసే నాయకుడు సరైన వాడు కాకపోతే ఫలితం శూన్యమని నాడు అంబేద్కర్ చెప్పిన మాటలు ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సరిగ్గా సరిపోతాయని విశ్లేషించారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక కళ్లు తెరిపించేలా ఉందని కొనియాడారు. తుక్కుగూడలో రాహుల్ గాంధీ ప్రకటించిన న్యాయ పత్రం కాస్తా నేడు అన్యాయ పత్రంగా మారిందని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామన్న రాహుల్ గాంధీ వెనకే ఫిరాయింపుదారులు ఉండటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులను సైతం ఉగ్రవాదుల్లా అరెస్టు చేస్తున్నారన్న కేటీఆర్.. కోదాడలో దళితుడైన కర్ర రాజేష్ లాకప్ డెత్‌కు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ గద్దెలు కూల్చాలంటూ ప్రజలను రెచ్చగొడుతోన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, రైతులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఇది ప్రజా పాలన కాదు.. రాజ్యాంగాన్ని పరిహసిస్తున్న రాక్షస పాలన అని అభివర్ణించారు. హెచ్‌సీయూకి చెందిన 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కోవాలని చూస్తే.. విద్యార్థులు చేసిన పోరాటంతో ఏకంగా సుప్రీంకోర్టు కదిలి వచ్చిందన్నారు. ఎంపవర్డ్ కమిటీ రూ.10 వేల కోట్ల భూకుంభకోణం జరిగిందని తేల్చినా కేంద్రం ఇప్పటికీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రదర్శించిన 'రాజ్యాంగ పరిరక్షణ' నాటిక ఆలోచింపజేసింది. కేటీఆర్.. విద్యార్థుల ప్రదర్శనను అభినందిస్తూనే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరిగారు. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడే రాహుల్ గాంధీ, ఆచరణలో దాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. అంబేద్కర్ నినాదమైన 'బోధించు, సమీకరించు, పోరాడు' అనే స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణను సాధించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తుచేశారు. ఆర్టికల్ 3 ద్వారా చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన అంబేద్కర్ దార్శనికత వల్లే తెలంగాణ కల సాకారమైందమన్నారు.

# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

మొదటి పేజీ తరువాయి

సోమవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ తెలంగాణ బిడ్డపై ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సింగరేణిని కార్పొరేట్ శక్తుల చేతిలో బంధీ కానీయొద్దని పిలుపునిచ్చారు. తాను కూడా ఫోన్ ట్యాపింగ్ కేసు బాధితుడినే అన్నారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ చేసేటప్పుడు లేని భయం.. విచారణ సమయంలో మొదలైందని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే.. బీఆర్ఎస్ నేతలు చేయని అవినీతి లేదని విమర్శించారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం తప్పా ఎవరూ బాగుపడలేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని కోదండరాం పిలుపునిచ్చారు.

# బిసి ఉప కులాలను లెక్కించాలి

మొదటి పేజీ తరువాయి

కేంద్రం నిర్వహించే జనగణనలో బీసీల కాలమ్ లేకపోవడం, సబ్ క్యాస్ట్ ను లెక్కించే కాలమ్ లేకపోవడం సహా జనగణనలో ఆయా కులాల డిమాండ్లపై ఈ నెల 29న హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఈ విషయంలో బీసీ మేధావులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఈ భేటీలో బీసీలు, ఉప కులాలు, సంచార జాతులతో చర్చించి, ఏ కులం ఎంత శాతం ఉందో శాస్త్రీయంగా ఒక నివేదికను తయారు చేస్తామని అన్నారు. ఆ డాక్యుమెంట్‌ను తెలంగాణ జాగృతి తరపున కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి, మా హక్కులను సాధించుకుంటామని కవిత తెలిపారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీసీ కులగణనపై తప్పుడు గణాంకాలను వెల్లడిస్తోందని మండిపడ్డారు. దీంతో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.

# రిపబ్లిక్ వేడుకల వైభవోపేత దృశ్యాలు











# గ్రేటర్ హైదరాబాద్



## సిటీ సివిల్ కోర్టు ఉద్యోగుల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**హైదరాబాద్, (వుదయం):** హైదరాబాద్ నగర సివిల్ కోర్టులో న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర న్యాయ ఉద్యోగుల సంఘం ప్రముఖులు శ్రీ ఎస్.వి. సుబ్బయ్య గారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. దేశాభివృద్ధిలో న్యాయ విభాగం పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ వేడుకల్లో సంఘ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బి. రామసుబ్బారెడ్డి, జి. సాయి కుమార్, వజ్రం, ప్రసాద్, ఆర్ ఉదయ్, శివశంకర్, రాకేష్ కుమార్, నరేష్ యాదవ్, మనీష్ ఉన్నారు.

## గద్వాల ఉత్తమ పిఆర్‌పిగా ధరూర్



**గద్వాల, జనవరి 26 (వుదయం) :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో విద్యా శాఖ సమగ్ర శిక్ష విభాగము పిఎంఎస్ హెచ్ ఆర్ ఐ జెడ్ పి హెచ్ఎస్ ధరూర్ కాంప్లెక్స్ లో పని చేస్తున్న పిఆర్ పి నర్సింలు విధి నిర్వహణలో చిత్తశుద్ధి అంకితభావం కలిగిన అధికారులకు ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందనడానికి ధరూర్ పిఆర్ పి నర్సింలు నిదర్శనంగా నిలిచారు77.వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా యంత్రాంగం ప్రకటించిన ఉత్తమ ఉద్యోగుల జాబితాలో ధరూర్ సిఆర్ పి నర్సింలు బెస్ట్ పిఆర్ పి గా ఎంపికయ్యారు ధరూర్ మండలంలోని 2025 సంవత్సరంలో ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగాను ఈ గుర్తింపు లభించింది. సోమవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పరేడ్ గ్రౌండ్ లో జరిగే 77.వ గణతంత్ర దినోత్సవం వేడుకలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పిఆర్ పి నర్సింలు ప్రశంసా పత్రాన్ని అందు కోనున్నారు. ఈ సందర్భంగా పిఆర్ పి నర్సింహులకి ధరూర్ ఎంఈఓ రవీంద్రబాబు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు ఎం.హెచ్ పిఎం ఎస్ హెచ్ ఆర్ ఐ జడ్ పి హెచ్ ఎస్ ధరూర్ వీళ్ళు అందరూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు

## ఉత్తమ అవార్డు ఎంపికైన ఎంపీడీవో



**ఊర్కొండ, జనవరి 26 (వుదయం):** ఊర్కొండ మండలం యందు సేవ చేసేందుకు నాకు అవకాశం కల్పించిన గౌరవ జిల్లా కలెక్టర్ కి, శాసనసభ్యులు, జడ్చర్ల, ఇతర జిల్లా యంత్రాంగానికి హృదయ పూర్వక ధన్యవాదములు, మండలానికి వచ్చినప్పటి నుండి నాకు అన్ని రకాలుగా సహకరిస్తున్న మా కార్యాలయ సిబ్బంది, గ్రామ స్థాయిలో నేను కోరిన సమాచారం అడిగిన వెంటనే ఇచ్చిన అందరు పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, అన్ని శాఖల గ్రామ, మండల స్థాయి అధికారులకు, ఏ గ్రామానికి వెళ్లినా సాదరంగా స్పందించిన ప్రజా ప్రతినిధులు, ప్రజలు, నాకు అన్ని విధాలుగా సహకరించిన నా శ్రేయోభిలాషులకు, నేను క్షేత్రస్థాయిలో చేసే ప్రతి పనిని ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసిన పత్రిక, మీడియా సోదరులకు ధన్యవాదములు, నాకు లభించిన ఈ అవార్డు పై అందరిది. ఇది మీకే అంకితం. ఇక ముందు కూడ ఇలాంటి సహకారం అందిస్తారని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## సేవలకు పునరంకితం కావాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల, జనవరి 26 (వుదయం) :** శాసన, న్యాయ, కార్యనిర్వహక వ్యవస్థలతో ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అధికారులందరూ పునరంకితులు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పరిష్కరించుకొని ఐడిఓసి ఆవరణలో అదనపు కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం జాతిపిత మహాత్మా గాంధీజీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పరాయి పాలన నుంచి దేశానికి స్వాతంత్రం వచ్చాక మన దేశ పరిపాలన, చట్టాలు, తదితర నిర్మాణంతో కూడిన రాజ్యాంగాన్ని రూపకల్పన చేసుకుని 1950 జనవరి 26న అమల్లోకి తీసుకొచ్చిన సందర్భంలో ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవమును నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. దేశంలో నేటికి నిరక్షరాస్యత ఉందని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం ఎల్లవేళలా కృషి చేయడంతో మన విధులకు న్యాయం చేసిన వాళ్ళం అవుతామన్నారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు ముఖ్య అతిధులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

*గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా 1) డిపిఎస్ నాదర్గుల్ (చెక్ దే ఇండియా దేశభక్తినిత్యం) 2) ఎం జె పి పాలమాకుల (గళ్ళు గళ్ళు గళ్ళు జోడెడ్ల బండి జానపద నృత్యం) 3) భాష్యం మహేశ్వరం (జై జవాన్ జై కిసాన్, ఆర్మీ) 4) కేజీబీవీ ఆమనగల్ (బోనాల నృత్యం), 5) జడ్.పి.హెచ్.ఎస్ సాహెబ్ నగర్ (ఆపరేషన్ సింధూరపై నృత్యం) 6) జడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ (బంజారా నృత్యం) చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు.*





**రంగారెడ్డి,జనవరి 26 (వుదయం):** సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య, హౌసింగ్, అగ్నిమాపక, సివిల్ సప్లయ్, శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన నిర్వహించడం జరిగినది. అనంతరం గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య, హౌసింగ్, అగ్నిమాపక, సివిల్ సప్లయ్, మత్స శాఖ, అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించిన స్టాల్స్ సందర్శించారు. దివ్యాంగులకు ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్లు, చెవి మిషన్లు, చేనేతే రుణమాఫి పథకం కింద 82,51,257/ రూపాయల చెక్కును, జ్యోతి జిల్లా మహిళా సమాఖ్యకు 797,21,00,000/ రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కె, చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, శంషాబాద్ డి.సి.పి బి.రాజేశ్ ఐపిఎస్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, (వుదయం) :** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్, ఇందిరమ్మ కాలనీ లో పలుచోట్ల భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఘనంగా ఎగురవేసారు. అనంతరం గౌరవ వందనం చేసి, దేశభక్తి నినాదాలు చేసారు.
భౌరంపేట్ లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందచేసారు. అనంతరం వారు మాట్లాడుతూ మన పాఠశాలలో ఎంతో మంచి ఉపాధ్యాయులు ఉన్నారని పిల్లల భవిష్యత్ కొరకు పాఠశాల అభివృద్ధి కొరకు అనునిత్యం పాటుపడుతున్నారని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ వి. సురేందర్ రెడ్డి, మురళి యాదవ్, కామేశ్వరరావు, భూషణ్, లక్ష్మణ్, శ్యామ్, బాబు, బాబీ, గోపాల్, ఎల్లయ్య, సాయి పాల్గొన్నారు.

### నిజాంపేట్ సర్కిల్ లో



**కుత్బుల్లాపూర్, (వుదయం):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద, అంబేద్కర్ స్టాచ్యూ, కొలన్ తులసి రెడ్డి పార్క్ (కేటీఆర్ పార్క్), ఫేస్ వన్ అంబేద్కర్ స్టాచు, ఫేస్ వన్ పోచమ్మ టెంపుల్, ఫేస్ వన్ 21వ బ్లాక్, ఫేస్ టు, మధురానగర్ ఆటో స్టాండ్,ఇందిరన్న కాలనీ దుర్గమ్మ టెంపుల్, రాజీవ్ గృహకల్ప మదర్ తెరిసా స్టాచ్యూ, రాజీవ్ గృహకల్ప గాంధీజీ స్టాచ్యూ, 191 వాటర్ ట్యాంక్ వద్ద, నిజాంపేట్ సర్కిల్ లోని పలుచోట్ల ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ త్రివర్ణ పతాకం ఎగురవేశారు. కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### సూరారంలో..



**కుత్బుల్లాపూర్, (వుదయం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ పరిధిలోని న్యూ శివాలయ నగర్ లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సూరారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ సుధీర్ కృష్ణ, ఎస్సై మురళి గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అసోసియేషన్ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఇదే తేదీన గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరికి వారు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బస్తి పెద్దలు వెంకట్ రావు, ఆంజనేయులు చారి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సాయిబాబా, సంతోష్ కుమార్, వంజరి వినయ్ పాల్ కాలేరు, సంతన్ కుమార్, నాగరాజు, సమీర్, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**కుత్బుల్లాపూర్, (వుదయం):** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంపేట్ సర్కిల్ శ్రీ సాయి నగర్ లో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్గా జరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కాలనీ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి నగర్ బి అర్ ఎస్ అధ్యక్షులు ఎండీ జహంగీర్, శ్రీనివాస్ చారి, రామ్ నర్సయ్య, చంద్రయ్య, నర్సింగ్ రావు, వడ్ల రాజు, నరేందర్, రాజు, ఎండీ సలీం, వడ్డెర నర్సింహా,సగీర్, అక్బర్, భారతి, లక్ష్మి, పద్మావతి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో



**మేడిపల్లి, వుదయం :** పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాసనం చెన్నప్ప హాజరై జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఐక్యంగా ఉండాలని,మానవ సంబంధాలు పెంచుకోవాలని, ఇతరులకు సహాయపడుతూ.. సహకారంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సాయి అమృతం, డాక్టర్ దశరథ, మెరుగు శ్రీహరి, సంఘం అధ్యక్షులు కందగట్ల గణేష్‌నేత, కార్యదర్శి గోపు సుభాష్, షాపూరి వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**వట్టిపల్లి (వుదయం) :** బిఆర్ఎస్వి నాయకులు నాగరాజు ముద్రించిన క్యాలెండర్ను నేడు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పోతులబోగుడ గ్రామంలో తన నివాసం వద్ద బిఆర్ఎస్ నాయకులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం ముచ్చటిస్తూ ప్రభుత్వం కేసుల పేరుతో వేధిస్తుందని ఇది మంచి పద్ధతి కాదు అని హెచ్చరించారు ఇటీవల మా నాయకులు కేటీఆర్ హరీష్ రావు గారికి నోటీసుల పేరుతో వేధించడం మంచి పద్ధతి కాదు అని హెచ్చరించారు ఇకనైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వీరారెడ్డి నారాయణ శేఖర్ వీరన్న శ్రీకాంత్ అనిల్ మోహన్ వివిధ గ్రామ నాయకులు పాల్గొన్నారు.






## శ్రీరంగాపూర్ లో గణతంత్ర వేడుకలు

శ్రీరంగాపూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షాద్ నగర్ సయ్యద్ సాదిక్, సినీ నిర్మాత శిరీష్ రెడ్డి శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ బ్యాగరి రమేష్ ఉప సర్పంచ్ సయ్యద్ ముస్తఫా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆఫీస్ లో జండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ మెంబర్స్ రుబీనా ఖాజా మెరుగు నర్సింలు అంబికా లింగం నాగారం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బియ్యని రవీందర్ యాదవ్ బ్యాగరి జగన్ పత్తి బాలరాజ్ సామ గోపాల్ గౌడ్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు బారీగా పాల్గొనడం జరిగింది..



"దేశ రెండవ అత్యున్నత పౌర అవార్డు పద్మవిభూషణ్‌ను కీర్తి శేషుడైన నా భర్త, శిఖర ప్రాయుడైన నటుడు ధర్మేంద్రకు ఇచ్చినందుకు భారత ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. చలన చిత్ర రంగానికి ధర్మాజీ చేసిన ఘనమైన కృషిని ప్రభుత్వం గుర్తించడం నాకు గర్వకారణం. ఈ వార్త ఉదయమే నాకు తెలిసింది. నటుడుగా ఉత్తమ మానవీయ లక్షణాలు కలిగిన వ్యక్తిగా ఆయన చెప్పుకోదగ్గ వ్యక్తి తరచుగా ఇతరులకు సాయం చేసేవాడు. అది ఆయనలోని ప్రత్యేక లక్షణం. ఐతే ఆయనకు ఈ అవార్డు ఎప్పుడో వచ్చి ఉండవలిసింది. చాలాకాలం ముందే ఇది ఆయనను వరించి ఉండవలిసింది. ఏమైనప్పటికి ఇప్పటికైనా ప్రభుత్వం ఈ అవార్డు ప్రకటించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను."

↳ ప్రముఖ నటి హేమమాలిని

## వేమన పద్యం

నీళ్లలోన మొసలి నిగిడి యేనుగు బట్టు
బైట కుక్కచేత భంగపడును
స్థానబల్మిగాని తనబల్మి కాదయా
విశ్వదాభిరామ! వినురవేమ!



## సంపాదకీయం

# రాజ్యాంగం గొప్పదే, కాని....

భారత 77 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా శాంతియుతంగా జరుపుకొన్న సందర్భం జాతి గర్వించదగిన ఘట్టం. ఇందుకు ప్రజలను, దేశ నాయకత్వాన్ని అభినందించవలసి ఉన్నది. 140 కోట్ల జనాభా కలిగిన అతి పెద్ద ప్రజాస్వామ్యంగా భారత దేశం ఎమర్జెన్సీ వంటి కొన్ని ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ రాజ్యాంగంలో సంకల్పం చెప్పుకున్న ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థను చెక్కుచెదరకుండా కాపాడుకొంటున్నది.ఏక వ్యక్తి నియంతృత్వ పాలనకు బదులు ప్రజలు ఐదేళ్లకు ఒకసారి తాము కోరుకొన్న వారికి అధికారాన్ని అప్పగించే విధానాన్ని కాపాడుకోగలుగుతున్నాం. ప్రజందరికీ ఓటు హక్కు, కుల మతాలకు అతీతంగా సర్వజన సమానత,సమాన హక్కుల సమానవీయ పవిత్ర గ్రంధంగా తీర్చి దిద్దుకొన్న రాజ్యాంగాన్ని నెమ్మదిగానే అయినప్పటికీ దృఢ చిత్తంతో అమలు చేసుకొంటున్నాం. చిరకాలంగా దుర్మార్గమైన ఫ్యూడల్ అణచివేతకు గురైన గ్రామీణ అణగారిన ప్రజలకు హక్కుల రుచి చూపించగలుగుతున్నాము. అంటరాని తనాన్ని అంత మొందించగలుగుతున్నాము. ఇందుకు న్యాయవ్యవస్థ అండగా ఉంటున్నది. కేంద్రం, రాష్ట్రాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేదలకు కనీస స్థాయిలోనైనా కూడు, గూడు సమకూరుతున్నాయి. అయితే సంపన్నులు, కార్పొరేట్ శక్తుల ఆస్తులు అమానవీయ స్థాయిలో పెరిగిపోయి వారి అత్యాశల వల్ల, దేశ ఆర్థిక శక్తి తగ్గిపోవడం వల్ల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి, నిరుద్యోగం విర్రవీగు తోంది జనం బతుకు ఖర్చు పెరిగి పోతున్నది. ఆర్థిక వ్యత్యాసాలు అధికమైపోతున్నాయి.ఈ పరిస్థితి సామాన్య జనం బతుకులను దుర్భరం చేస్తున్నది. ఆదివాసీల బతుకు బాధలు నానాటికీ పెరిగిపోతున్నాయి.సంపన్నుల దోపిడీని తగ్గించి, సంపదలో పేదల న్యాయమైన వాటా వారికి అందించే దిశగా అడుగులు పడడం లేదు
ఈ దశలో ప్రజల నుంచి ప్రశ్న, ప్రతిఘటన ఎదురు కావడం సహజం. ఇదేమి అని అడిగేవారిని తిరుగు బాటుదారులుగా, హింసను ప్రోత్సాహిస్తున్న వారుగా ముద్రవేసి నిర్బంధ చట్టాలతో వేధిస్తున్నారనే అభిప్రాయానికి ఆస్కారం కలుగుతున్నది. అసమ్మతి,ప్రతిపక్షం ప్రజాస్వామ్యానికి ప్రాణస మానాలు. వాటిని హరించివేసి వేయడమే నిరంకుశత్వం. ఈ నేపధ్యం లో రాజ్యాంగం విఫలమయిందని అనగలమా, ఏది మంచో, ఏది మోసమో తెలుసుకోలేని, ప్రజాస్వామ్య చైతన్యం కొరవడిన ప్రజలే రాజ్యాంగన్ని వమ్ము చేసుకొంటున్నారనే అభిప్రాయాన్ని కాదనగలమా?



### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# పాఠ్యాంశంగా రాజ్యాంగం

భారతదేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తర్వాత స్వతంత్ర పరిపాలన వ్యవస్థ కొరకు 1930 సంవత్సరంలో ఇదే రోజున భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ ప్రకటించిన రోజు జ్ఞాపకార్థంగా 26 జనవరి నాడు 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం రాజ్యాంగబద్ధమైన పాలన ఈరోజు నుండి ప్రారంభమైంది . భారతదేశంలో ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా అవతరించిన రోజు. ప్రజలకు సార్వభౌమాధికారం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం రాజ్యాంగం పీఠికలో పొంద పరచడం జరిగింది. ఈరోజు రాజ్యాంగ విలువల గురించి స్మరించుకుంటారు. బ్రిటిష్ పరిపాలన చట్టాల స్థానంలో సొంత పాలన ప్రారంభమైంది. 2026 సంవత్సరం గణతంత్ర దినోత్సవ యొక్క థీమ్★ వందేమాతరం ఆత్మనిర్భర్ భారత్ ఇతివృత్తంగా నిర్వహించడం జరుగుతుంది. 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం వందేమాతర గీతం జాతి విముక్తి పై కలిగించిన ప్రభావాన్ని రిపబ్లిక్ డే లో ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు,. ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రజలే ప్రభువులు అన్న సూత్రంతో అధికార పీఠం అత్యున్నత స్థానంప్రజలకు( ఓటర్లకు) రాజ్యాంగంలో ఇవ్వడం జరిగింది ప్రజాస్వామిక విధానాలే దేశానికి శరణ్యం. రాజ్యాంగం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పునాదిగా నిలిచింది.

### రాజ్యాంగం పై అవగాహన కల్పించాలి

ప్రభుత్వం విద్యా సంస్థల్లో ప్రాథమిక స్థాయి నుండి 'పీ'జీ స్థాయి వరకు రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టి రాజ్యాంగంపై అవగాహన కలిగించాలి. భారత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చి77 సం" రాల సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపు కుంటున్నప్పటికి జన బాహుళ్యంలోకి రాజ్యాంగం గురించి ప్రచారం చేయడం అవగాహన కల్పించడంలో కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి.

### హక్కులు పరిపాలన చట్టాల మీధ అవగాహన కల్పించాలి




రాజ్యాంగంలోని అంశాలు స్థానిక' రాష్ట్ర :కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటు పరిపాలన చట్టాలు మానవ హ క్కులు' ప్రాథ మిక హక్కులు ఆదేశిక సూత్రాలు రాష్ట్ర' కేంద్ర జాబితా ఉమ్మడి జాబితా లోని అంశాలుమరియు సూక్ష్మ స్థూల స్థాయి ఆర్థిక ప్రణాళికల అమలు అధికార వికేంద్రీకరణ మొదలగు అంశాల పై అవగాహన చైతన్యం కలిగించాలి. సామాజిక భద్రత చట్టాలపట్ల ప్రజలకు అవగాహన కలిగించే ప్రయత్నం జరుగలేదు. రాజ్యాంగం అంటే ఎవ్వరికీ అర్థం కాని బ్రహ్మపదార్థం ఐయ్యింది.రాజ్యాంగ మంటే ఆంబేడ్కెర్ రచించాడు అని మాత్రమే చాలా మందికి తెలుసు. రోడు మీద! భగవత్గీత' బైబిల్' కురాన్ మత గ్రంథాలను ఉచితంగా లేదా తక్కువ ధరలకు అమ్మినట్లు రాజ్యాంగాన్ని వాడుక బాషలో ప్రింట్ చేసి ప్రజలకు ఉచితంగా పంచిపెట్టాలి. విద్యాసంస్థల్లో కళాశాలలో రాజ్యాంగ పట్ల అవగాహన చైతన్య సదస్సులు చర్చా గోష్టులు నిర్వహించాలి .వివిధ సామాజికమాధ్యమాలద్వారా కళారూపాల ద్వారా వాడుక బాషలో నాటకాల ప్రదర్శన ద్వారా గ్రామీణులకు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలి. ఇటీవల రాజ్యాంగం మార్చాలని రద్దుచేయాలని కొత్త రాజ్యాంగం రూపొందించాలని జాతీయ స్థాయిలోచర్చలు వాదోపవాదాలు జరుగుతున్నాయి.

### రాజ్యాంగబద్ధమైన పాలన విఫలం

78 సం" రాల స్వాతంత్ర్య చరిత్ర లో అధికారంలో వున్న పార్టీలు ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా పాలనా వ్యవహారాలను నిర్వహిస్తే ఆశించిన ప్రజా సంక్షేమం సామాజిక ఆర్థిక ప్రగతి సిద్ధించేది. నిజానికి రాజ్యాంగం గురించి తెలిస్తే ప్రజలు పాలకులను ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తారు. రాజకీయ పార్టీలు అధికారంలో వున్న ప్రభుత్వాలకుపాలకులలో / పారదర్శకనికత జవాబు దారీతనం లోపించింది .ప్రజలు ప్రశ్నిస్తారనే నెపంతో పాలకులు ప్రజలవద్దకు సుపరి పాలన అందించడంలో విఫలకావడం శోచనీయం. ప్రజాస మస్యల పరిష్కారదిశగా దృష్టి పెట్టకుండా ప్రజలను మాయ మాటల ప్రపంచం లోకి నెట్టి వేస్తూ కాలయాపన చేస్తున్నారు. దేశంలో కొంత మంది మేధావులకు మాత్రమేరాజ్యాంగం మీద అవగాహన వుంది..దేశంలోరాజ్యాంగంపై సంపూర్ణ అవగాహనవున్న అడ్వకేట్స్ సంఖ్య కొద్దిగానే వుంది. రాజకీయ పార్టీలు తమ కార్యకర్తలకు రాజ్యాంగం చట్టాల పట్ల.శిక్షణ అవగాహన తరగతులు నిర్వహించాలి . రాజ్యాంగ పరిజ్ఞానం వున్న అభ్యర్థులకు ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలి . జాతీయ స్థాయిలో పొలిటికల్ సర్వీస్ కమీషన్ ఏర్పాటు చేసిఆల్ ఇండియా స్థాయిలో రాజకీయాల్లో ప్రవేశించే అభ్యర్థులకు ఎలిజిబిలిటీ పరీక్ష నిర్వహించాలి. (లాసెట్ ఎంసెట్ మాదిరి) అర్హత పరీక్షలో పాసైన అభ్యర్థులు మాత్రమే చట్టసభలకు సభ్యులుగా పోటీ చేసేట్లు రాజ్యాంగాన్ని సవరించాలి. ప్రతి కుటుంబాన్ని యూనిట్ గా తీసుకోనితల్లి తండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహనకలిగించాలి

### విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

ప్రభుత్వం విద్యాసంస్థల్లో కళాశాలల్లో యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి. విద్యార్థి దశలోనే ప్రజాస్వామ్యం రాజ్యాం గం మానవ హక్కులు విధులు ప్రజాస్వామ్య ప్రక్రియ పైన అవగాహన చైతన్యం కలిగించాలి. విద్యార్థి రాజకీయాల్లో రాణించిన వారు జాతీయ స్థాయి నాయకులుగా ఎదిగి ప్రజా సేవలో తరిం చి ఆదర్శ రాజకీయాలకు స్ఫూర్తిగానిలుస్తారు. రాజ కీయ సైద్ధాంతిక నాయ క త్వ మున్న ప్రజా ప్రతినిధులు తయారవుతారు. రాజ్యాంగ లక్ష్యాల సాధనకు అవసరమైన పరిజ్ఞానాన్ని పుణికి పుచ్చు కుంటారు.ప్రభుత్వం కే 'జీ టు పి'జి వరకు రాజ్యాంగాన్ని కంపల్సరీపాఠ్యాంశంగాప్రవేశపెట్టాలి.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం
9440245771

# ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యత లేదా?

సంఘర్షణలతో, పర్యావరణ సంక్షోభాలతో ప్రపంచం కునారిల్లుతున్న తరుణంలో దేశంలో జరిగే ప్రమాదాలు, కొద్ది మరణాలూ చాలా చిన్నవిగా అనిపిస్తుంటాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలపై రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధంలో ఎంతమంది మరణించారు, ఇరాన్‌లో ఎంత మంది హతమయ్యారు అంటూ లెక్కలు కనిపిస్తున్న తరుణంలో జలకాలుష్యం వల్ల ఇందోర్‌లో ప్రజలు అనారోగ్యం పాలు కావడం, పౌర సంస్థల నిర్లక్ష్యం వల్ల ఒక టెకీ మరణించడం, ఢిల్లీలో వాయు కాలుష్యం వంటి అంశాలు అంత పట్టించుకోదగ్గవి కాదన్నట్టు అనిపిస్తుంది. కానీ, భారత్‌లో జరుగుతున్న ఇటువంటి ఘటనల వెనుక ప్రభుత్వ ఏజెన్సీలు, కార్పొరేట్లు, పౌరులకు కూడా మానవ జీవితం పట్ల ఉన్న నిర్లక్ష్యమే. జవాబుదారీతనాన్ని గరిష్ఠేందుకు మరణం లేదా వ్యక్తిగత గాయాలు అయిన నేపథ్యంలో ఆర్థిక నష్టపరిహారాన్ని అనుమతిస్తూ ఒక చట్టాన్ని తెచ్చేందుకు శాసన, న్యాయశాఖలు ఆలోచించాలి.

### అసమాన జవాబుదారీతనం

ప్రైవేట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల మానవ జీవితానికి తీవ్రమైన హాని లేదా మరణం సంభవిస్తే, వారిని జవాబుదారీ చేసి, జైలు శిక్షలు లేదా జరిమానాలు వేస్తారు. కానీ, ఈ ప్రైవేట్ సంస్థలు నిబంధనలు పాటిం చేలా చూడటంలో విఫలమైన ప్రభుత్వ సంస్థలు, అధికారులకు శిక్ష లేదు. పౌరు జీవితం, వారి సంక్షేమం కూడా ప్రత్యక్షంగా ప్రభావితం అవుతున్నప్పటికీ, అధికారులను మహా అయితే బదిలీ చేస్తారు లేదా సస్పెండ్ చేస్తారు.

### నాయిడా విషాదం

ఈ మధ్యకాలంలో నాయిడాలో జనవరి 17వ తేదీన ఒక నిర్మాణ స్థలంలో నీటితో నిండి ఉన్న గుంటలో పడి మరణించిన యువరాజ్ మెహతా 27 ఉదంతాన్నే తీసుకుందాం. పొగమంచులో డ్రైవింగ్ చేస్తూ, మలుపు తిప్పవలసి రావడంతో, అతడి కారు వెళ్లి 20 అడుగుల లోతైన గుంతలో పడింది. అక్కడ వీధి దీపాలు కానీ, సంకేతాలు, రిఫ్లెక్టర్లు కానీ లేవు. ఈత రాక అతడు 90 నిమిషాల పాటు కారు మీదే నిలబడి చివరికి మునిగి మరణించాడు. గత రెండేళ్లుగా దీనిని ప్రమాదకర ప్రాంతంగా పౌరులు హెచ్చరిస్తున్నారు, అంతకు 10 రోజుల ముందే అటువంటి ప్రమాదం జరిగింది. కానీ, నోయిడా అథారిటీ తన విధిని నిర్వర్తించడంలో విఫలమైంది.

డెవలపర్ కూడా ఇందులో నేరస్తుడే, అతడి నిర్లక్ష్యానికి అతడిని అరెస్టు చేయడం సమంజసమే. మరి, ఈ సమస్య గురించి తెలిసిన నోయిడా అథారిటీ అపరాథం మాటేమిటి? ఈ సమస్య గురించి 2015 నుంచి 2023 వరకూ పదేపదే చర్చించిన నీరు నిలిచిపోవడమన్న సంగతి మీడియాలో వచ్చినప్పటికీ స్పందించనందుకు వారికి ఏమిటి శిక్ష? ఈ మరణానంతరం మీడియాలో వెల్లువెత్తిన విమర్శల వల్ల అథారిటీలో కొన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, యువరాజ్ మరణానికి ఎవరు మూల్యం చెల్లిస్తారు?

### ఆగ్రహం సన్నగిల్లినప్పుడు

ప్రజాగ్రహం సన్నగిల్లిన తర్వాత నిందితుడు



బెయిల్ తెచ్చుకొంటాడు, న్యాయప్రక్రియ అలా సాగుతూనే ఉంది, ఇక జవాబు దారీతనం అనేది కింద కప్పెట్టేస్తారు. బిల్డర్లను భారతీయ న్యాయసంహిత (బిఎన్ఎస్)లోని నేర నిబంధనల కింద బుక్ చేసినప్పటికీ, మహా అయితే స్వల్పకాలిక జైలు శిక్ష, జరిమానా మాత్రమే విధిస్తారు. ఇక, అధికారులకు పురావాసం కల్పిస్తారు. మెహతా మరణానికి ఎవరూ పూర్తిగా మూల్యం చెల్లించరు. ఒక్క బాధిత కుటుంబం మినహా.

### నిందకు అతీతమైన పౌర సంస్థలు

ప్రజల పట్ల పౌర అధికారులకు బాధ్యత ఉంటుందన్న విషయాన్ని అరుదుగా పరిగణలోకి తీసుకుంటారు. మహా అయితే, కోర్టులు తప్పు చేసిన ఏజెన్సీ పై చిన్న జరిమానా విధించి, దిగువ స్థాయి అధికారులను మారుస్తుంది. 2024లో ముగ్గురు విద్యార్థులు ఒక ఢిల్లీ కోచింగ్ సంస్థ బేస్‌మెంట్‌లో మునిగిపోయినప్పుడు, ఆ ఆవరణకు సంబంధించిన యజమానులను అరెస్టు చేశారు. కానీ, మురుగుకాలువలు వెల్లువెత్తి, వరద పరిస్థితికి దారి తీసిన విషయం పెద్దగా ఎవరూ గుర్తించలేదు. ప్రభుత్వ సంస్థలు ఏ తప్పూ చేయలేవు అన్నట్టుగా ఉంటుంది వారి వ్యవహారం. ఒకవేళ వారిని బాధ్యులను చేసినా ఒక మొట్టికాయ వేసి వదిలేస్తారు.

### ఇండోర్ జలకాలుష్యం కేసు

దాదాపు 15మంది మరణానికి, 200మంది ఆసుపత్రి పాలు కావడానికి కారణమైన ఇండోర్ జలకాలుష్యం కేసులో ప్రైవేటు సంస్థల జోక్యం లేదు. ఆ ప్రాంత నివాసితులు పదే పదే కలుషిత నీటి గురించి ఫిర్యాదు చేసినా, మునిసిపల్ సంస్థ ప్రవర్తన అన్యాయంగా తోస్తుంది. ప్రజలు మరణించడం మొదలు పెట్టిన తర్వాత మాత్రమే పౌర సంస్థ స్పందించి, నీటి సరఫరా నిలిపి వేసి, నీటి సరఫరా వ్యవస్థను శుభ్రం చేయడం ప్రారంభించింది. బాధితుల తరుపున మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైనప్పుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచినీరు కలుషితం అయిందని అంగీకరించారు. సహజంగానే ఆ ఐఎఎస్ అధికారిని బదిలీ చేయగా, దిగువ స్థాయి అధికారులను సస్పెండ్ చేయడం, ఉద్యోగం లోంచి తొలగించడం చేశారు. ఇండోర్‌లో జరిగింది అదే. ఈ దుర్ఘటనకు బాధ్యులైన పౌర అధికారులపై సెక్షన్ 304 ఎ కింద నేరపూరిత నిర్లక్ష్యం కేసు నమోదు చేయాలా వద్దే అనేది న్యాయస్థానాలు నిర్ణయిస్తాయి. తన బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం, మునిసిపల్ కమిషనర్‌ను బయటకు పంపి, అతడి దిగువ ఉన్న ఉద్యోగులు ఇద్దరిని సస్పెండ్ చేసి, ఒక సబ్ ఇంజినీర్‌ను డిస్మిస్ చేసింది. ఆగ్రహంతో ఉన్న పిటిషనర్ల తరఫున న్యాయవాది ,మున్సిపల్ కమిషనర్‌ను మధ్య ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేయడం ద్వారా వాస్తవానికి అతనికి బహుమతి ఇచ్చారంటూ హైకోర్టుకు తెలియచేశారు. అయితే, అక్కడితో విషయం ఆగిపోకూడదు కదా?

### నామమాత్రపు నష్టపరిహారం

బాధిత కుటుంబాలకు రూ. 2 లక్షల చెల్లిస్తామంటూ ప్రకటించి బాధితుల పట్ల తమ బాధ్యతను మధ్య ప్రదేశ్ ప్రభుత్వం తీర్చుకుంది. కాంగ్రెస్ పార్టీ మరొక లక్షను జత చేసి, బాధితులు ఒక్కొక్కరికీ కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. బాధితులకు నష్టపరిహారం ఇచ్చేటప్పుడు తర్వాత కోర్టులు దానిని పెంచుతాయే మోననే భావనతో ప్రభుత్వాలు కావాలనే తక్కువ మొత్తాలను నిర్ణయిస్తాయి.

### టోర్ట్స్ చట్టం ఎందుకు అవసరం?

తప్పు చేసిన సంస్థ లేదా వ్యక్తి బాధ్యతను, జరిగిన నష్టపు పరిమాణాన్ని, చెల్లించాల్సిన పరిహారం మొత్తాన్ని నిర్ణయించే బాధ్యత న్యాయవ్యవస్థపై ఉంది. న్యాయమూర్తులు బాధ కలిగించే స్థాయిలో నష్టపరిహారాన్ని విధించినప్పుడే, తప్పు చేసే సంస్థలు లేదా వ్యక్తుల ప్రవర్తనలో మార్పు వస్తుంది. పరిహారం విషయంలో 'పెద్ద సంస్థల సామర్థ్యం' అనే సిద్ధాంతం ప్రకారం, సంస్థ ఎంత పెద్దదైతే, చెల్లించాల్సిన పరిహారం కూడా అంత ఎక్కువగా ఉండాలి. ఒక మునిసిపల్ సంస్థపై విధించే రూ. 30 లక్షల జరిమానా అధికారుల దుష్ప్రవర్తనను నిరోధించదు, కానీ ఆ మొత్తాన్ని వంద రెట్లు పెంచితే అది ఖచ్చితంగా నిరోధకంగా పని చేస్తుంది. టోర్ట్స్ చట్టం అమలు చేయడం వల్ల వ్యక్తిగత పౌరుల ప్రజా ప్రవర్తన కూడా మెరుగుపడుతుంది. తోటి పౌరుడిని వేధించడం నేరం, కానీ బాధితులు నష్ట పరిహారం పొందే హక్కు కలిగి ఉండాలి. అదేవిధంగా, పర్యావరణ విష కాలుష్యాల కారణంగా పౌరులు అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భాల్లో టాక్సిక్ టోర్ట్స్ అమలు చేయడం వల్ల గాలి, నీరు, శబ్ద కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించవచ్చు. చాలా మంది పౌరులు టార్ట్ వ్యాజ్యాల గురించి తెలియదు, అందుకే నిశ్శబ్దంగా బాధపడతారు లేదా వీధుల్లోకి వస్తారు. పౌర తప్పులను సరిదిద్దడానికి ఒక ఆచరణీయ వ్యవస్థను రూపొందించాల్సిన సమయం ఇది. యువరాజ్ లేదా ఇండోర్ బాధితులను వారి కుటుంబాలకు తిరిగి తీసుకురావడానికి ఏదీ లేదు. కానీ బాధ్యులకు ఒక మంచి పాఠం కొంత ఓదార్పునిస్తుంది.

రవి

# మానవత్వం మతోన్మాదం

మతం ఒకప్పుడు...
చీకటి గుహల్లో
మనిషికి వెలుగునిచ్చిన దీపం.

చేతులు జోడించినప్పుడు
హృదయాలు దగ్గరైన ప్రార్థనల భాష.

మానవత్వం అది మతానికి మూలం,
దైవాన్ని చేర్చే దారి.

ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టినప్పుడు
ఏ గ్రంథం పేరూ అడగలేదు,
ఏ దేవుడి గుర్తింపూ చూడలేదు,
అప్పుడు మనిషి మాత్రమే కనిపించాడు.



కానీ... ఎక్కడో
అక్షరాలు ఆయుధాలయ్యాయి,
వాక్యాలు విషమయ్యాయి.

ప్రేమ పేరుతో ద్వేషం,
రక్షణ పేరుతో రక్తం పొంగిపొర్లింది.

అక్కడే పుట్టింది మతోన్మాదం,
దేవుణ్ని ముందుపెట్టుకుని
మనిషిని చంపే పాపం.

మానవత్వం మాత్రం
మధ్యలో నిలబడి
రక్తంతో తడిచిన చేతులను
కడుక్కోమని వేడుకుంది.

మతం మానవత్వాన్ని మరిచిన రోజు
అది మతం కాదు,
దాని పేరు మతోన్మాదం.

మానవత్వం ఉన్నచోట
మతోన్మాదానికి చోటులేదు.
మతోన్మాదం ఉన్నచోట
దేవుని పేరు ఉన్మాద నినాదమౌతుంది.

అందుకే,
మతాన్ని కాదు,
మనిషిని
కాపాడాలి,
మనిషిలోని మాన
వత్వాన్ని వెలికి
తీయాలి.!



యండి. ఉస్మాన్ ఖాన్

# తెలంగాణ సింహం జాదవ్

కేశవరావు జాదవ్ (జనవరి 27, 1933 - జూన్ 16, 2018) తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర తొలి ప్రతిపాద కులలో ఒకరైన ప్రముఖ సీనియర్ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కేశవ రావు జాదవ్. తెలంగాణ సాయుధ పోరాటం, ముల్కీ ఉద్యమం, జై తెలంగాణ పోరాటంతో పాటు తెలంగాణ తొలి, మలి దశ ఉద్య మాలలో చురుగ్గా పాల్గొన్న నిఖార్సయిన నాయకుడు. తొలి తరం తెలంగాణ ఉద్యమ కారునిగా, అణగారిన వర్గాల పక్షపాతిగా, పౌరహక్కుల సంఘం నేతగా గుర్తింపు పొందాడు. పత్రికా రచయితగా, సంపాదకునిగా, చరిత్రకారుని గా, కవిగా, హక్కుల ఉద్యమకారునిగా, తెలంగాణ ఉద్యమకారునిగా, 'లోహియా విచార్ మంచ్' స్థాపకు నిగా, 'సంపూర్ణ తెలంగాణ ప్రజాసమితి' స్థాపకునిగా, సోషలిస్టు ఉద్యమ నాయకునిగా ఆయన కృషి, పట్టుదల, అకుంఠిత కార్య దీక్ష, రాజీలేని పోరాట పటిమ మరవ లేనివి. కేశవరావు జాదవ్ 1933, జనవరి 27న శంకర్‌రావు, అమృత దంపతులకు హైదరాబాదు పాత బస్తీ లోని హుస్సేనీ ఆలంలో జన్మించాడు. ఎమర్జెన్సీలో హైదరాబాద్‌లో మొట్ట మొదటి అరెస్టు జాదవ్‌దే కావడం గమనార్హం. 1952 నాన్ ముల్కీ గో బ్యాక్ ఉద్యమాన్ని నిర్వహించిన వారిలో ప్రముఖుడైన కేశవరావు 1975 ఎమర్జెన్సీ సమయంలో 18 నెలలపాటు జైలు జీవితాన్ని అనుభవించాడు. తెలంగాణ పోరాటంలో 1960, 70 దశకా ల్లో విశేషమైన పాత్ర పోషించిన ఆయన, తెలంగాణ ప్రజలకు జరిగి న అన్యాయాన్ని ఎత్తి చూపుతూ, ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను సంఘటితం చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ స్థాపించాడు. ఒలింపస్' అనే పత్రికను తెలంగాణ ఉద్యమానికి, విద్యార్థుల కార్యక్రమాలకు బాసటగా నిలుస్తూ వెలువరించాడు. 1969 ఉద్యమంలో క్రియా శీలకంగా పని చేశాడు. 1952 ముల్కీ ఉద్యమం నుంచి పోరాటం మొదలై, ఉపాధ్యాయ ఉద్యమా లలో భాగస్వామి అయినాడు.

2006లో తెలంగాణ జన ఐక్య కార్యాచరణ సమితి, 2008లో తెలంగాణ జన పరిషత్‌లో కీలక పాత్ర పోషించాడు. టు వర్డ్స్ మ్యాన్ కైండ్ (ఇంగ్లీషు), యువ పోరాటం (హిందీ) పత్రికలను నడి పాడు. భాషా సమస్య, మార్క్స్- గాంధీ- సోషలిజం (ఇంగ్లిష్), లోహి యా ఇన్ పార్లమెంట్ పుస్తకాలను వెలువరిం చాడు. నక్సల్స్ కు, ప్రభుత్వానికి మధ్య జరిగిన చర్చలలో కీలక భూమిక పోషించాడు. అట్ట డుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పీపుల్స్ యూనియన్ ఆఫ్ సివిల్ లిబర్టీస్‌కు కేశవరావు నాయ కత్వం వహించాడు. తెలంగాణ మలి దశ ఉద్యమం లోనూ జేఏసీ ద్వారా జయశంకర్, కోదండ రామ్‌తో కలిసి కేశవరావు జాదవ్ పని చేశాడు. ఆయన పౌరహక్కుల సంఘం అధ్యక్షునిగా, తెలంగాణ జన పరిషత్ కన్వీనర్‌గా బాధ్యత లు నిర్వర్తించాడు. సోషలిస్టు నాయకుడు లోహియా అనుచరు డిగా జాదవ్‌కు గుర్తింపు ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీషు విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన కేశవరావు జాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశాడు. తెలంగాణ ప్రజలకు జరిగిన సవతి తల్లి ప్రేమను ఎదిరించాడు. నిరసించాడు. ఒకనాడు నైజాం ఏలుబడిలో ప్రాంతీయులకు ఇంగ్లీష్ భాష రాదని ఇక్కడ ఉద్యోగాలు చేయడానికి మద్రాసీ, బెంగాలీ, ఉత్తర భారతీయులను వేల సంఖ్యలో తీసుకువచ్చి ఉద్యోగాలు ఇవ్వడం, ఈ తతంగం ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక కూడా కొనసాగిన నేప థ్యంలో... కేశవ రావు తన నిరసన గళాన్ని ఎత్తి వినిపించాడు. "మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు తెలుగు అర్థమవు తుందని, తెలుగు రాయ గలరనీ, చదవ గలరనీ, అట్లాంట ప్పుడు అడ్మినిస్ట్రేషన్ ఇంగ్లీష్‌లో ఎందుకు సాగాలనీ? అంతా ఇంగ్లిష్ లోనే సాగాలి అనుకున్నప్పుడు భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటు ఉద్దేశం, లక్ష్యం ఏమిటని ప్రశ్నించాడు. రమీజాబీ ఉదంతానికి నిరసన గా ఉద్యమాలు నిర్వహించాడు. 1968 నుంచి చనిపోయే నాటి వరకూ తెలంగాణ ఉద్యమంతో మమేకమయినాడు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా జరగాల్సిన పనుల గురించి గొంతు వినిపిస్తూనే ఉన్నాడు. చెన్నారెడ్డి లాంటి నాయకులతో విభేదించాడు. చెన్నారెడ్డికి పోటీగా 'సంపూర్ణ తెలంగాణ ప్రజా సమితి' అనే పార్టీని స్థాపించిన వారిలో జాదవ్ కూడా ఒకరు. తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా, పీయూసీఎల్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా, పౌర హక్కుల సంఘం అధ్యక్షునిగా, తెలంగాణ జనపరిషత్ కన్వీనర్‌గా, సోషలిస్టు నాయకుడు లోహియా అనుచరుడిగా గుర్తింపు పొందాడు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కేశవరావు 2018, జూన్ 16న మరణించాడు.





సంగనబట్ల
9440595494



# జాతీయం-అంతర్జాతీయం



## ప్రపంచ దేశాల అధినేతల శుభాకాంక్షలు

### భారత్‌కు మేక్రాన్, ట్రంప్, జిన్‌పింగ్ అభినందనలు



**ఢిల్లీ, జనవరి 26 (వుదయం ప్రతినిధి) :**

77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న భారత్‌కు అమెరికా, చైనా, ఫ్రాన్స్, రష్యా సహా పలు దేశాలు శుభాకాంక్షలు చెప్పాయి. ఈ సందర్భంగా భారత్, చైనాలు మంచి పొరుగు దేశాలు, మిత్రులు, భాగస్వాములని ఆ దేశాధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అభివర్ణించారు. "డ్రాగన్, ఏనుగు కలిసి నృత్యం చేయడం" ఇరుదేశాలకు మేలైన మార్గమని ఆయన అన్నారు.

భారత్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు శుభాకాంక్షలు తెలుపుతూ, భారత్‌చైనా సంబంధాలు నిరంతరం మరింతగా మెరుగుపడుతున్నాయని జిన్‌పింగ్ అన్నారు. ఇది ఇరుదేశాల ప్రజల ప్రాథమిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండటమే కాకుండా, ప్రపంచ శాంతి, శ్రేయస్సును పెంపొందించడంలో గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఒకరి విజయానికి మరొకరు సహకరించుకునే ఇరుగుపొరుగువారిగా, మిత్రులుగా ఉండడమే భారత్, చైనాలకు మంచిదని జిన్‌పింగ్ నొక్కి చెప్పినట్లు చైనా ప్రభుత్వ మీడియా జిన్హువా తెలిపింది. భారత్ చైనాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడం, పరస్పర సహకారాన్ని విస్తరించడం, సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా భారత్‌చైనా సంబంధాలు ఆరోగ్యకరమైన, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించాలని ఆయన ఆకాంక్షించారు. మరోవైపు చైనా ప్రీమియర్ లీ కియాంగ్ కూడా భారత ప్రధాని నరేంద్ర మోదీకి అభినందన సందేశాన్ని పంపించారు.

2020లో తూర్పు లద్దాఖ్ సరిహద్దు ఉద్రిక్తతల తర్వాత ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే తరువాత ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగిన రెండు శిఖరాగ్ర సమావేశాల అనంతరం ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడడం ప్రారంభించాయి. వీరిద్దరూ మొదటిగా 2024 కజాన్‌లో సమావేశం కాగా, గతేడాది ఆగస్టులో టియాంజిన్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మరోసారి భేటీ అయ్యారు. ప్రస్తుతం తూర్పు లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ వద్ద సైనిక ప్రతిష్టంభన ముగిసింది. జులైలో భారత్, చైనీయులకు పర్యాటక వీసాల మంజూరును పునరుద్ధరించింది. 2020 మేలో సరిహద్దు గొడవలు ప్రారంభమైనప్పటి నుంచి ఈ వీసాల జారీని నిలిపివేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కైలాస మానస సరోవర యాత్ర పునరుద్ధరణ, ప్రత్యక్ష విమాన సర్వీసులు, దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాలు కూడా జరగడంతో ఇరుదేశాల మధ్య ప్రస్తుతం పరిస్థితులు సాధారణ స్థితిలో ఉండడం గమనార్హం.

**భారత్-అమెరికా మధ్య చారిత్రక బంధం!**

మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎక్స్ వేదికగా భారత్‌కు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. "అమెరికా ప్రజల తరఫున 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న భారత్‌కు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రపంచంలోని అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా భారత్, అమెరికా చారిత్రక బంధాన్ని పంచుకుంటున్నాయి" అని ట్రంప్ అన్నారు.

**మాక్రాన్ శుభాకాంక్షలు**

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, తాను 2024 గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా వచ్చినప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రధాని మోదీతో తాను దిగిన సెల్ఫీని పోస్టు చేస్తూ, భారత్‌కు హృదయపూర్వకంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**భారత్‌తో ప్రత్యేకమైన బంధం**

భారత ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు చెప్పిన రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్, భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నట్లు తెలిపారు. భారత్ అంతర్జాతీయ అజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.

ఏటా జనవరి 26న జరుపుకునే భారత గణతంత్ర దినోత్సవం, 1950లో భారతదేశం తన రాజ్యాంగాన్ని ఆమోదించి, అధికారికంగా సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిన రోజును సూచిస్తుంది.

## హసీనా ప్రసంగం పై బాంగ్లా అభ్యంతరాలు

**వుదయం, జనవరి 26 :**

పదవీచ్యుతురాలైన బాంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్ నుంచి చేసిన ఉద్వేగభరితమైన తొలి ప్రసంగంతో దేశంలో రాజకీయ అస్థిరత నెలకొంటుందనే భయాలను బాంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం వ్యక్తం చేసింది. బాంగ్లాదేశ్‌లో ఫిబ్రవరి 12న సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో హసీనా చేసిన ప్రసంగం తమకు చేటు తేగలదని తాత్కాలిక ప్రభుత్వం ఆందోళన చెందుతున్నట్టుంది. ఈ రకంగా ఢిల్లీలో కూర్చుని హసీనాను ప్రసంగించనివ్వడం, భారత్ బాంగ్లాదేశ్ భవిష్యత్ సంబంధాలపై తీవ్రప్రభావాన్ని చూపగలదని, ప్రమాదకరమైన ఉదాహరణను సెట్ చేస్తుందని తాత్కాలిక ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

భారత్ నుంచి షేక్ హసీనా గత శుక్రవారం చేసిన ప్రసంగంలో, మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడమని పౌరులకు సలహా ఇచ్చారు. ఆయన నిజాయితీతో కూడిన స్వేచ్ఛాయుత ఎన్నికలను జరుపలేని అసమర్థుడని ఆమె అన్నారు. యూనుస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం హింసను, వేదనను, మైనారిటీలపై దాడులను, మహిళలపై అత్యాచారాలను అనుమతిస్తోందంటూ ఆమె గంభీరమైన ఆరోపణలు చేశారు.



పదవీచ్యుతురాలైన ప్రధానమంత్రి షేక్ హసీనాను భారత్ నుంచి ఉపన్యసించేందుకు అనుమతించడం అన్నది తమ దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు రాజకీయ స్థిరత్వాన్ని దెబ్బతీయగలదని బాంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

ప్రభుత్వ సంస్థ బాంగ్లాదేశ్ సంఘ్‌బాద్ సంస్థ (బిఎస్ఎస్) వార్తా ఏజెన్సీ ప్రచురించిన ప్రకటన ప్రకారం, న్యూఢిల్లీలో జరిగిన ఒక ప్రజా కార్యక్రమంలో ప్రసంగించేందుకు, తాత్కాలిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయ వ్యాఖ్యలను చేసేందుకు అనుమతించడం తమకు ఆశ్చర్యాన్ని, దిగ్భ్రమను కలిగించిందని బాంగ్లాదేశీ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## అక్రమ వలసలు .. రోజుకు 65 మంది భారతీయులు అరెస్ట్

**ఢిల్లీ, జనవరి 26 (వుదయం ప్రతినిధి) :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆ దేశ సరిహద్దుల వద్ద రోజుకు 65 మంది భారతీయులు అరెస్టు అవుతున్నట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం వెల్లడించింది. 2025 జనవరి డిసెంబర్ మధ్యలో 23,830 మంది భారతీయులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపింది. 2024లో ఈ సంఖ్య 85,119గా ఉంది. గతేడాది అదుపులోకి తీసుకున్న వారి సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ.. ఇలా పట్టుబడుతున్న అక్రమ వలసదారుల్లో అత్యధికులు భారతీయులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

ఉద్యోగాలు, మెరుగైన వేతనం కోసమే భారత్‌తో సహా పలు దేశాలకు చెందినవారు అమెరికా (USA)లోకి అక్రమంగా వచ్చేందుకు యత్నిస్తున్నారు. అయితే వారిలో ఒక్కోసారి ఎలాంటి తోడు లేని పిల్లలు కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తుందని యూఎస్ అధికారులు తెలిపారు. సరిహద్దు వద్ద నిబంధనలను కఠినంగా అమలు చేస్తుండటంతో సరిహద్దులు దాటుతున్న వారి సంఖ్య తగ్గినప్పటికీ.. పూర్తిస్థాయిలో మాత్రం ఆగిపోలేదు. ఇదిలా ఉంటే.. అక్రమంగా అమెరికా వెళ్లడానికి మెక్సికో ఒక మార్గంగా ఉంది. అయితే 2025 నుంచి పలువురు మెక్సికో కాకుండా కెనడాను ఎంచుకుంటున్నారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. ''దుబాయ్, ఇస్తాంబుల్ నుంచి మెక్సికో, కెనడా మీదుగా యూఎస్‌లోకి వెళ్లేందుకు యత్నిస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ మార్గాల్లో ఆటంకం ఏర్పడుతుండటంతో.. అత్యంత ప్రమాదకరమైన కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు'' అని వెల్లడించాయి.

## రాహుల్ సీటింగ్‌పై మళ్లీ లొల్లి



**వుదయం, జనవరి 26 :**

లోక్‌సభ, రాజ్యసభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులైన రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే సోమవారం కర్తవ్యపథ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. అయితే, వారికి మూడవ వరుసలో చోటు కల్పించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. వారికి మూడవ వరుసలో చోటు కల్పించడం అన్నది ప్రొటోకాల్ ఉల్లంఘన అంటూ, తమ వాదనను సమర్థించుకునేందుకు 2014 నాటి ఫోటోను వెతికి ప్రదర్శిస్తున్నారు. దేశంలోని ప్రతిపక్ష నాయకుడి పట్ల ఇలాంటి ప్రవర్తన ఏమైనా మర్యాద, సంప్రదాయం, ప్రొటోకాల్ ప్రమాణాలకు అనుగుణంగా ఉందా? ఇది కేవలం ఆత్మన్యూనతా భావంతో బాధపడుతున్న ఒక ప్రభుత్వ నిరాశను మాత్రమే వెల్లడిస్తోంది అంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలా ఎక్స్‌పై తన పోస్టులో విమర్శల వర్షం కురిపించారు.

రాహుల్ గాంధీని అవమానించేందుకు బీజేపీ ఈ పనిని ఉద్దేశపూర్వకంగా చేసిందని కాంగ్రెస్ ఎంపీ మణికం టాగోర్ ఆరోపించారు. 2014 వేడుకలకు సంబంధించిన ఫోటోను పంచుకుంటూ అద్వానీ కూర్చున్న స్థానాన్ని చూపుతూ, చూడండి అప్పుడు ఎల్‌కె అద్వానీజీ ఎక్కడ కూర్చున్నారో. ఇప్పుడు ఎందుకు ప్రోటోకాల్‌ను గందరగోళం చేస్తున్నారు? ఖర్గేజీని, రాహుల్‌జీని అవమానించాలని మోడీ, షాలు అనుకుంటున్నారనా? అంటూ ప్రశ్నించారు. కాగా, 2014లో ఎల్‌కె అద్వానీ రాజ్యసభ లేదా లోక్‌సభలో నాయకుడు కాదు. అయితే, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు అరుణ్‌జైట్లీ ముందు వరుసలో కూర్చోగా, లోక్‌సభలో నాయకురాలిగా సుష్మాస్వరాజ్ వ్యవహరించారు.

**ప్రోటోకాల్ ఏమిటి?**

ఈ ఆరోపణలకు కేంద్రం అధికారికంగా స్పందించవలసి ఉండగా, దేశానికి సంబంధించిన వేడుకలలో కేటాయింపు అనేది రాష్ట్రపతి సెక్రటేరియేట్ జారీ చేసిన ఉత్తర్వులను బట్టి ఉంటుంది. అధ్యక్షుడు, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్లు, మాజీ రాష్ట్రపతులు, ఉప ప్రధానమంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ స్పీకర్, క్యాబినెట్ మంత్రులు, ముఖ్యమంత్రులు, మాజీ ప్రధానమంత్రుల తర్వాత, ప్రతిపక్ష నాయకులు అధికార ప్రాధాన్యతా క్రమంలో 7వ స్థానంలో ఉంటారు.

ఈ కార్యక్రమాన్ని రాజకీయం చేస్తున్నందుకు బీజేపీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించింది. రాహుల్ గాంధీ మూడో వరుసలో కూర్చోవడం గురించి ఆందోళన చెందడం లేదు; కర్తవ్యపథ్‌లో దేశం బ్రహ్మోస్ క్షిపణులను సత్కరిస్తున్న సమయంలో ఫోన్‌లో చూస్తూ పట్టుబడటం నుంచి దృష్టి మళ్లించడానికి అతను ప్రయత్నిస్తున్నాడు, అని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ భండారి ఎక్స్ లో పోస్ట్ చేశారు. తాజా వివాదం గత గణతంత్ర దినోత్సవ జ్ఞాపకాలను కూడా తిరిగి తీసుకువచ్చింది, ఆ సమయంలో ఈ కార్యక్రమానికి హాజరు కానందుకు ఖర్గే, గాంధీలను బీజేపీ తీవ్రంగా విమర్శించింది. స్పష్టంగా చెప్పాలంటే, రాజ్యాంగానికి స్వయం ప్రకటిత సంరక్షకులైన రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి గైర్హాజరయ్యారు అంటూ బీజేపీ నాయకుడు అమిత్ మాలవ్య ఎక్స్ పై పోస్టు చేశారు.

ఈ సంవత్సరం 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌ను యూరోపియన్ యూనియన్ అగ్రశ్రేణి నాయకులైన ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరై వీక్షించారు. వారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, విదేశీ దౌత్యవేత్తలతో కలిసి సైనిక కవాతును, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇద్దరు అగ్రశ్రేణి యూరోపియన్ యూనియన్ నాయకులు ముఖ్య అతిథులుగా కలిసి హాజరవడం ఇదే తొలిసారి.

## రిపబ్లిక్ డేలో 'సిందూర్' స్పెషల్




**ఢిల్లీ, జనవరి 26 (వుదయం ప్రతినిధి) :**

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలు మన సైనిక బలగాల సత్తాను చాటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన ఈ వేడుకల పరేడ్‌లో 'ఆపరేషన్ సిందూర్'లో వాడిన పలు స్వదేశీ ఆయుధ వ్యవస్థల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారి 'బ్యాటిల్ అరే ఫార్మాట్'లో మన సైన్యం ఈ కవాతులో పాల్గొంది. అంటే యుద్ధ క్షేత్రంలో పాల్గొంటున్నట్లుగా మన ఆయుధాలు, నిఘా వ్యవస్థలు, బలగాలను ఈ పరేడ్‌లో ప్రదర్శించారు.

'ఆపరేషన్ సిందూర్' థీమ్‌తో రూపొందించిన భారత సైన్యం శకటం మరింత ఆకట్టుకుంది. త్రివిధ దళాల సమన్వయం ఎంత శక్తిమంతంగా ఉంటుందో చాటిచెప్పేలా దీన్ని రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ ఆయుధ వ్యవస్థలు, 300 కి.మీ. దూరం వరకు లక్ష్యాలను ఛేదించగలిగే 'సూర్యాస్త్ర' రాకెట్ లాంఛర్ వ్యవస్థ, యుద్ధట్యాంకు అర్జున్ వంటివి ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్, శక్తిబన్ రెజిమెంట్, రెండు మూపురాల ఒంటెలు, జన్‌స్కార్ గుర్రాలు వంటివి తొలిసారిగా కవాతులో పాల్గొన్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం కనువిందు చేసింది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్లు, నాగ్ క్షిపణి వ్యవస్థలు, ధనుష్ తుపాకులు, డ్రోన్లను ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో వినియోగించిన ఎస్400 క్షిపణి వ్యవస్థ ఆకట్టుకుంది. మరోవైపు, గగనతలంలో యుద్ధ విమానాలు వివిధ ఆకృతుల్ని ఏర్పరిచాయి. ధ్రువ్ చాపర్ 'సిందూర్' జెండాతో కనిపించింది.

## డ్యూటీఫ్రీ సౌకర్యం తొలగించాలి

### బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ

**ఢిల్లీ, జనవరి 26 (వుదయం ప్రతినిధి) :**

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్‌బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి. ఇప్పటివరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో ఉన్న డ్యూటీఫ్రీ సౌకర్యం తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది. జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉప సంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్ యూనిట్లలో కార్యకలాపాలు నిలిపేస్తామని దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ వస్త్ర పరిశ్రమలో 12వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన అమ్ముడుపోని నిల్వలు మిగిలిపోయాయని తెలిపారు. 50కి పైగా వస్త్ర పరిశ్రమలు మూసేయడం వల్ల వేలాది మంది కార్మికులు నిరుద్యోగులుగా మారారన్నారు. మరోవైపు బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ వర్గాల డిమాండ్‌ను అక్కడి వస్త్ర ఎగుమతిదారుల సంఘం వ్యతిరేకిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకున్న నూలుతో పోలిస్తే స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న నూలు ఖరీదైనదని వస్త్ర ఎగుమతిదారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ దుస్తుల బ్రాండ్లు, మెరుగైన నాణ్యత విషయాల్లో ప్రపంచ దేశాలు భారత్‌లో ఉత్పత్తి అయ్యే నూలుకు ప్రాముఖ్యత ఇస్తాయన్నారు. ఇప్పుడు భారత్‌కు ఉన్న డ్యూటీఫ్రీ సదుపాయాన్ని నిలిపివేస్తే అక్కడి నుంచి ఎగుమతులు తగ్గుతాయన్నారు. దీనివల్ల ప్రపంచ దుస్తుల మార్కెట్‌లో పోటీని బంగ్లాదేశ్ ఎదుర్కోలేదన్నారు.



## చైనా అణు రహస్యాలు లీక్.. టాప్ జనరల్‌పై దర్యాప్తు

**ఢిల్లీ, జనవరి 26 (వుదయం ఎంఎంఎస్) :**

చైనాలో అత్యంత శక్తిమంతమైన సైనికాధికారి ఒకరు వివాదంలో ఇరుక్కున్నారు. అవినీతితో పాటు కీలకమైన అణ్వాయుధాల రహస్యాలను అగ్రరాజ్యానికి లీక్ చేశారన్న ఆరోపణలు రావడంతో ఆయనపై దర్యాప్తు మొదలైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ వార్త చైనా మిలిటరీలో తీవ్ర చర్చనీయాంశమైంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కు సన్నిహితుడైన జనరల్ జాంగ్ యూక్సియా.. ప్రస్తుతం ఆ దేశ సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలో అత్యున్నత స్థాయి అధికారి ఈయనే. ఇటీవల జాంగ్‌పై అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ సంచలనాత్మక కథనం ప్రచురించింది. చైనా అణ్వాయుధ ప్రోగ్రామ్‌కు సంబంధించిన కీలక సాంకేతిక డేటాను జాంగ్ అమెరికాకు లీక్ చేశారన్నది దాని సారాంశం. చైనీస్ మిలిటరీలోని ఉన్నతస్థాయి వర్గాలను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ఆ కథనం రాసింది. అంతేకాదు.. ప్రమోషన్ల విషయంలో జాంగ్ యూక్సియా పెద్దఎత్తున లంచాలు తీసుకున్నాడని, కిందిస్థాయి ఉద్యోగులపై వేధింపులు, ఆయుధ పరికరాల కొనుగోళ్లలో అవినీతికి పాల్పడ్డాడని ఆయనపై ఆరోపణలు వచ్చినట్లు ఆ కథనం తెలిపింది. దీంతో చైనా రక్షణ మంత్రిత్వశాఖ ఆయనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు పేర్కొంది. అవినీతి నిర్మూలనకు చైనా కమ్యూనిస్ట్ పార్టీ చేపట్టిన కఠిన చర్యల్లో భాగంగానే జాంగ్‌పై దర్యాప్తు జరుగుతోందని వాషింగ్టన్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి చెప్పినట్లు ఆ కథనం తెలిపింది. అయితే, దీనిపై చైనా నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటనేదీ రాలేదు. ఇదిలాఉండగా.. ఈ కథనం తర్వాత సామాజిక మాధ్యమాల్లో జాంగ్‌పై మరిన్ని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా సైనిక తిరుగుబాటుకు ప్రయత్నం జరిగిందనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలోనే జాంగ్‌తో పాటు మరికొంతమంది సీనియర్ జనరల్స్‌ను నిర్బంధించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, వీటిని చైనా అధికారులు గానీ.. పశ్చిమదేశాల నిఘా సంస్థలు గానీ ధ్రువీకరించలేదు.






# రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు



**ఖానాపురం, వుదయం :**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని 21 గ్రామపంచాయతీల పరిధిలోని మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నంగునూరి రమేష్, ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో వనపర్తి అద్వైత, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సిహెచ్ రఘుపతి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఎం చరణ్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి జ్యోతి, పశువైద్యశాలలో పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో భోగ శ్రీనివాస్, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి సట్ల సుప్రజా, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ప్రత్యూష, 21 గ్రామపంచాయతీల కార్యాలయాలలో ఆయా పంచాయతీ కార్యదర్శిలు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల లోని ఆయా ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మోడల్ స్కూల్ లోని, సైనిక్ స్కూల్లోని కస్తూరిబా గురుకుల పాఠశాలలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలోని ఆయా ప్రిన్సిపల్స్ జెండాలను ఆవిష్కరించారు. అంగన్వాడి సెంటర్ లో ఆయా టీచర్లు జండాలను ఆవిష్కరించారు. అలాగే మండల కేంద్రంలోని క్రింది బస్టాండ్ ఆవరణలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి కూడలి వద్ద నర్సంపేట ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు జెండాను ఆవిష్కరించారు. తాసిల్దారు కార్యాలయం జండా కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, డిప్యూటీ తాసిల్దార్ రాజారేణుక, ఆర్ ఐ స్వామి, ఎమ్మార్ గాయత్రి రావు, సర్పంచ్ దాసరి రమేష్, జిల్లా నాయకుడు వల్లెపు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యుడు ఎండి అజహర్, నాయకులు బోడ పూలు నాయక్, మర్రి రామస్వామి, మల్యాల పోశెట్టి, బొప్పిడి పూర్ణచందర్ రావు, వేములపల్లి సునీత, బోడ భారతి, వెంకన్న, తాహసిల్దార్ కార్యాలయం అధికారులు గ్రామ పరిపాలన అధికారులు కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా భారత రాజ్యాంగ రథయాత్ర నిర్వహణ*

**భూపాలపల్లి , వుదయం :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రథయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది .ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ... భూపాలపల్లి జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు భారత రాజ్యాంగం అమలైన రోజు అతి పవిత్రమైన రోజు పీడిత ప్రజలు శూద్రులు అతి శూద్రులు జన్మించిన రోజు 2500 సంవత్సరాల బానిస సంకెళ్లు తెంచిన రోజు ఈ రోజు భారత రాజ్యాంగం శ్వాస తీసుకుని నుండి శాసించే వరకు పుట్టిన పుట్టినుంచి చనిపోయే వరకు ప్రతి అంశము భారత రాజ్యాంగం నుంచి వచ్చినయే నేడు భారత రాజ్యాంగ సమానత్వ భావనను నాశనం చేస్తున్నారు ఈ అగ్రకులాలు ఈ రాజ్యాంగాన్ని ప్రాథమికంగా బోధించాలి రాజ్యాంగ విలువలు ప్రజలందరూ తెలియపరచాలి అప్పుడే సాంఘిక అసమానతలు రూపుమాపగలుగుతాము రాజ్యాంగంలో ఉన్న హక్కు ప్రకారం 90% ప్రజలమైన బీసీ ఎస్సీ ఎస్టీలమంతా ఏకమై ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రేణుకుట్ల కొమురయ్య, సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్, బీసీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ అమృత అశోక్, నేతకానీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గం రవి, బీసీ ఎస్సి ఎస్టీ జిల్లా కోశాధికారి, శిలపాక నాగరాజు,మండలం కో ఆర్డినేటర్ గుండ్ల ఓంకార్, బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ నాయకులు చంద్రగిరి శంకర్, బందారి దశరథం, మైస సంజీవ్, గడ్డం సుధాకర్,మున్కె లక్ష్మణ్, ఎర్రం రాజ్ కుమార్, బుర్రి కుమారస్వామి, కొడపాక సమ్మయ్య , మాట్టేవాడ కుమార్, రత్నం రమేష్, నేరెళ్ల రమేష్, వంశీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షులు గా అశోక్

**ములుగు, వుదయం:**



ములుగు జిల్లా ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "శ్రమశక్తి" అవార్డు గ్రహీత, మాజీ ఎంపీటీసీ శానబోయిన అశోక్ ముదిరాజ్ ను సామాజిక న్యాయ వేదిక ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు గా నియమించినట్లు సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ ప్రకటించారు. గతంలో అశోక్ ముదిరాజ్ సోషల్ వర్కర్ గా, కార్మిక సంఘాల నాయకునిగా, రాష్ట్ర స్థాయిలో పనిచేసిన ఉద్యమ నాయకులు రాష్ట్రంలో మంచి పరిచయాలు పేరు ప్రఖ్యాతులుగల నాయకుడు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు, ముదిరాజ్ లు రాష్ట్రంలో బిసి కులాల లో అత్యధిక జనాభా కలిగిన కులం, రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ లను రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయాలని కృత నిశ్చయంతో ఉన్నందున.. ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గా శానబోయిన అశోక్ ముదిరాజ్ ను నియమిస్తూ ఈ ఉత్తర్వులు జారీచేశారు.

ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ల రాజన్న పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయపర్తి, వుదయం:**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని 40 గ్రామపంచాయతీల పరిధిలోని మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జి కిషన్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎం రాజేందర్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ వి శ్రీనివాస్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి , పశువైద్యశాలలో పశు వైద్యాధికారి డాక్టర్ శృతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో వీరభద్రం, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్ సరిత, కస్తూరిబాయ్ పాఠశాల లో ప్రిన్సిపాల్ బుర్ర కవిత, మహనీయుల దగ్గర సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, ఇంద్ర కాంతి కార్యాలయంలో ఏపిఎం రవీందర్, అమరవీరుల స్థూపం దగ్గర బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పల్లె వినోద్, శివరాంపురం గ్రామంలో యూత్ మేకల సురేష్ , 40 గ్రామపంచాయతీల కార్యాలయాలలో ఆయా పంచాయతీ కార్యదర్శిలు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని ఆయా ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని జెండాలను ఆవిష్కరించారు.అంగన్వాడి సెంటర్ లో ఆయా టీచర్లు జండాలను ఆవిష్కరించారు.జండా కార్యక్రమంలో పాల్గొన్న వారు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ చంద్రమోహన్ , తాహసిల్దార్ కార్యాలయం అధికారులు గ్రామ పరిపాలన అధికారులు కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి – 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల శ్రీనివాస్*



**పరకాల, వుదయం:**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పరకాల మున్సిపాలిటీ పట్టణం అంబేద్కర్ సెంటర్ లో ఘనంగా జరిగాయి. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ 18వ వార్డు అధ్యక్షులు పసుల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,జెండాకు గౌరవ వందనాన్ని స్వీకరించారు.స్థానికులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.సోమవారం ఉదయం నిర్వహించిన వేడుకల్లో వివిధ పార్టీలకు అతీతంగా అంబేద్కర్ వాదులు బహుజన నాయకుల మధ్య గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం ధించుకున్నామని,స్వయం పరిపాలనపై ప్రజాస్వామ్య సార్వభౌమాధికారానికి,లౌకిక వ్యవస్థకు పునాదిగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగానే మనం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని శ్రీనివాస్ అన్నారు.అసలు రిపబ్లిక్‌డేను జనవరి 26నే ఎందుకు జరుపుకుంటామంటే.. దేశానికి 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 1950, జనవరి 26న. అందుకే ఏటా ఆ రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటాం. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. 1930, జనవరి 26న త్రివర్ణ పతాకం తొలిసారి ఎగిరింది. లాహోర్ వేదికగా 1930, జనవరి 26న జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలి సారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు.స్వతంత్ర ఉద్యమంలో మహనీయుల సేవలను, ప్రాణత్యాగాలను శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒంటెరు కుమార్, పసుల లక్ష్మణ్,గోవిందా సురేష్, గోవింద రవీందర్,
గోవింద శ్రీనివాస్, కోయిల పాణి, ఏకు సాంబయ్య, ఒంటెరు రాజేష్, ఒంటెరు రోహిత్, తదితరులు పాల్గొన్నారు

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ధర్మసాగర్ వుదయం :**

ఈరోజు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నందు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఐ. శ్రీధర్ రావు జెండా ఆవిష్కరించారు. సీఐ. శ్రీధర్ రావు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఈరోజు భారత రాజ్యాంగం,నిర్మించుకొని అమల్లోకి తీసుకొని వచ్చిన రోజు కాబట్టి త్యాగాలు , హక్కులను, ప్రజలు సుఖశాంతులతో ఉండటానికి, ప్రజల యొక్క హక్కులు కాపాడటానికి, జనవరి 26 ఎంతగానో దోహద పడిందని అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట, వుదయం:**



వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవనీ పురస్కరించుకొని వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకానికి వందనం సమర్పించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,భారత రాజ్యాంగం మన దేశానికి దిశానిర్దేశం చేసే మహాగ్రంథమని, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి విలువలు భారతదేశ బలమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని గుర్తు చేశారు.దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా యువత విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులతో పాటు విధులను కూడా ప్రతి ఒక్కరూ నిజాయితీగా నిర్వర్తించాలని సూచించారు.కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేరేలా ప్రజాప్రతినిధులుగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మహిళా మండల అధ్యక్షురాలు మారుపట్ల అరుణ సాయి కుమార్, బ్లాక్ అధ్యక్షులు అబ్బి రాజిరెడ్డి, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధికారులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సన్న వడ్లు పండించిన 39,475 రైతుల ఖాతాలో 113 కోట్ల 57 లక్షలు జమ

26 కోట్ల 31 లక్షల సబ్సిడీతో 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్ లు

సరఫరా200 కోట్ల 53 లక్షల తో 2,46,855 గృహాలకు 200 యూనిట్ల

ఉచిత విద్యుత్ సరఫరా162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు

లింక్ కేనాల్ పనులు

విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణగణతంత్ర

దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరించి

తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, వుదయం:**

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పోలీసు గౌరవం వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సన్న వడ్లు పండించిన 39 వేల 475 మంది రైతుల ఖాతాలలో 113 కోట్ల 57 లక్షల బోనస్ జమ చేశామని, 19 కోట్ల రూపాయల సబ్సిడీ మంజూరు చేసి ప్రస్తుత సంవత్సరం నూతనంగా మరో 8 వేల 636 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ క్రింద సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 55 వేల 494 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 2,16,543 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, మహాలక్ష్మి పథకం క్రింద జిల్లాలోని 2 లక్షల 43 వేల మంది లబ్దిదారులకు 9 లక్షల 30 వేల గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 500 రూపాయలకే అందజేశామని, ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 255 కోట్ల 97 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 16 వేల 523 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న ఎన్.ఎస్.పి. ఎడమ కాలువ, వైరా, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పనులు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నాయని, సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు (ప్యాకేజీ 9 & 10), కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభించామని, చింతకాని మండలంలో 2500 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం సెకండ్ ఫేజ్ లిఫ్ట్ పనులు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టినట్లు తెలిపారు.వృథాగా పోతున్న 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు జలాలను వినియోగించుకుంటూ లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, ప్రతి సంవత్సరం 120 కోట్ల విద్యుత్ భారం తగ్గించుకునేందుకు 4500 క్యూసెక్కుల సామర్థ్యంతో కూడిన మున్నేరు పాలేరు లింక్ కేనాల్ ను 162 కోట్ల 54 లక్షలతో చేపట్టామని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద జిల్లాలో 29 వేల 578 మంది రోగులు 85 కోట్ల 52 లక్షల లబ్ది పొందారని అన్నారు. జిల్లాలో 38 ఆరోగ్య ఉప కేంద్రాలు, సత్తుపల్లి లోని 100 పడకల ఆసుపత్రి, కల్లూరు లోని 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో ఆ భవనాలను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ అన్నారు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్స్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని, ఫోనెటిక్స్ ద్వారా పదాలను గుర్తించడం, వ్యాక్యాలను సొంతంగా చదవడం లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి కొనసాగుతోందని రు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. విధానం ద్వారా విద్యార్థుల సరాసరి హాజరు 85 శాతం, ఉపాధ్యాయుల హాజరు 87 శాతంఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజులపాలెం గ్రామం, కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండి గ్రామంలో మహిళా సంఘాల రా 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తి ప్రణాళికలు చేపట్టామని, జిల్లాలోని బోనకల్ మండలంలోని 22 గ్రామాలలో పూర్తి స్థాయిలో సోలార్ ద్వారా విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టామన్నారు.10 వేల 714 సంఘాలకు 1 వేయి 158 కోట్ల 74 లక్షలు బ్యాంకు లింకేజ్ రుణాలను పంపిణీ చేసామని అన్నారు ఇందిరా మహిళా డెయిరీ పైలెట్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో ఒక్కొక్కరికి 2 పాడి గేదేల చొప్పున పంపిణీ చేయుటకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని అన్నారు.

వడ్డీ లేని రుణాల పథకం క్రింద పట్టణ ప్రాంతంలోని 936 మహిళా సంఘాల సభ్యులకు 3 కోట్ల 96 లక్షల వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు.ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందించిన శిక్షణ కారణంగా జిల్లాలో ఉన్న 173 మంది నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారని అన్నారు. జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని, 29 కోట్లతో ఖమ్మం ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్థూపాల అభివృద్ధి, మధిర పెద్ద చెరువు, మామునూరు పేట చెరువు వద్ద పర్యాటక వసతుల కల్పనకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులను జిల్లా కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో పందిళ్లపల్లి పిఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్., హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకొనగా, సంభాని నగర్ జిపిఎస్., కొత్తగూడెంకు చెందిన ఎంపిపిఎస్ విద్యార్థినీ, విద్యార్థులు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న డిఆర్డిఏ, అటవీ శాఖ, ఎన్పిడిసిఎల్ ద్వార చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన శకటాలను ప్రదర్శించారు.సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రభుత్వ శాఖలు తెలంగాణ పునరుద్ధనీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్ ఇందిరా మహిళా శక్తి ఉత్పత్తులు, జిల్లా విద్యా శాఖ, గిరిజన సంక్షేమం, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, గురుకులాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎన్పిడిసిఎల్, డిఆర్డిఏ., వ్యవసాయ, ఉద్యాన వన శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ,
విద్యార్థులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*టి ఆర్ పి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు*



**భూపాలపల్లి , వుదయం :**

.జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పల్లె బోయిన అశోక్ ముదిరాజ్ హాజరయ్యారు.
ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి దేశ పౌరులకు సంపూర్ణ హక్కులు, స్వేచ్ఛలు కల్పించబడినట్లు పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు, సమాన హక్కులు వంటి అనేక ప్రజాస్వామ్య విలువలు ప్రజలకు లభించాయని తెలిపారు. ఈ రాజ్యాంగం వల్లే దేశ ప్రజలు గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు.అనంతరం టిఆర్పి పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కి మరియు రాజ్యాంగ నిర్మాణ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యాంగం అమలైన ఈ పుణ్యదినాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, భూపాలపల్లి జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముఖ్య అతిథిగా విచ్చేసిన అశోక్ ముదిరాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, సామల శ్రీలత రాజు, ఎస్‌బీఐ అనంతల సంపత్ బొట్టు, అశోక్ మడే, సంతోష్ ముక్తేశ్వర్, రొద్ద శ్రీను, జింకల శ్రీను, మామిడి శ్రీకాంత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి మీసేవాకు ఉత్తమ అవార్డు

**కోదాడ , వుదయం:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4,500 మీసేవా కేంద్రాల్లో అత్యుత్తమ సేవలు అందించిన ఆపరేటర్‌గా సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన పద్మావతి మీసేవా కేంద్రం నిర్వాహకుడు
కొదుమూరి ప్రవీణ్ ఎంపికయ్యారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ESD) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ESD స్టేట్ కమిషనర్ రవికిరణ్ చేతుల మీదుగా ప్రవీణ్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ మీసేవా ఆపరేటర్ అవార్డు అందజేశారు.ప్రజలకు తక్కువ సమయంలో పారదర్శకంగా, సమర్థవంతమైన సేవలు అందిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రవికిరణ్ మాట్లాడుతూ ఇతర మీసేవా కేంద్రాల నిర్వాహకులు ప్రవీణ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ సేవలను వేగవంతంగా ప్రజలకు అందించాలని సూచించారు.ఈ అవార్డు లభించడంపై మీసేవా ఆపరేటర్ల సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు మండవ వీరబాబు, గొట్టిపాటి శ్రీకాంత్, కుక్కడపు గురవయ్య, రాజు, యర్రబాతి ప్రసాద్, బుర్రా శంకర్, గంధం రాము తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

– శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం

**మామిల్లగూడెం వుదయం :**



శ్రీ చైతన్య స్కూల్ మామిల్లగూడెం బ్రాంచ్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, డీన్ ఉమా, ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ గీత, మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# లిల్లీ మేరీ ఉత్తమ సేవ పురస్కారం

*కోడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ ఉత్తమ సేవ పురస్కారం*

**వికారాబాద్ ,వుదయం:**



77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కోడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ గా ఆమె అందించిన సేవలకు గాను ప్రభుత్వ లిల్లీ మేరీకి ఈ పురస్కారాన్ని అందజేసింది.


హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదనాచారి, కేటీఆర్, మహమూద్ ఆలీ తదితరులు


హైదరాబాద్ నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, లక్ష్మణ్, రామచంద్రారెడ్డి, బూరనర్సయ్యగౌడ్, బండా కార్తీకరెడ్డి తదితరులు


హైదరాబాద్ గాంధీ భవన్‌లో జెండావిష్కరిస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు


గణతంత్ర దినోత్సవ వేడుకలలో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్

# ఘనతంత్ర వేడుకలు

## మురిసిన మువ్వన్నెల జెండా

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు హైదరాబాద్‌లోని ఆయా పార్టీ కార్యాలయాల్లో సోమవారం ఘనంగా జరిగాయి. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, టీజేఎస్, తెలంగాణ జాగృతి కార్యాలయాల్లో ఆయా పార్టీల అధ్యక్షులు, ముఖ్య నాయకులు జెండావిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు.


హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ టీడీపీ నాయకులు


హైదరాబాద్ తెలంగాణ జన సమితి (టీజేఎస్) పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం


హైదరాబాద్ గణతంత్ర వేడుకలలో జెండా విష్కరిస్తున్న ఏఐఎంఐఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ


హైదరాబాద్ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో జెండావిష్కరించిన అధ్యక్షురాలు కవిత


హైదరాబాద్ తార్నాకాలో గణతంత్ర వేడుకలలో డిప్యూటీ మేయర్


అసెంబ్లీలో జెండావిష్కరిస్తున్న స్పీకర్


హైదరాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో బహుమతులు ప్రదానం చేస్తున్న మేయర్


హైదరాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో..



హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న సజ్జనార్

# సంబరంగా 77వ గణతంత్ర వేడుకలు

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం హైదరాబాద్ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సమీకృత కలెక్టరేట్ కార్యాలయల సముదాయంలో కలెక్టర్ జెండావిష్కరించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. జనవరి 26న అమలులోకి వచ్చిన రాజ్యాంగం ద్వారానే స్వేచ్ఛ, సమానత్వం లభించాయని అన్నారు.


హైదరాబాద్ కలెక్టరేట్‌లో..



హైదరాబాద్ హైడ్రా కార్యాలయంలో..


హైదరాబాద్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో..


హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో..



# బాలికల పట్ల వివక్ష తగదు!

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- పోస్టర్ల, పాంప్లెట్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ, జనవరి 26 (వుదయం ) :**

బాలికల పట్ల వివక్ష తగదని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు.

జిల్లాలో బాలికల నిష్పత్తి తగ్గడానికి కారణములను విశ్లేషిస్తూ తగిన చర్యలు తీసుకోవడానికి కార్యక్రమాలు చేపడుతున్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్లను, పాంప్లెట్లను సోమవారం రోజున పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లోని హెల్త్ స్టాల్ వద్ద ఆవిష్కరించారు. గర్భిణీ స్త్రీల మొబైల్ నెంబర్ కు పుట్టబోయే బిడ్డ ఆడ అయినా మగైనా సమానంగా ఆదరించాలని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నియంత్రణ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షల కోసం ప్రోత్సహించడం, పరీక్షలు నిర్వహించడం, చట్ట వ్యతిరేకంగా అబార్షన్లు నిర్వహించడం నేరమని వారికి తెలిసేలా సందేశాన్ని పంపిస్తున్నామని అన్నారు. చట్టం నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి వారి గురించి 6300 030940 కి సమాచారం అందించాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, Pndt, MTP చట్టం గురించి, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం మరియు సాధారణ ప్రసవాల గురించిన పూర్తి సమాచారంతో కూడిన ఒక లేఖను ఆరోగ్య సిబ్బంది ద్వారా దంపతులకు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ దార కవిత, అడిషనల్ కలెక్టర్ ఎన్. రవి , డి ఆర్ డి ఓ మేన శీను,డీఎంహెచ్వో డాక్టర్ ఎ. అప్పయ్య, ఆర్డీవో రాథోడ్ రమేష్, అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ టీ.మదన్ మోహన్ రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, డెమో వి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు






- పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ, జనవరి 26 (వుదయం ) :**

77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు హనుమకొండలో సోమవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించిన ప్రగతి నివేదికపై జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధులను పూలమాలలు, శాలువాలతో జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. విధుల్లో ఉత్తమ సేవలకు గాను వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సామాజిక సేవలు అందించిన పలువురికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. డి ఆర్ డి ఏ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య, టెస్కో, హౌజింగ్, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో స్టాల్స్ ను ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత తిలకించారు. ఆయా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వస్తువులను గురించి సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోహనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో త్రివర్ణ పతాకాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆవిష్కరించారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వైవి. గణేష్, జిల్లా అధికారులు, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# చేరికలతో వేగం పెంచుతున్న కారు

- క్యాతన్ పల్లి లో గులాబీ పార్టీ రెపరెపలు....
- భారాస పార్టీలో 200 మంది చేరిక

**రామకృష్ణాపూర్ జనవరి 26 (వుదయం):**

క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్వగృహంలో సుమారు 200 మంది నేతలు భరాస పార్టీలో చేరారు.బాల్క సుమన్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని 20వ వార్డుకు చెందిన మంద వేణుగోపాల్ సుమారు 100 మంది తన అనుచరులతో భారాస పార్టీలో చేరారు. బాల్క సుమన్ వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. చెన్నూర్ నియోజకవర్గంలో క్యాతన్ పల్లి మున్సిపాలిటీ, చెన్నూర్ మున్సిపాలిటీ లలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చడం లేదని ప్రభుత్వం విఫలమయిందని ఆరోపించారు. మంత్రి వివేక్ క్యాతన్ పల్లి మున్సిపాలిటీని ఏం అభివృద్ధి చేశాడో నిరూపించాలని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో మునిసిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయని కాలనీలలో తిరుగుతూ కొబ్బరికాయలు కొట్టడమే తప్ప అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు, మాజీ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్ కె పిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రామకృష్ణాపూర్, జనవరి 26 (వుదయం ):**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల రాజీవ్ చౌక్ చౌరస్తా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఐఎన్టి యుసి కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తేజావత్ రాంబాబు, ఠాగూర్ స్టేడియం సమీపంలో గాంధీ విగ్రహం వద్ద మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, బారసా కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్, రాజీవ్ చౌక్ లో పట్టణంలోని వివిధ కుల సంఘాల గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య లు జాతీయ జెండాలు ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం కల్పించాలని ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు జనవరి 26న జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, మాజీ కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్‌కు ఉత్తమ సేవ పురస్కారం



**కోదాడ జనవరి 26(వుదయం):**

కోదాడ మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో అంకితభావంతో సేవలు అందిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్‌కు ఉత్తమ సేవ పురస్కారం లభించింది. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం, స్వచ్ఛత కార్యక్రమాల అమలు, డ్రెయినేజీ నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని అధికారులు తెలిపారు. అవార్డు అందుకున్న సురేష్ మాట్లాడుతూ సహచరుల సహకారంతోనే ఈ గౌరవం దక్కిందని, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందిస్తానని చెప్పారు.

# 77 ఏళ్ల గణతంత్రం.. ఇంకా అందని స్వతంత్ర ఫలాలు

- ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ ఆవేదన






**భూపాలపల్లి జనవరి 26 (వుదయం) :**

దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నప్పటికీ, సామాన్యుడి బతుకుల్లో మాత్రం మార్పు రావడం లేదని ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చెద్రంగిరి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరడం లేదు..ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చెద్రంగిరి శంకర్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ఏడు దశాబ్దాలు దాటుతున్నా, నేటికీ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కనీస సౌకర్యాలు అందడం లేదని ఆయన విమర్శించారు. "స్వతంత్ర ఫలాలు కేవలం కొద్దిమంది ధనవంతులకే పరిమితం అవుతున్నాయి. అట్టడుగు వర్గాల ప్రజలు, కార్మికులు ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారు" అని శంకర్ పేర్కొన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, పాలక వర్గాలు కార్మిక చట్టాలను నీరుగారుస్తున్నాయని ఆరోపించారు.

**నిరుద్యోగం:**

దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతోందని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ చదువుకున్న యువతను ,యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు.

**సంక్షేమం:**

పేదల సంక్షేమం కాగితాలకే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో బడుగు వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడటం లేదని అన్నారు.

**కార్మిక వర్గం ఏకం కావాలి...**

నిజమైన ప్రజాస్వామ్యం సిద్ధించాలంటే బడుగు, బలహీన వర్గాలు, కార్మిక లోకం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుంటూ, అందరికీ సమాన హక్కులు, అవకాశాలు లభించే వరకు విశ్రమించకూడదని చెద్రగిరి శంకర్ స్పష్టం చేశారు.

# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు

**లక్షెట్టిపేట, జనవరి 26 (వుదయం ప్రతినిధి):**

77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువుర ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తమ ఉద్యోగుల ప్రశంస పత్రాలు సోమవారం అందజేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో ఉద్యోగుల సేవలను గుర్తించి ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రశంస పత్రాలు అందించారు. వీరిలో లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ మూర్తి, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఐకేపీ సూరమళ్ళ భూమక్క,ఎపిఒ వేణుగోపాల్ తదితరులున్నారు. ప్రశంస పత్రాలు పొందిన ఉద్యోగులకు ఆయా శాఖల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**కామారెడ్డి, జనవరి 26 (వుదయం):-**

77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో స్థానిక 35వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ మునిరోద్దీన్ సోమవారం పార్టీ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వార్డు అభివృద్ధి కొరకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో 35 వ వార్డ్ బీఆర్ఎస్ అభ్యర్థి పోలీస్ కృష్ణాజీరావు, 12 వ వార్డు సీనియర్ నాయకులు కాసర్ల స్వామి, 10 వ వార్డు నాయకులు పెద్దోళ్ల శశిధర్ రావు, 34 వ వార్డు సీనియర్ నాయకులు నిట్టు నారాయణ రావు, లద్దూరి కృష్ణయాదవ్, నీలం రాజలింగం, నీలం దుర్గాప్రసాద్, ద్యావరి నరేష్, మీసాల సత్యం, ఇస్రోజీవాడి బాలకిషన్, మీసాల నవీన్, విశాల్ కుమార్, భాను ప్రకాష్, అనుదీప్, వంగ సుజిత్ కుమార్, నవీన్, కిట్టు, శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల సవరణ జీవోపై టీ యూ డబ్ల్యూ జె హర్షం





**హైదరాబాద్, జనవరి 26(వుదయం):**

డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టి యు డబ్ల్యూ జే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు. కార్డుల సంఖ్య భారీగా తగ్గనున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి 239 జీవో ప్రకారం జారీ అయిన కార్డుల సంఖ్యనే వర్తింపచేయాలని కోరారు. కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు మరోసారి మొండిచెయ్యి గతంలో రాష్ట్రస్థాయిలో కేబుల్ ఛానల్ లకు 12 కార్డులు చొప్పున ఐ అండ్ పి ఆర్ ద్వారా జారీ చేశారని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ సవరణ జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. యూనియన్ గా మా అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఈ విషయమై సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను వెంటనే కలిసి మరోమారు చర్చిస్తామని, అప్పటికీ స్పందించకపోతే ఈ రెండు అంశాలపై భవిష్యత్ కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామన్నారు.

# డీపీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి, జనవరి 26 (వుదయం):**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర జిల్లా క్యాంప్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి భావాన్ని వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# తహసీల్దార్ కు ఉత్తమ ఉద్యోగి పత్రం



**లక్షెట్టిపేట, జనవరి 26 (వుదయం ప్రతినిధి):**

మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిబద్ధలతో కృషిచేస్తున్న తహసీల్దార్ దిలీప్ కుమార్ ని ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం పురస్కారంతో గౌరవించింది. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రం అందుకున్నారు. పురస్కారం అందుకున్న అనంతరం తహసీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ...ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. వృత్తి పరమైన నైపుణ్యాన్ని అంకితభావంతో నిర్వర్తిస్తూ, ఆత్మ విశ్వాసంతో ప్రజలకు మరింతగా మెరుగైన సేవలందిస్తానని తెలిపారు.తహసీల్దార్ కు ప్రశంస పత్రం పురస్కారం రావడం పట్ల తోటి ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# అలా ఆవిష్కరించారు ఇలా తొలగించారు.?

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 26(వుదయం ):**



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను అలా ఆవిష్కరించి ఇలా తొలగించారని స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామంలో ఓ సంఘం సభ్యులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి కొద్ది గంటల వ్యవధిలోనే తొలగించారని ప్రజలనుకుంటున్నారు నియమా నిబంధనలు పాటించకుండా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఎందుకు చేస్తున్నారో అని మేధావులు చర్చించుకుంటున్నారు

# జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం ఎంతైనా అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు

**వికారాబాద్, జనవరి 26 (వుదయం ) :**



77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా లు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారత దేశమును నిలుపుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారిధ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామన్నారు. ప్రజా పాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయము సమాన అవకాశాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆడపడుచులు ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 5 కోట్ల 15 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు 849 కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు. రైతు బీమా ద్వారా మరణించిన రైతులకు 5 లక్షల చొప్పున 367 కోట్ల రూపాయలను నామిని ఖాతాల్లో జమ్మ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలు 265269 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 12863 గృహాలు నిర్మించుకోవడానికి ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద జిల్లాలో 19888 కుటుంబాలకు 12 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గృహ జ్యోతి కింద 142932 కుటుంబాలకు 70 కోట్ల 44 లక్షల సబ్సిడీని ప్రభుత్వ అందజేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 119735 మంది లబ్ధి చేకూరుతుందని ఇప్పటికీ ప్రభుత్వం 10.40 కోట్ల రూపాయల సబ్సిడీ అందించిందని నేను తెలిపారు. జిల్లాలో నూతనంగా 43589 కొత్త రేషన్ కార్డు జారీ చేసి 162000 యూనిట్లకు అదనపుదేసిన మంజూరు చేయడం జరిగిందని, 284607 ఆహార భద్రత కార్డులలో 9709656 యూనిట్ల గాను ప్రతి మాసము 5826 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. \వానాకాలంలో 16865 రైతుల నుండి 87734 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించి 209 కోట్ల రూపాయలను రైతులు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. 2025 26 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ నాటికి 16 కోట్ల 25 లక్షలు మార్కెట్ ఫీజు లక్ష్యము నిర్ణయించగా 826.56 లక్షలు మార్కెట్ ఫీజును సాధించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా 47447 మంది రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసి కనీసం మద్దతు ధరను ఆయన అన్నారు. నేషనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ పథకంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఆన్ ఆన్ లైన్ ద్వారా క్రయ విక్రయాలు చేయడానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి 2500 ఎకరాల్లో లక్ష్యానికి గాను ఇప్పటివరకు 453 మంది రైతులు 1356 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 91 లక్షల 38 వీళ్ళ ఖర్చుతో 100% సబ్సిడీతో 1 కోటి 8 లక్షల చేప పిల్లలను 617 చెరువులో వదలడం జరిగింది అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా జిల్లాలో 1062 పాఠశాలలకు గాను 924 పాఠశాలలో 18 కోట్ల 80 లక్షల వ్యయంతో పనులు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 93151 విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి శాఖ ద్వారా 739840 రూపాయలతో 13 బోర్లు డ్రిల్లింగ్ చేయించి బోరు బావులకు కరెంటు పంపు సెట్లను ఉచితంగా అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మైనార్టీ అభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు, ఈద్గా, స్మశాన వాటిక లకు ప్రహరీ గోడ షాది ఖానాలు, చర్చిల మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెవెన్యూ కార్యాలయాలకు రంగులు వేయించి సుందరీకరణ చేయబడిందని అదేవిధంగా ప్రభుత్వ వసతి గృహాల్లో బాత్రూంలో టాయిలెట్ల మరమతులతో పాటు సీలింగ్ ఫ్యాన్లు, వంట సామాగ్రిని సమకూర్చడం జరిగిందని, చలి తీవ్రతం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు స్వెటర్లను అందించడం జరిగినది కలెక్టర్ తెలిపారు. భూభారతి పథకంలో 21581 దరఖాస్తులు వచ్చాయని అందులో 15328 దరఖాస్తులు పరిష్కరించగా 6253 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి కలెక్టర్ తెలిపారు. మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో 1129 అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతిరోజు ఉదయికించిన కోడిగుడ్డు, సంపూర్ణ భోజనం, గర్భిణీ మహిళలు, బాలింతలకు ప్రతిరోజు ఉడికించిన కోడిగుడ్డు, పాలు అందించడం జరుగుతుందని అదేవిధంగా 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు నెలకు సరిపడే బాలామృతం, కోడిగుడ్లను ఇవ్వడం జరుగుతుంది కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 12780 సంఘాలకు 43.77 కోటరూపాలు వడ్డీ లోని రుణాలను ఇవ్వడం జరిగిందని అదేవిధంగా 12856 మహిళా సంఘాలకు 658.75 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ ఇచ్చి రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ముందుగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. స్త్రీనిధి ద్వారా 31 కోట్ల రూపాయల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 803 సంఘాలకు 17.71 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. చేత పెన్షన్ ద్వారా 108086 మంది లబ్ధిదారులకు ప్రతి నెల 26 కోట్ల 75 లక్షల రూపాయలు చెల్లించబడుతున్నాయని ఆయన అన్నారు. జిల్లా పరిధిలో గల అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఈ సంవత్సరం 4 లక్షల 28 వేల మంది అవుట్ పేషెంట్లకు సేవలు అందించడం జరుగుతుందని, 9966 మంది గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రులలో వాస్తవాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ దయాగ్నస్టిక్ హబ్ ద్వారా 141418 మంది రోగులకు వివిధ రకాల రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ను ప్రారంభించి 26 మంది క్యాన్సర్ రోగులకు కీమో థెరపీ చేయడం అయ్యిందని, వృద్ధుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా 20 పడకలను కేటాయించి చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అదనంగా కొడంగల్ వైద్య కళాశాల, భవనాల నిర్మాణం కోసం 124.50 కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు జిల్లాలో రోడ్ల విస్తరణతో పాటు వంతెనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అధిక పాల ఉత్పత్తికి గాను 37 లక్షల 50 వేల విలువ గల 10 టన్నుల హైబ్రిడ్ జాతి గడ్డి విత్తనాలు 75 శాతం సబ్సిడీపై పంపిణీ చేయబడ్డాయని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఇప్పటివరకు 31695 మంది పేదల చికిత్స నిమిత్తం 86 కోట్ల 29 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం కింద 3 వేల 2 వందల లబ్ధిదారులకు 32 కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల సహకారంతో అటవీ శాఖ ద్వారా 47.86 నాటినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో పది కోట్ల రూపాయలతో అనంతగిరి కోర్ట్ పల్లి గుట్లపల్లి అంతారం బొమ్రాజ్ పెట్ జాఫర్ పల్లి లలో అర్బన్ పార్కులు మంజూరు చేయడం జరిగిందని వీటిలో అనంతగిరి అర్బన్ పార్క్ పనులు 80% పూర్తి అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. రోడ్డు వారోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన, అదేవిధంగా నేరస్థులను పసిగట్టే డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ఎంతగానో ఆకర్షించబడ్డాయి. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు కాలే యాదయ్య, బి.మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు రాజేశ్వరి, సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ క్యాతన్ పల్లి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్,జనవరి 26 (వుదయం ):** ప్రెస్ క్లబ్ క్యాతన్ పల్లి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆరెంద స్వామి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకువచ్చిన ఈ రోజున దేశమంతా గణతంత్ర దినోత్సవ వేడుకలుగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా నడుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పిలుమార్ల గట్టయ్య, కోశాధికారి బంద అమరనాథ్ రెడ్డి,ఉపాధ్యక్షులు నాంపల్లి గట్టయ్య, వేణుగోపాల్ రెడ్డి, కొండ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ఆరెల్లి గోపి కృష్ణ, కార్యనిర్వాహణ కార్యదర్శి పిడి రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి గంగుల యాదవ్, సభ్యులు దాసరి స్వామి లు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**దమ్మపేట జనవరి 26 (వుదయం ):** 77 వ గణతంత్ర దినోత్సవ రోజున జడ్పీహెచ్ఎస్ మండలపల్లి హై స్కూల్ నందు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగినది. ((దాతల వివరాలు శ్రీ దేవరపల్లి అజయ్ కుమార్ ( చిన్న బుజ్జియ్య ) మండలపల్లి, కాంట్రాక్టర్ ప్రసాద్, మండలపల్లి, దమ్మపేట లైన్స్ క్లబ్ చైర్మన్ శ్రీ అంకత మహేశ్వర రావు , దమ్మపేట పేట వాసవి క్లబ్ చైర్మన్ శ్రీ దా రా మల్లికార్జున రావు , జడ్పీహెచ్ఎస్ మండలపల్లి పాఠశాల సిబ్బంది మరియు ఎంపీ యుపిఎస్ మండలపల్లి పాఠశాల సిబ్బంది ) వీరి సహకారం తో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పల్లి సర్పంచ్ ,గ్రామ పెద్దలు నల్లగ సత్యనారాయణ , ఇతర ప్రముఖులు, మాజీ విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ వి న్నయ్య ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ స్టేడియంలో మిన్నంటిన గణతంత్ర సంబరాలు



**కామారెడ్డి, జనవరి 26 (వుదయం):** 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ విక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వైద్య ఆరోగ్య శాఖ, అగ్ని మాపక శాఖల శకటాలను తిలకించిన అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి , వివిధ శాఖల లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు.అనంతరం శాఖల ప్రగతిపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మధు మోహన్, ఆర్డీవోలు పార్థ నరసింహా రెడ్డి, వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

## లక్షెట్టిపేటలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**లక్షెట్టిపేట, జనవరి 26 (వుదయం ):** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.పలు పార్టీల రాజకీయ నాయకులు తమ తమ పార్టీల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీఓ సరోజ, సీఐ రమణమూర్తి, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఏపీఎం భూమక్క, ఎం ఈ ఓ శైలజ, పశు వైద్యులు డాక్టర్ యాకూబ్ రెడ్డి, జైలు, ఎక్సయిజ్, ఫారెస్ట్, వైద్య శాఖతో పాటు అన్ని శాఖల కార్యాలయ అధికారులు,ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు బోనగిరి కుమార్, పలు వ్యాపార సంఘాల నాయకులు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ధర్మసాగర్,జనవరి 26 (వుదయం):** ఈరోజు ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్సీ వైద్యాధికారి బి. అరుణ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశలు, పాల్గొన్నారు.

# ధర్మపురిలో మువ్వన్నెల పండుగ





- వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- కార్యాలయాల్లో రెపరెపలాడిన జాతీయ జెండా
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

**ధర్మపురి, జనవరి 26(వుదయం ):** ధర్మపురి మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు,గ్రామపంచాయితీల్లో, విద్యా సంస్థల్లో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్థానిక నంది చౌరస్తా వద్ద వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు తిలకించిన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి.ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన న్యాయం అందించేలా భారత రాజ్యాంగం రూపొందిం చబడిందని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందే లా కృషి చేస్తామని, నియోజక వర్గ ప్రజలపై శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్,పోలీస్ స్టేషన్‌లో సీఐ రాంనర్సింహ రెడ్డి,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీఓ కార్యాలయంలో రవీందర్ జెండా ఎగురవేశారు.వ్యవసాయ శాఖలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రాజ్ కుమార్ ,అటవీ శాఖలో రేంజి ఆఫీసర్ శ్రీనాథ్,ఐకేపీలో ఏపీఎం ప్రవీణ్ కుమార్,విద్యుత్ శాఖలో ఏఈ సాయినాథ్ తమ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డా.రవి,యునాని ఆసుపత్రిలో ఫార్మసిస్ట్ డా.రాధిక జెండా ఆవిష్కరించారు.నంది చౌక్ వద్ద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్,గాంధీ చౌక్ వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్,తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకుడు బండారి రంజిత్, టీడీపి ఆధ్వర్యంలో వు ప్పుల రామకిష్టయ్య వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రమేష్ జెండాను ఎగురవేశారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మధు. మహాదేవ్ శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామ పంచాయ తీల అధికారులు,సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు,విద్యార్థులు,నాయకు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ పోరు అడ్లూరి ముందస్తు జోరు



- కొండగట్టు అంజన్న ఆశీస్సులతో
- సమరానికి సిద్ధం
- ఐదు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండానే లక్ష్యం
- మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి,జనవరి 26(వుదయం ):** రానున్న పురపాలక ఎన్నికల సమరానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. నోటిఫి కేషన్ వెలువడక ముందే క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయ త్తం చేస్తూ,ప్రచార పర్వంలో అందరికంటే ఒకడుగు ముందే నిలిచా రు.సోమవారం జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా మంత్రి ప్రణాళికలు రచిస్తున్నారు.జగిత్యాల,కోరుట్ల మెట్‌పల్లి, ధర్మపురి,రాయికల్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ఇప్పటికే ఈ ఐదు పురపాలక సంఘాల పరిధిలో మంత్రి సుడిగాలి పర్యటనలు చేస్తూ స్థానిక సమస్యలపై దృష్టి సారించారు. ఎన్నికల నగారా మోగకముందే అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ,జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు,ఎన్నికల నోటిఫికేషన్ రాగానే క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రచారంలో దూసుకుపోయేలా ఈ రథాన్ని సిద్ధం చేసుకున్నారు. అంజన్న ఆశీస్సులతో విజయభేరి మోగిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంతుజాలానికి జీవం రైతుకు లాభం



- డా. పి. పెంటయ్యకు మరో గణతంత్ర దినోత్సవ పురస్కారం**

**కోదాడ, జనవరి 26(వుదయం):** కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖలో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను మరో పురస్కారాన్ని అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. గత 28 సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న డా. పెంటయ్య, కేవలం వైద్య సేవలకే పరిమితం కాకుండా పశుపోషణను లాభసాటిగా మార్చే దిశగా వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. దేశంలో అరుదైన విధంగా పశు ఔషధ బ్యాంక్ ఏర్పాటు చేసి అత్యవసర ఔషధాలను ఉచితంగా అందించడంతో పాటు, కాల్షియం, ఖనిజ లవణ మిశ్రమాలను తక్కువ ధరలకే అందిస్తూ పశుపోషకులకు సంవత్సరానికి కోట్ల రూపాయల ఆదాయం పెరగడానికి దోహదపడుతున్నారు.

పశువైద్యులు, పారా సిబ్బంది, విద్యార్థులకు శిక్షణలు, రైతునేస్తం వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తూ పశు ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.ఇప్పటివరకు 11 జిల్లా, 4 రాష్ట్ర స్థాయి అవార్డులతో పాటు జాతీయ స్థాయి ఉత్తమ పశువైద్యాధికారి అవార్డు అందుకున్న డా. పెంటయ్య సేవలకు ఇది 16వ పురస్కారం కావడం విశేషం.



## ఘనంగా హనుమాన్ చాలీసా

- సంతాన వేణుగోపాల స్వామి
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట జనవరి 26 (వుదయం ):** దమ్మపేట మండల కేంద్రంలో సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా బృందం ఆధ్వర్యంలో 108 హనుమాన్ చాలీసా పఠన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పఠనంలో పాల్గొని భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యమత్యాన్ని పెంపొందుతున్నారు సంతాన వేణుగోపాలస్వామి, హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు,, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ చాలీసా బృంద సభ్యులు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## గణతంత్ర వేడుకల్లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ,జనవరి 26(వుదయం):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లోనూ ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య ప్రాధాన్యతపై మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మహిళా మండలి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పరకాల, జనవరి 26 (వుదయం) :** మాల కులస్తుల నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా పర్కల్ మండలం నాగారం గ్రామ సర్పంచ్ ఏరుకొండ రమాదేవి శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఆకారపు రజనీకర్ వార్డు మెంబర్లు గౌరవ గ్రామ పెద్దలు పి.ఎ.సీ.స్ మాజీ చైర్మన్ గుండె బోయిన నాగయ్య మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి తధానంతరం మాల కులస్తుల నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు మాడ లక్ష్మీనారాయణ అధ్యక్షుడు మద్దెల బాబు ఆధ్వర్యంలో నాగారం గ్రామంలో గణేష్ నగర్ లో అధ్యక్షుడు మద్దెల బాబు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మద్దెల బాబు మాట్లాడుతూ..స్వపరిపాలన ప్రారంభమైన రోజు నేడు భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైనది అని,భారతీయ పౌరులకు హక్కులను, బాధ్యతలను అందించింది అన్నారు.రాజ్యాంగం భారతదేశానికి అత్యున్నత చట్టం. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు.డాక్టర్ బి.అర్ అంబేద్కర్ మన రాజ్యాంగ పితామహుడు. మనం ఎల్లప్పుడూ మన రాజ్యాంగాన్ని గౌరవించాలి.గణతంత్ర దినోత్సవం మనకు ఐక్యత మరియు సమానత్వం సందేశాన్ని ఇస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏరుకొండ ఆనందం కొత్త రవీందర్ రెడ్డి పేర్ల కొమురయ్య బిల్ల రాజిరెడ్డి కొత్త చంద్రారెడ్డి ఏరుకొండ అమర్నాథ్ పేర్ల రాజిరెడ్డి పేర్ల సాంబయ్య కట్ట గాని సుధాకర్ మాల కులస్తుల నూతన కమిటీ ఉపాధ్యక్షులు బండారి రాజా మొగిలి ప్రధాన కార్యదర్శి మాడ శివరాజు సభ్యులు మద్దెల హరికృష్ణ కిరణ్ తదితరులుపోతుల క్రాంతి అంకేశ్వర పు అజయ్ వర్ధన్ కొండల్ భద్రయ్య బండారి మద్దెల గురువయ్య మేకల సమ్మయ్య భావండ్ల పెల్లి వెంకటయ్య రాజయ్య బండారి బిక్షపతి ప్రవీణ్ రత్నాకర్ రమేష్ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మాల కులస్తుల అధ్యక్షుడు మద్దెల బాబు కృతజ్ఞతలు తెలియజేశారు



## వారసత్వ ప్రదేశాల అభివృద్ధిపై గ్రామసభ

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 26(వుదయం ):** ఎన్కపల్లి,కిష్టారావుపేట గ్రామాలలో సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన వారసత్వ ప్రదేశాల అభివృద్ధిపై గ్రామ సభ నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ పర్శబోయిన నిర్మల లక్ష్మణ్ యాదవ్ అన్నారు సోమవారం 77వ గణతంత్ర వేడుకల్లో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ నిర్మల లక్ష్మణ్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభ ఏర్పాటు చేసి ఎన్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టారావు పేట గ్రామాల పరిధిలో ఉన్న లక్ష్మి దేవార మరియు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం పై శ్రీ రాజరాజేశ్వర ఆలయం తోపాటు శ్రీ సమ్మక్క సారక్క జాతరపై చరిత్రకా మరియు సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన వారసత్వ ప్రదేశాల నిర్మాణాలను గుర్తిస్తూ వాటిని అభివృద్ధిపరిచే విధంగా గ్రామ సభ నిర్వహించినట్లు తెలిపారు అదే కాక ఎన్కపల్లి గ్రామంలో ఎస్టి నాయకపు సామాజిక వర్గానికి చెందిన బీద ప్రజలు అడవి నుండి బంక మరియు తేనే సేకరించి జీవన ఉపాధి పొందుతున్నట్లు గుర్తించి వారి అభివృద్ధి కోసం గ్రామ సభ నిర్వహించి తీర్మానాలు చేసినట్లు తెలిపారు గ్రామాల అభివృద్ధి చేయడం కోసం గ్రామపంచాయతీ గ్రామ సభలో చేసిన తీర్మానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి గ్రామాలను అభివృద్ధి బాటలో ముందు ఉండే విధంగా కృషి చేస్తామని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్, ఉపసర్పంచ్ సింగనేని శ్రీనివాస్ వార్డు సభ్యుల తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హనుమకొండ, జనవరి 26 (వుదయం ) :** గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయజెండా ఆవిష్కరించిన అనంతరం కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులు జాతీయగీతాలాపన చేశారు. ముందుగా రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, బోల్ల అమర్ లు పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధి విషయంలో ఎన్ని ఒత్తిడిలు వచ్చినా తగ్గేదే లేదని చెప్పారు. ఎన్పీడీసీఎల్ సహాయంతో వెనకవైపు కాంపౌండ్ వాల్, ముందు వైపు, ఉత్తరంవైపు ప్రహరీ గోడ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నిధులతో నిర్మించుకున్నామని అన్నారు. క్లబ్ కాంపౌండ్ లోపల సీసీ, గ్రీనరీని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ గుండు సుధారాణి సహకారంతో నెలరోజుల్లో పూర్తి చేయనున్నామని తెలిపారు. క్లబ్ నిధులను ఒక్కపైసా ఖర్చు చేయకుండా దాదాపు 50 లక్షల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేశామని, చేస్తున్నామని చెప్పిన వేముల జర్నలిస్టుల చిరకాల కోరిక నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి గౌరవ సభ్యులకు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాస రెడ్డి, టీయూడబ్ల్యూజే ,ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ, రాంనారాయణ, రాష్ట్ర హౌసింగ్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, హన్మకొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, వివిధ హోదాల్లో ఉన్న వివిధ యూనియన్ల నేతలందరితో కలసి ఈ చారిత్రక కార్యక్రమం చేపట్టనున్నమని ప్రకటించారు.ఇంతటి కార్యక్రమానికి పూనుకున్న సందర్భంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అదేసమయంలో తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కలిగిన 200 నుండి 250 మంది జర్నలిస్టులకు మొదటి విడతలో ఇంటిస్థలాలను అందిస్తామని, వచ్చే నెల 14వ తేదీ నుండి మొదటి వాయిదీ చెల్లింపునకు రెడీగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టుల నేతలుప్రెస్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

*** ఘనంగా నాగరాజు జన్మదిన వేడుకలు**

జెండా ఆవిష్కరించిన అనంతరం క్లబ్ ఆవరణలో ఘనంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు జన్మదిన వేడుకలు. పెద్దఎత్తున హాజరైన జర్నలిస్టులు.కేకే కట్ చేయించి, గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో నేతలు గాడిపెల్లి మధు, గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్, గడ్డం కేశవమూర్తి, నల్లాల బుచ్చిరెడ్డి, బొల్లారం సదయ్య, బోల్ల అమర్, గోకారపు శ్యాం, బొడిగె శ్రీను,అల్లం రాజేష్ వర్మ,యంసాని శ్రీనివాస్,పొడిచెట్టి విష్ణువర్ధన్,వలిశెట్టి సుధాకర్,శ్రీకాంత్, నయీంపాషా,దిలీప్, మంచాల రాజు, అదుప సాంబశివరావు ,కిరణ్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, వెంకట్, యువరాజు,రమేష్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## RTO వెంకట్ రెడ్డి బృందానికి కలెక్టర్ ప్రశంసలు



**వికారాబాద్, జనవరి 26 (వుదయం ) :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ రేట్ ఆవరణలో జరిగిన 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జిల్లా రవాణా శాఖ అధికారి RTO పి. వెంకట్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సిబ్బంది మరియు విద్యార్థులతో వేయించిన స్కిట్ ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది.
1. తండ్రి లేని సమయంలో తల్లిదగ్గర బైక్ తాళం తీసుకొని మైనర్ డ్రైవింగ్ చేసి ఆక్సిడెంట్ చేయడం.2. భార్య భర్తలు కొడుకుతో కలిసిబైక్ పై వస్తుండగా ఎదురుగా వస్తున్న వ్యక్తి మద్యం సేవించి మితిమీరుని వేగంతో వచ్చి ప్రమాదం చేయడం. 3. కొత్తగా బైక్ కొన్న ఆనందలో లైసెన్స్ లేని మహిళా స్కూల్ విద్యార్థులను డికొనడం.లాంటి ప్రదర్శనల రోడ్డు భద్రత నియమాలను ప్రత్యక్షంగా కళ్లకు కట్టినట్టు చూపించారు. కలెక్టర్ గారు మాట్లాడుతూ రోడ్డు భద్రతా మనందరి బాధ్యత మనం కూడా రోడ్డుపై ప్రయాణించేటప్పుడు రోడ్డు రహదారి నియమాలు పాటించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని చేపట్టిన RTO పి వెంకట్ రెడ్డి గారిని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిజైన్ జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## కిడ్నీలో రాళ్లు.. ఈ టిప్స్‌తో చెక్!





కిడ్నీలోని రాళ్లు.. పెద్ద సమస్య కాకముందే జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వల్ల ఈ సమస్యను మొదట్లోనే పరిష్కరించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. మన కిడ్నీల్లో రాళ్లను కరిగించే లేదా బయటికి పంపించే సులభ మార్గాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో కిడ్నీలలో రాళ్లు అనేది సాధారణంగా మారిపోయింది. మారుతన్న జీవనశైలి, తీసుకునే ఆహారం, తదితర కారణాలతో చాలా మంది కిడ్నీలో రాళ్ల సమస్యను ఎదుర్కొంటున్నారు. రాళ్లు పెద్దవిగా ఉంటే కిడ్నీ ప్రాంతంలో తీవ్రమైన నొప్పి వస్తుంది. అందుకే కిడ్నీలోని రాళ్లు.. పెద్ద సమస్య కాకముందే జాగ్రత్తలు తీసుకోవాలి.

కొన్ని ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వల్ల ఈ సమస్యను మొదట్లోనే పరిష్కరించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. మన కిడ్నీల్లో రాళ్లను కరిగించే లేదా బయటికి పంపించే సులభమైన మార్గాలు ఉన్నాయి. మనం తీసుకునే ఆహారం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్యను తగ్గించవచ్చని వైద్యారోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

1. రోజూ సరిపడా నీరు తాగండి: నీటితో నీరు తాగడం వల్ల మూత్రం సాఫీగా వస్తుంది. మూత్రంలో ఖనిజాల సాంద్రత తగ్గుతుంది. డాక్టర్ సూచన ప్రకారం రోజుకు కనీసం 2.5 లీటర్ల వరకు నీరు తాగడం మంచిది. నీరు తాగడం ద్వారా చిన్న క్రిస్టల్స్(రాళ్లు) పెద్దవికాక ముందే బయటకు పోతాయి, అందువల్ల రాళ్ల సమస్య కూడా తగ్గుతుంది. 2. ఉప్పు తక్కువగా తీసుకోండి: ఎక్కువ సోడియం (ఉప్పు) ఉండే ఆహారం తీసుకుంటే కిడ్నీలు శరీరంలో ఉన్న కాల్షియం ఎక్కువగా మూత్రంలో రిలీజ్ చేస్తాయి. ఈ కాల్షియం కిడ్నీ స్టోన్స్ ఏర్పాటు చేసుకోవడానికి కారణం కావచ్చు. అందుకే ఉప్పు ఒక్క చెంచా (సుమారు 5 గ్రాముల) కంటే ఎక్కువ తీసుకోవద్దు. పరిశోధనలు కూడా ఉప్పు తగ్గించడం వల్ల రాళ్ల సమస్య తగ్గిందని చెబుతున్నాయి.

3. సిట్రేట్లు ఉన్న పండ్లు ఎక్కువగా తినండి: నిమ్మకాయ, ఆరెంజ్, మోసంబి వంటి సిట్రేట్ పండ్లు కిడ్నీ స్టోన్స్ ఏర్పడకుండా నిరోధిస్తాయి. సిట్రేట్ కల్పించే ఆహారం కాల్షియాన్ని క్రిస్టల్ రూపంలో ఉండకుండా, మూత్రంలో కదలికగా ఉంచడంలో సహాయపడుతుంది. ఉదాహరణకి, నిమ్మరసం నీటిలో కలిపి ఉదయం మధ్యలో తాగటం చాలా మంచిది.

కేవలం ఇవే కాకుండా.. ఆక్సలేట్ ఎక్కువగా ఉండే ఆహారాలు (టమాట, పాలకుర, బీట్ రూట్ వంటి) ని పరిమితం చేయండి. ఎక్కువ రెడ్ ట్ లేదా అధిక ప్రోటీన్ ఆహారం తగ్గించండి (యూరిక్ యాసిడ్ తగ్గిస్తుంది). నీటితో పాటు నిమ్మకాయ కలిపిన నీటిని రోజులో ఎక్కువసార్లు తీసుకోండి.

## ద్రాక్ష పండ్లతో గుండె పోటుకు చెక్..!

ద్రాక్ష పండ్లు అంటే ఎవరికి ఇష్టం ఉండదు. చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టంగా, ద్రాక్ష పండ్లను తింటుంటారు. వీటిని తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇవి గుండె పోటు, స్ట్రోక్ వంటి ప్రమాదం నుంచి రక్షిస్తుందంట. ప్రతి రోజూ క్రమం తప్పకుండా వీటిని తీసుకోవడం వలన ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగు పరిచి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ జాపోపింగ్ లి అన్నారు. వారు ద్రాక్ష పండ్లను ప్రతి రోజూ తినే వారిపై అధ్యయనం చేయగా, అందులో ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయంట. ముఖ్యంగా ద్రాక్ష పండ్లు తినే వారి ఆరోగ్యం క్రమంగా చాలా మెరుగు పడిందంట. ముఖ్యంగా గుండె సంబంధ సమస్యల ప్రమాదం చాలా వరకు తగ్గిందని వారు తెలియజేశారు. ద్రాక్ష పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండటం వలన ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె ఆరోగ్యానికి కారణం అవుతున్నాయని వారు తెలియజేయడం జరిగింది. పరిశోధకులు 21 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల మధ్య ఉన్న కొందరిని సర్వే చేయగా అందులో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయంట. ముఖ్యంగా ప్రతి రోజూ క్రమం తప్పకుండా 40 ద్రాక్షలు తినే వారిలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడమే కాకుండా, గట్ బ్యాక్టీరియా కూడా మెరుగు పడిందని వారు తెలిపారు. ముఖ్యంగా వీరిలో ఒఆఒ కొలెస్ట్రాల్ స్థాయిలు దాదాపు ఎనిమిది శాతం వరకు తగ్గిందని, అలాగే శరీరంలోని హనికరమైన కొవ్వులకు ఇదంనంగా పనిచేసే పిత్త ఆమ్లాల స్థాయిలు కూడా 40 శాతానికి పైగా తగ్గినట్లు వారు పేర్కొన్నారు. దీని వలన ప్రతి రోజూ ద్రాక్ష పండ్లు తినడం వలన ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని వారు సూచిస్తున్నారు. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించమే కాకుండా ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియాకు ఇవి దోహద పడుతున్నాయంట. ప్రతి రోజూ ద్రాక్ష పండ్లు తినడం వలన ఇవి గట్ బ్యాక్టీరియాను మెరుగు పరిచి, జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా ఇవి మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలను కూడా తగ్గించడంలో కీలకంగా పని చేస్తాయంట. అందుకే పరిశోధకులు ద్రాక్ష పండ్లను సూపర్ ఫుడ్ అని అన్నారు. ఎందుకంటే, ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.



## ఎండు చేపలు ఇష్టంగా తింటున్నారా? ఈ నిజాలు తెలిస్తే షాక్ అవుతారు!

నాన్ వెజ్ ప్రియులు చాలా మందికి చేపలంటే మరింత ఇష్టం..చేపలలో పచ్చివి, ఎండు చేపలు రెండు రకాలు తినేవారు కూడా చాలా మంది ఉంటారు. పచ్చి చేపలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో, ఎండు చేపలు కూడా ప్రయోజనకరం అంటున్నారు పోషకాహార నిపుణులు. వీటిలో అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. అయినప్పటికీ కొందరు మాత్రం వీటిని పొరపాటున కూడా తినకూడదని చెబుతున్నారు. చేపలను బాగా ఎండిబెట్టి అమ్ముతారు.. వీటిని ఎండు చేపలు అంటారు. వీటిని సాధారణంగా ఉప్పు కలిపి ఎండలో బాగా ఎండబెట్టి తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన



చేపలు మార్కెట్లో కూడా అమ్ముతారు. ఇక వీటితో రకరకాల వంటకాలు తయారు చేసుకుంటారు ఫిష్ ప్రియులు. ఇలా చేపలను ఎండ బెట్టడం వల్ల వాటిల్లో ఉండే నీరు పోతుంది. కానీ, పోషకాలు మాత్రం అలాగే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఎండు చేపలు తింటే బ్రెయిన్ హెల్త్, కంటి చూపు, ఎముకల ఆరోగ్యం బాగుంటుంది. అయితే వీటిని అతిగా తినడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు చెబుతున్నారు. గుండె జబ్బులు ఉన్నావారు జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడేవారు, చర్మ సమస్యలు, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ఎండు చేప తినకూడదని నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా, రక్తపోటు, షుగర్ ఎక్కువగా ఉన్నవారు కూడా ఎండు చేపను తినకూడదని అంటున్నారు. చర్మ సమస్యలు లేదా అలెర్జీలు ఉన్నవారు కూడా ఎండు చేపను తినకూడదట. అలా తింటే దద్దుర్లు, దురద, పొక్కులు లాంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎండు చేప తినేటప్పుడు మజ్జిగ, పెరుగు, ఆకుకూరలు లాంటి ఆహారాలను తినకూడదు. ఇది శరీరానికి హానికరం. కొన్నిసార్లు ఫుడ్ పాయిజన్ కూడా కావచ్చు. తలకు నూనె రాసుకుని స్నానం చేసే రోజున ఎండు చేప తినకూడదు. ముఖ్యంగా సైనస్ సమస్య, జలుబు, దగ్గు, ఆస్తమా సమస్య ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. తలకు నూనె రాసుకుని స్నానం చేసిన తర్వాత ఎండు చేప తింటే సమస్య మరింత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

## రాత్రి పడుకునే ముందు నీళ్లు తాగితే ఏమవుతుంది..?

నీరు జీవనాధారం.. ఇది మనందరికీ తెలిసిన సత్యం. రోజంతా తగినంత నీరు తాగడం ఆరోగ్యానికి ఎంతో మేలని వైద్యులు చెబుతుంటారు. అయితే రాత్రి పడుకునే ముందు గ్లాసుడు నీళ్లు తాగడం వల్ల అద్భుత ప్రయోజనాలు ఉంటాయని కొందరు.. కాదు కాదు, అది నిద్రను చెడగొడుతుందని మరికొందరు వాదిస్తుంటారు. అసలు వాస్తవం ఏంటి? మానవ శరీరంలో



నీరు ఎంత కీలకమైన పాత్ర పోషిస్తుందో మనందరికీ తెలిసిందే. మన శరీరంలో దాదాపు 60 నుండి 70 శాతం వరకు నీరే ఉంటుంది. అందుకే రోజూ కనీసం 8 గ్లాసుల నీరు తాగాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే రాత్రి పడుకునే ముందు నీరు తాగే విషయంలో మాత్రం భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ అలవాటు వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని జాగ్రత్తలు పాటించకపోతే నిద్రకు భంగం కలిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాత్రి వేళ శరీరానికి సరైన మోతాదులో నీరు అందడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. రాత్రి పడుకునే ముందు నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. శరీరం తన ఉష్ణోగ్రతను సమతుల్యం చేసుకోవడానికి హైడ్రేషన్ అవసరం. నీరు తాగడం వల్ల శరీరం చల్లబడి, ప్రశాంతమైన నిద్రకు సహకరిస్తుంది. గోరువెచ్చని నీరు తాగడం వల్ల కండరాల నొప్పి తగ్గడమే కాకుండా, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. నిమ్మరసం కలిపిన నీరు తాగితే రోగనిరోధక శక్తి పెరిగి, చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ప్రయోజనాలు ఉన్నాయని చెప్పి, పడుకునే ముందు అతిగా నీరు తాగితే నోక్టోరియా అనే సమస్య వచ్చే అవకాశం ఉంది. ఎక్కువ నీరు తాగడం వల్ల రాత్రిపూట పదే పదే మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల గాఢ నిద్రకు భంగం కలుగుతుంది. సరైన నిద్ర లేకపోవడం వల్ల మరుసటి రోజు అలసట, తలనొప్పి, ఏకాగ్రత లోపించడం వంటివి జరుగుతాయి. దీర్ఘకాలంలో ఇది గుండె ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపవచ్చు. నీరు తాగిన వెంటనే పడుకోవడం కంటే ఒక క్రమ పద్ధతిని పాటించడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. నిద్రపోవడానికి కనీసం 2 గంటల ముందే చివరిసారిగా నీరు తాగడం మంచిది. రాత్రి భోజనం చేసిన గంట తర్వాత నీరు తాగడం వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది.పడుకునే ముందు దాహం వేస్తే గ్లాసుల కొద్దీ కాకుండా కేవలం కొన్ని గుక్కల నీరు మాత్రమే తాగాలి. హైడ్రేటెడ్‌గా ఉండటం ఆరోగ్యానికి మేలు చేస్తుంది, కానీ అది మన నిద్రను పాడుచేయకూడదు. కాబట్టి పడుకునే ముందు సమయాన్ని బట్టి నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## అవిసె గింజలతో లాభాలెన్నో..?



అవిసె గింజలు.. కేవలం ఆహారపు పదార్థమే కాక, ఆరోగ్యానికి విస్తృత ప్రయోజనాలను అందిస్తాయని ఆరోగ్య నిపుణులు కూడా పేర్కొంటున్నారు. అందుకే మనం తీసుకునే ఆహారంలో అవిసె గింజలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచిస్తున్నారు. అవిసె గింజలు చిన్న గోధుమరంగు గింజల్లా ఉంటాయి.. కానీ వాటిలో పోషకాలు చాలా గొప్పగా ఉంటాయి. అవిసె గింజలు ఆహారంగా తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. శరీరానికి అనేక విటమిన్లు, ప్రోటీన్లు అందించడంతోపాటు శక్తిని అందిస్తాయి. అంతేగాక, అనేక వ్యాధుల నుంచి కాపాడుతుంది. అవిసె గింజలు.. కేవలం ఆహారపు పదార్థమే కాక, ఆరోగ్యానికి విస్తృత ప్రయోజనాలను అందిస్తాయని ఆరోగ్య నిపుణులు కూడా పేర్కొంటున్నారు. అందుకే మనం తీసుకునే ఆహారంలో అవిసె గింజలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచిస్తున్నారు.

గుండెకు మేలు.. అవిసె గింజలలో ఉన్న ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు (ంఒం) హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాల్లోని కొవ్వును తగ్గించి, రక్తప్రవాహాన్ని సులభతరం చేస్తాయి. దీంతో గుండె సంబంధ వ్యాధులు తగ్గిపోతాయి.రక్త నాళాల్లో లిపిడ్ స్థాయిల సమతుల్యం.. హృదయపోటు, అథెరోస్క్లెరోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.. అవిసె గింజలు సెల్‌ఫైబర్ (పరిమితి, అణు ఫైబర్)లో ధనంగా ఉంటాయి. ఇవి జీర్ణ క్రియను సులభతరం చేస్తాయి. అంతేగాక, కడుపు నొప్పి, కబ్జ్ సమస్యలను తగ్గిస్తాయి. ఆహారంలోని పాడైన ఫ్యాట్లు, చక్కెరలను శరీరంలో సకరించి నిల్వ చేసుకోవడాన్ని తగ్గిస్తాయి. మధుమేహం నియంత్రణ.. అవిసె గింజలలో ఘన ఫైబర్, లిగ్నాన్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ పెరుగుదలని తగ్గిస్తాయి. ప్ 2 డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు ఉపయోగకరంగా ఉంటాయి. కేన్సర్ నివారణ.. అవిసె గింజలలో ఉండే లిగ్నాన్లు అనేవి ఫైటోఎస్ట్రోజెన్స్‌గా పనిచేస్తాయి. ఇవి కొన్ని కేన్సర్ రకాల (మొదటి స్థానంలో ప్రొస్టేట్, స్తన కేన్సర్) యొక్క వృద్ధి అవకాశాలను తగ్గిస్తాయి.బరువు నియంత్రణ.. అవిసె గింజలు ఆకలిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల పొట్ట పొడవుగా నిండినట్లు ఉంటుంది. తక్కువ కాలరీలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

## యూరిక్ యాసిడ్ తగ్గించే బెస్ట్ ఫ్రూట్స్

ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. దీనిని హైప్ యూరిసెమియా అని కూడా అంటారు. దీని వలన కీళ్లు, మూత్రపిండ సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. కొన్ని సార్లు ఇది చాలా ప్రమాదకరం కూడా కావచ్చు. అందుకే అధిక యూరిక్ యాసిడ్ సమస్య తగ్గిపోవాలి అంటే తప్పకుండా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంట. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లు తినడం వలన యూరిక్ యాసిడ్ అనేది కంట్రోల్ అవుతుందంట. సిట్రస్ ఫ్రూట్స్ : సిట్రస్ ఫ్రూట్స్ అంటే, నిమ్మకాయ, నారింజ వంటి పండ్లు. వీటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా ఇవి ఆరోగ్యానికి చాలా విధాలుగా మేలు చేస్తాయి. ముఖ్యంగా అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి రోజూ డైట్‌లో వీటిని చేర్చుకోవడం వలన ఇవి మూత్ర పిండాల పనితీరును మెరుగు పరిచి, మూత్రం ద్వారా యూరిక్ యాసిడ్ విసర్జనను పెంచుతుంది. అలాగే శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ తప్పకుండా డైట్‌లో నిమ్మకాయను చేర్చుకోవాలంట.

బెర్రీస్ : బెర్రీస్‌లలో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి, పాలీ ఫెనాల్స్ వంటివి పుష్కలంగా ఉంటాయి. అంతే కాకుండా ప్రతి రోజరూ వీటిని తినడం వలన ఇది శరీరానికి తక్షణ శక్తిని అందించి రోగిరోధక శక్తిని పెంచుతాయి. అయితే అంతే కాకుండా ఇవి యూరిక్ యాసిడ్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయంట. బెర్రీలలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వలన ఇవి మూత్రపిండాల ద్వారా విషాన్ని బయటకు పంపి, శరీరానికి మేలు చేస్తాయి. అరటి పండ్లు : అరటి ఆరోగ్యానికి చేసే మేలు గురించి ఎంత చెప్పినా తక్కువే. వీటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. అందువలన రోజుకు ఒక అరటి పండు తినడం వలన ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలను చాలా త్వరగా తగ్గిస్తుందంట. అంతేకాకుండా వాపులు, కీళ్ల నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. పైనాపిల్ : పైనాపిల్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉండటమే కాకుండా, సహజ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అందువలన దీనిని తీసుకోవడం వలన ఇది కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగించి, మూత్రపిండాల ఆరోగ్యానికి దోహద పడుతుంది.



## బార్లీతో మెరిసిపోదాం..!

చర్మం ప్రకాశవంతంగా మెరుస్తూ ఉండాలని అందరికీ ఉంటుంది. కానీ, పలు రకాల చర్మ సమస్యలతో మహిళలు ఇబ్బంది పడుతుంటారు. ఈ క్రమంలోనే పలు ఫేస్‌ప్యాక్‌లను ప్రయత్నిస్తుంటారు. ఇలాంటివారికి బార్లీ ఫేషియల్ చక్కటి ఎంపిక అంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి. బార్లీ గింజల పొడి – రెండు చెంచాలు

గోరువెచ్చటి నీళ్లు – సరిపడా

తయారీ విధానం

ముందుగా ఒక పాత్రలో బార్లీ గింజల పొడిని తీసుకుని అందులో కొద్దికొద్దిగా గోరువెచ్చటి నీళ్లు పోసుకుంటూ ముద్దలా కలుపుకోవాలి.



ఫేషియల్ ఇలా!

ఇలా తయారుచేసుకున్న మిశ్రమాన్ని చర్మంపై నల్ల మచ్చలు ఉన్న చోట పూసి ఓ పదిహేను నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో శుభ్రంగా కడిగేసుకుని మెత్తని గుడ్డతో తుడుచుకుంటే సరిపోతుంది. ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే చర్మంపై ఉండే మచ్చలు, మృత కణాలు.. తొలగిపోయి చర్మం తాజాగా, ప్రకాశవంతంగా తయారవుతుందంటున్నారు నిపుణులు.

## ముప్పైల్లో అడుగుపెడుతున్నారా..!

మహిళలకు ముప్పైఏళ్లు రాగానే మన జీవనశైలిలో వీటినీ భాగం చేసుకోమంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు, యవ్వనంగా కనిపించేలానూ చేస్తాయి. మనకి ముప్పై ఏళ్లు దాటిన తరవాత ఎముక సాంద్రత తగ్గుతూ వస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే రోజూ పిల్లలకి పాలు తాగించడమే కాదు, మనల్నీ పాలు తాగమంటున్నారు. వీటితోపాటు కాల్షియం ఎక్కువగా ఉండే నువ్వులు, రాగులు, మునగాకు వంటి వాటిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. హార్మోనుల్లో మార్పు కారణంగా ప్రతి పదేళ్లకోసారి 3–8శాతం కండరాలు వాటి ద్రవ్యరాశిని కోల్పోతాయి. దీనినే సార్కోపెనియాగా చెబుతున్నారు శాస్త్రవేత్తలు. దీనివల్ల నెలసరి క్రమం తప్పడం, అలసట, బరువు తగ్గడం జరుగుతున్నాయి. దీన్ని అదుపు చేయాలంటే 15–20గ్రా. ప్రొటీన్ ప్రతీ భోజనంలోనూ అందేలా ఆహార నియమాలు పాటించాలి. వ్యాయామం అనగానే నడక మాత్రమే అనుకుంటాం. కానీ వారంలో కనీసం 3–5రోజులు స్ట్రెంత్ ట్రైనింగ్ తప్పనిసరిగా చేయాలి. ఈ వ్యాయామాలు కండరాలకు శక్తినివ్వడంతోపాటు, వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి. ఏటా ప్రతి నలుగురిలో ఒకరు యాంగ్జయిటీ బారిన పడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే ఒత్తిడిని దాచుకోకుండా మనసుకి దగ్గరైన స్నేహితులు, కుటుంబ సభ్యులతో పంచుకుంటే దీన్నుంచి బయటపడొచ్చు. యోగ, ధ్యానం, డ్యాన్స్ వంటివి రొటీన్‌లో భాగం చేసుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర ఏడు గంటలకు తక్కువ కాకుండా చూసుకోవాలి. రోజూ పనులతో అలసిపోయిన మన శరీరం తిరిగి శక్తి పుంజుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. నిద్ర తక్కువైన మహిళల్లో కార్టిసాల్ స్థాయులు పెరగడం, బరువు పెరగడం వంటివి వృద్ధాప్యానికి దారితీస్తున్నాయి.



# బిజినెస్

## మధ్యప్రాచ్యానికి మారిన భారత చమురు కొనుగోళ్లు

భారత్ ముడి చమురు కొనుగోలు విధానాల్లో మార్పులు చేస్తోంది. అమెరికా ఆంక్షల కారణంగా రష్యా చమురు కొనుగోలు క్లిష్టంగా మారిన నేపథ్యంలో భారత్ ఇప్పుడు సురక్షితమైన వనరులను ఎంచుకుంటోంది. రియల్ మ్ అనలిటిక్స్ కంపెనీ కెప్లర్ డేటా ప్రకారం, రష్యన్ ముడి చమురు దిగుమతి జనవరి మొదటి మూడు వారాల్లో రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది, ఇది గత



నెలలో సగటున 1.21 మిలియన్ బ్యారెళ్లుగా ఉంది. 2025 మధ్యలో 2 మిలియన్ బ్యారెళ్లతో పోలిస్తే దిగుమతులు గణనీయంగా తగ్గాయి. ఈ క్రమంలో భారత్ ఇరాక్, సౌదీ అరేబియా వంటి మధ్యప్రాచ్య దేశాలనుంచి ఎక్కువ చమురును కొనుగోలు చేయడం ప్రారంభించింది. ఇరాక్ ఇప్పుడు రష్యా మాదిరిగానే దాదాపు అదే మొత్తంలో చమురును సరఫరా చేస్తోంది. మరోవైపు, సౌదీ అరేబియా ఎగుమతులు కూడా బాగా పెరిగాయి. 2022 నుంచి చౌక ధరల కారణంగా రష్యాభారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా మారినప్పటికీ, ఇటీవలి ఆంక్షలు షిప్పింగ్, బీమా, చెల్లింపులను మరింత క్లిష్టతరం చేశాయి. దీని కారణంగా, భారత శుద్ధి సంస్థలు రష్యన్ చమురును కొనుగోలు చేయడంలో ఎక్కువ జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి.

## త్వరలో యాపిల్ డిజిటల్ చెల్లింపుల సేవలు ప్రారంభం




కూడా భారత డిజిటల్ చెల్లింపుల మార్కెట్లోకి అడుగు పెట్టాలని భావిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) తరహాలోనే ఇతర కంపెనీల కంటే బాగా ఆలస్యంగా ఇందులోకి ప్రవేశిస్తోంది. ప్రస్తుతానికి యాపిల్ పేని భారత్‌లో ప్రారంభించేందుకు యాపిల్ కంపెనీ బ్యాంకులు, క్రెడిట్ కార్డు కంపెనీలు, ఎన్‌పీసీఐ, ఆర్‌బీఐతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. యాపిల్ పే మొదట డెబిట్, క్రెడిట్ కార్డులకు అనుమతి చాలని భావిస్తోంది. ఆ తర్వాత ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత యూపీఐ చెల్లింపులను యాడ్ చేసే అవకాశం ఉంది. అన్ని ప్రక్రియలు విజయవంతమైతే ఈ ఏడాది ఆఖరు నాటికి డిజిటల్ చెల్లింపుల సేవలను ప్రారంభించవచ్చని తెలుస్తోంది.

డిజిటల్ చెల్లింపులకు సంబంధించి భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. ప్రధానంగా యూపీఐ లాంటి డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ కారణంగా లావాదేవీలు అత్యంత సులభంగా, త్వరగా జరుగుతున్నాయి. అయితే, ఈ విభాగంలో దేశీయంగా ఇప్పటికే గూగుల్, మెటా, అమెజాన్ లాంటి గ్లోబల్ కంపెనీలు, ఫోన్‌పే, పేటీఎమ్, భారత్‌పే లాంటి దేశీయ చెల్లింపుల యాప్‌ల హవా జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో గ్లోబల్ టెక్ దిగ్గజం, ఐఫోన్ బ్రాండ్‌కు చెందిన యాపిల్

## రష్యా నుంచి భారత్‌కు చమురు దిగుమతులు తగ్గాయ్




రష్యా నుంచి మన దేశానికి చమురు దిగుమతులు గణనీయంగా తగ్గుతున్నాయి. ఈనెల తొలి 3 వారాల్లో సగటున రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్ల చమురు మాత్రమే దిగుమతి అయ్యింది. 2025 డిసెంబరులో రోజుకు 1.21 మి.బ్యారెళ్ల చమురు దిగుమతి అయ్యింది. గతేడాది మధ్యలో చూస్తే రోజుకు 2 మి.బ్యారెళ్ల చొప్పున ముడిచమురును రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకుంది విశ్లేషణ సంస్థ కెప్లర్ వెల్లడించింది. దేశీయ ముడిచమురు అవసరాల్లో 90 శాతాన్ని మనదేశం దిగుమతి చేసుకుంటోంది. ఇక్కడి రిఫైనరీల్లో దీన్నుంచి పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలను ఉత్పత్తి చేస్తుంటారు. పాశ్చాత్య దేశాల ఆంక్షలు తీవ్రమవ్వడంతో.. డిసెంబరు నుంచి రష్యా ముడిచమురు దిగుమతులను మనదేశం వ్యూహాత్మకంగా తగ్గించుకుంటూ వస్తోంది. పశ్చిమాసియాలోని సంప్రదాయ సరఫరాదార్ల నుంచి మనదేశం దిగుమతులు పెంచుకుంటోంది. కెప్లర్ డేటా ప్రకారం, ఇరాక్ ఇప్పుడు రష్యా స్థాయిలో మనకు ముడిచమురు సరఫరా చేస్తోంది. 2025 డిసెంబరులో సగటున రోజుకు 9,04,000 బ్యారెళ్ల చమురును ఇరాక్ సరఫరా చేసింది. సౌదీ అరేబియా నుంచి చమురు దిగుమతి పరిమాణం ఈ నెలలో రోజుకు సగటున 9,24,000 బ్యారెళ్లకు చేరింది. డిసెంబరులో ఇది 7,10,000 బ్యారెళ్లుగా ఉంది. 2025 ఏప్రిల్‌లో కనిష్ఠంగా 5,39,000 బ్యారెళ్లుగా నమోదైంది. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభించిన రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించడంతో, 2022 నుంచి భారీ తగ్గింపు ధరకు ముడిచమురును మనకు రష్యా ఆఫర్ చేసింది. అప్పటివరకు మనదేశానికి ముడిచమురును ఇరాక్ అధికంగా సరఫరా చేసేది. దాన్ని అధిగమించి మన దేశానికి అత్యధికంగా ముడి చమురు సరఫరా చేసే దేశంగా రష్యా నిలిచింది. 2022కు ముందు మన చమురు దిగుమతుల్లో రష్యా వాటా 1% కంటే తక్కువ కాగా, ఈ పరిణామాలతో అది గరిష్ఠంగా సుమారు 40 శాతానికి చేరింది. రష్యా సరఫరాదార్లపై అమెరికా మరిన్ని ఆంక్షలను డిసెంబరులో విధించడంతో, మన కొనుగోళ్లు మందగించాయి.

## యూపీఐ యాప్స్ వాడుతున్నారా..?

చిన్న షాపుల దగ్గర రూ.10, రూ.20 అని క్రెడిట్‌ను వాడుకుంటే ఆర్థిక భారం పెరుగుతుంది. నెల చివరి నాటికి అది మరింత భారమవుతుంది. ఈ రోజుల్లో ప్రతిఒక్కరూ యూపీఐ యాప్‌లు వాడుతున్నారు. స్మార్ట్ ఫోన్ కలిగి ఉన్న వారందరి ఫోన్లలో యూపీఐ యాప్‌లు ఖచ్చితంగా



ఉంటున్నాయి. ప్రస్తుత మార్కెట్లో అనేక యూపీఐ ప్లాట్‌ఫామ్ ఉన్నాయి. అనేక కంపెనీలు కొత్తగా మరికొన్ని యాప్స్‌ను తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశంలో యూపీఐ యాప్స్ వాడకం నానాటికి పెరుగుతోంది. ప్రతి ఏడాది రికార్డు స్థాయిలో యూపీఐ ట్రాన్సాక్షన్లు పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం లెక్కలు వెలువరిస్తోంది. నెక్స్ట్ వ్యవధిలోనే బ్యాంకు అకౌంట్ నుంచి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయడం, పేమెంట్స్ చేయడం వంటిసౌకర్యాలు ఉండటంతో బ్యాంకు వినియోగదారులందరూ యూపీఐ యాప్స్ వాడుతున్నారు. బ్యాంకులు స్వయంగా తమ మొబైల్ బ్యాంకింగ్ యాప్స్‌లో యూపీఐ సౌకర్యం అందుబాటులోకి తెస్తున్నాయి. యూపీఐ ద్వారా మనం పేమెంట్స్ చేయాలన్నా లేదా వేరే అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా మన అకౌంట్లో డబ్బులు ఉండాలి. కానీ అకౌంట్లో డబ్బులు లేకపోయినా వినియోగదారులు పేమెంట్స్ చేసేందుకు వీలుగా క్రెడిట్ లైన్‌ను జారీ చేస్తున్నాయి యాప్‌లు. అంటే యూపీఐ అప్పుగా డబ్బు లు ఇస్తున్నాయి. చాలామంది ఈ ఫెసిలిటీని వాడుకుంటున్నారు. కొంతమంది వీటికి అలవాటు క్రెడిట్ లైన్‌ను విపరీతంగా ఉపయోగించుకుంటున్నారు. చిన్న చిన్న దుకాణాల వద్ద కాఫీ, టీ ఏదైనా అవసరాలకు వీటి ద్వారానే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పేమెంట్ చేస్తున్నారు. ఇలాంటి చిన్న పేమెంట్స్ వల్ల నెల చివరి నాటికి ఆర్థిక భారం పెరుగుతోంది. దీంతో దీని వల్ల అప్పుల ఊబిలోకి వెళ్లే అవకాశం ముందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్ లైన్‌ను ఎక్కువగా వాడుకోవద్దని హెచ్చరిస్తున్నారు.

## సంచలన నిర్ణయం.. టీసీఎల్ చేతికి సోనీ టీవీలు..!

ఎలక్ట్రానిక్ ప్రపంచంలో ఒక పెద్ద సంచలనం వచ్చింది. టీసీఎల్, సోనీ కలిసి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. అయితే ఇక సోనీ టీవీలు టీసీఎల్ చేతిలోకి వెళ్లిపోతున్నాయి. అయితే ఈ ఒప్పందం కుదిరినా.. ఎప్పట్లాగే వాటి బ్రాండ్లు కొనసాగనున్నాయని ప్రకటించాయి. వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ ప్రపంచంలో ఒక పెద్ద సంచలనంలో సోనీ గ్రూప్ కార్పొరేషన్ తన టీవీ వ్యాపారాన్ని విభజించాలని ప్రణాళికలు ప్రకటించింది. కంపెనీ తన హోమ్ ఎంటర్‌టెయిన్‌మెంట్ విభాగంలో 51 శాతం వాటాను చైనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం *ఆఖ ఎలక్ట్రానిక్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు విక్రయిస్తోంది. మిగతా 49 శాతం సోనికి ఉంటుంది. ఈ మైలురాయి ఒప్పందం తర్వాత రెండు కంపెనీలు జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తాయి. ఇది ఏప్రిల్ 2027లో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. ఈ చర్య జపనీస్ కంపెనీలు తక్కువ లాభదాయక టెలివిజన్ హార్డ్‌వేర్ విభాగంపై ఆధారపడటంలో మార్పును ప్రతిబింబిస్తుంది. సోనీ ఇప్పుడు తన దృష్టిని సాంప్రదాయ ఎలక్ట్రానిక్స్ నుండి ప్లేస్టేషన్ వంటి అధిక-వృద్ధి, మరింత లాభదాయక విభాగాలకు మారుస్తోంది. భవిష్యత్ టీవీలు 'సోనీ', 'బ్రావియా' బ్రాండింగ్‌ను నిలుపుకుంటాయి. ఈ ఏర్పాటు ప్రపంచ మార్కెట్లో తన బలమైన బ్రాండ్ ఉనికిని కొనసాగించడానికి, టీవీ తయారీకి సంబంధించిన అధిక ఖర్చులు, తక్కువ లాభదాయకత నష్టాలను తగ్గించడానికి సహాయపడుతుందని సోనీ చెబుతోంది. సోనీ అధ్యక్షుడు, అఇ కిమియో మాకి ప్రకారం, వినియోగదారులకు మరింత మెరుగైన వీక్షణ అనుభవాన్ని అందించడానికి రెండు కంపెనీల నైపుణ్యాన్ని మిళితం చేయడమే ఈ భాగస్వామ్యం లక్ష్యమన్నారు. ఈ వ్యూహాత్మక ఒప్పందంలో టీవీవీ ఈ జాయింట్ వెంచర్‌కు నాయకత్వం వహిస్తుంది. 51% మెజారిటీ వాటాను కలిగి ఉంటుంది. స్థిరమైన వృద్ధికి ఈ భాగస్వామ్యాన్ని బలమైన పునాదిగా *ఆఖ ఛైర్మన్ డు జువాన్ అభివర్ణించారు. ఈ ఒప్పందం సోనీ హార్డ్‌వేర్ ఆధారిత వ్యాపార నమూనా నుండి సాఫ్ట్‌వేర్, సేవల ఆధారిత వ్యాపార నమూనాకు మారడానికి సహాయపడుతుందన్నారు. టీసీఎల్, సోనీ కలిసి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నా.. ఎప్పట్లాగే వాటి బ్రాండ్లు కొనసాగనున్నాయని ప్రకటించాయి. ప్రస్తుతం మార్కెట్లో అమ్ముడవుతున్న సోనీ,




టీసీఎల్ టెలివిజన్లు అలాగే అమ్మకానికి ఉంటాయి. టీవీ సెగ్మెంట్ నుంచి సోనీ బయటకు వెళ్లిపోవట్లేదు. కానీ నేరుగా ఇకపై ఈ టీవీల వ్యాపారాన్ని సోనీ నిర్వహించదని చెబుతున్నారు. ఈ బాధ్యత టీసీఎల్ చూసుకుంటుంది. అయితే సోనీ బ్రాండ్ ముఖ్యంగా బ్రావియా టీవీలు, హోమ్ ఆడియో ఉత్పత్తులకు కస్టమర్ కేర్ అంతా టీసీఎల్ చూసుకోనున్నట్లు తెలుస్తోంది. టెక్నాలజీ, ఇతరత్రా అంశాల్లో సోనీ మద్దతు టీసీఎల్‌కు ఉంటుందని తెలుస్తోంది.

## ఎల్ఐసి అద్భుతమైన పాలసీ!

ఈ పథకంలో వైఎంఎన్ లిక్విడిటీని కూడా పరిగణనలోకి తీసుకుంది. కు ఆర్థిక అవసరం ఉంటే రెండేళ్ల తర్వాత పాలసీపై రుణం తీసుకోవచ్చు. 18, 50 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు ఈ పథకాన్ని పొందవచ్చు. ప్రపంచంలో ప్రతి ఒక్కరూ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవాలని కోరుకుంటారు. కష్టపడి సంపాదించిన డబ్బును సరైన స్థలంలో పెట్టుబడి పెట్టే విషయానికి వస్తే, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దేశంలో అత్యంత విశ్వసనీయ పేరుగా నిలిచింది. మార్కెట్లో అందుబాటులో ఉన్న అనేక ఎంపికలలో ఒకటి జీవన్ ఆనంద్ (ప్లాన్ నం.915) పాలసీ తక్కువ ప్రీమియంతో పాటు, రక్షణ రెట్టింపు ప్రయోజనాన్ని కోరుకునే వారికి అద్భుతమైన ప్లాన్. ప్రీమియంలు చాలా ఖరీదైనవి అవుతాయనే భయంతో మనం తరచుగా బీమా పథకాలను వాయిదా వేస్తాము. అయితే, జీవన్ ఆనంద్ పాలసీ లెక్కలు సామాన్యుల బడ్జెట్‌ను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. గణాంకాలను పరిశీలిస్తే, ఇది చాలా సరసమైనదిగా అనిపిస్తుంది. ఉదాహరణకు రు 35 సంవత్సరాల వయస్సు గలవారైతే, రూ.5 లక్షల బీమా మొత్తాన్ని ఎంచుకుంటే, 35 సంవత్సరాల కాలానికి వారిక ప్రీమియం సుమారు రూ.16,300 ఉంటుంది. రు ఈ మొత్తాన్ని నెలవారీగా లెక్కిస్తే అది దాదాపు రూ.1,400 అవుతుంది. రోజుకు రూ.45 నుండి రూ.46 వరకు మాత్రమే ఆదా చేయాలి. ఈ చిన్న మొత్తాన్ని క్రమశిక్షణతో పొదుపు చేయడం వల్ల మెచ్యూరిటీ సమయంలో గణనీయమైన మొత్తం లభిస్తుంది. ప్రస్తుత బోనస్ రేట్ల ఆధారంగా పాలసీ మెచ్యూరిటీ సమయంలో రు దాదాపు రూ.2.5 మిలియన్ల మొత్తాన్ని అందుకుంటారు. ఇందులో ప్రాథమిక హామీ మొత్తం రూ.5 మిలియన్లు, వెస్టెడ్ సింపుల్ రివిజనరీ బోనస్‌లు, తుది అదనపు బోనస్ ఉన్నాయి. దీని అర్థం చిన్న పొదుపులతో రు వృద్ధాప్యానికి కూడా గణనీయమైన ప్రయోజనం ఉంటుంది. ఈ పాలసీ అతిపెద్ద లక్షణం ఏమిటంటే దీనిని ఇతర ప్లాన్‌ల నుండి ప్రత్యేకంగా ఉంచుతుంది. సాధారణంగా, బీమా పాలసీలు వ్యవధి ముగిసిన తర్వాత మరియు చెల్లింపు అందిన తర్వాత గడువు ముగిసిపోతాయి. అయితే, జీవన్ ఆనంద్ విషయంలో ఇది జరగదు. రూ. 25 లక్షల మెచ్యూరిటీ మొత్తాన్ని చేరుకున్న తర్వాత కూడా బీమా కవర్ గడువు ముగియదు. పాలసీదారు జీవితాంతం రూ. 5 లక్షల రిస్క్ కవర్ కొనసాగుతుంది. అంటే మెచ్యూరిటీ మొత్తాన్ని అందుకున్న సంవత్సరాల తర్వాత పాలసీదారు మరణించినప్పటికీ (100 సంవత్సరాల వయస్సులో కూడా), వారి కుటుంబానికి లేదా నామినీకి రూ. 5 లక్షల ప్రత్యేక మొత్తం ఇస్తారు.




# క్రీడలు



## విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల వార్షిక జీతాలలో కోత

టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల వార్షిక జీతాలకు భారీగా కోత పడనుంది. బీసీసీఐ తన సెంట్రల్ కాంట్రాక్టులను పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించడమే ఇందుకు కారణం. ప్రస్తుతం అత్యున్నత ఏ+ గ్రేడ్‌లో ఉన్న వీరిద్దరిని బీ కేటగిరీకి మార్చే అవకాశం ఉందని తెలుస్తోంది.ప్రస్తుతం కోహ్లీ, రోహిత్ ఒక్క ఫార్మాట్‌కే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో అసలు ఏ+ కేటగిరీనే పూర్తిగా రద్దు చేయాలని బోర్డు యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మార్పులపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పోర్ట్స్ స్టార్‌తో మాట్లాడుతూ స్పష్టత ఇచ్చారు."ఈ ప్లేయర్లు ఇప్పుడు తగ్గలేదు. ఏ+ కేటగిరీకి అర్హులైన ఆటగాళ్లు ఇప్పుడు కేవలం ఒకే ఫార్మాట్‌లో ఆడుతున్నారు. ఏ+ కోసం మేము నిర్దేశించిన ప్రమాణాలను వారు అందుకోవడం లేదు. అందుకే ఆ కేటగిరీని తొలగిస్తున్నాం.

## గందరగోళంలో బీసీబీ




బీసీబీ తీసుకున్న నిర్ణయాలు ఆ దేశ క్రికెట్‌ను తీవ్ర గందరగోళంలోకి నెట్టాయి. టీ20 ప్రపంచకప్ 2026 నుంచి బంగ్లాదేశ్‌ను ఐసీసీ అధికారికంగా తప్పించిన కొన్ని గంటల్లోనే..బోర్డు మరో వివాదాస్పద నిర్ణయం తీసుకుంది. ఆటగాళ్ల నిరసనకు కారణమైన ఫైనాన్స్ కమిటీ చీఫ్ ఎం. నజ్ముల్ ఇస్లాంను మళ్లీ అదే పదవిలో నియమించి అందరినీ ఆశ్చర్యపరిచింది.ఇటీవల బీసీబీ డైరెక్టర్ అయిన నజ్ముల్ ఇస్లాం చేసిన వ్యాఖ్యలతో ఈ సంక్షోభం మొదలైంది. మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్‌ను భారత ఏజెంట్ అని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ప్రపంచకప్ నుంచి వైదొలిగితే ఆటగాళ్లకు నష్టపరిహారం ఇవ్వాల్సిన అవసరం లేదని, గతంలా ఆడనప్పుడు వారి నుంచి డబ్బులు వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఈ వ్యాఖ్యలతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఆటగాళ్లు.. మహ్మద్ మిథున్, నజ్ముల్ హుస్సేన్ శాంటో, మెహిదీ హసన్ మిరాజ్ నాయకత్వంలో బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్)ను బహిష్కరించారు.ఆటగాళ్ల నిరసనతో బీపీఎల్ ప్రసార ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని బీసీబీ వెనక్కి తగ్గింది. నజ్ముల్‌ను ఫైనాన్స్ కమిటీ పదవి నుంచి తొలగించి, షోకాజ్ నోటీసు జారీ చేసింది. బోర్డు తమకు న్యాయం చేసిందని భావించిన ఆటగాళ్లు ఆందోళన విరమించి, మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టారు.ఈ దేశీయ వివాదం సద్దుమణుగుతున్న వేళ, ఐసీసీ కఠిన చర్యలు తీసుకుంది. భద్రతా కారణాలు చూపుతూ టీ20 ప్రపంచకప్ కోసం భారత్‌కు వెళ్లేందుకు బంగ్లాదేశ్ నిరాకరించింది. అయితే, ఐసీసీ మాత్రం బంగ్లా ఆటగాళ్లకు భద్రత పరంగా ఎలాంటి సమస్య లేదని తేల్చింది. దీంతో బంగ్లా స్థానంలో స్కాట్లాండ్‌ను ప్రపంచకప్‌కు ఎంపిక చేసింది.

## టీ20 క్రికెట్ చరిత్రలో భారత్ మునుపెన్నడూ లేని భారీ రికార్డు

భారత జట్టు మరోసారి తమకు టీ20లో తిరుగులేదని నిరూపించింది. ఇప్పటి వరకు వరుసగా 10 సిరీస్‌ల ను కైవసం చేసుకున్న భారత్.. తాజాగా న్యూజి లాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌ను సైతం కైవసం చేసుకుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారీ విజయం సాధించిన సిరీస్ ను 3–0 తో సొంతం చేసు కుంది. అలాగే ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి న్యూజిలాండ్ బౌలర్లను చుక్కలు చూపించి సరికొత్త చరిత్ర సృష్టించారు. 154 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, కేవలం 10 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. తద్వారా ఐసీసీ ఫుల్ మెంబర్ జట్టుపై 150కి పైగా పరుగుల టార్గెట్‌ను అత్యధిక బంతులు (60 బంతులు /10 ఓవర్లు) మిగిలి ఉండగానే ఛేదించిన తొలి



జట్టుగా భారత్ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. గతంలో ఈ రికార్డు వెస్టిండీస్ (37 బంతులు) పేరిట ఉండగా, అభిషేక్ శర్మ (68), సూర్యకుమార్ యాదవ్ (57*) మెరుపు ఇన్నింగ్స్‌లతో టీమ్ ఇండియా మరిన్ని అరుదైన మైలురాళ్లను అందుకుంది. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా 11 సిరీస్‌లు గెలిచిన పాకిస్తాన్ రికార్డును భారత్ సమం చేసింది. అలాగే, స్వదేశంలో వరుసగా 10 టీ20 సిరీస్‌లు గెలుచుకున్న ప్రపంచంలోనే మొట్టమొదటి జట్టుగా టీమ్ ఇండియా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. భారత్ దానిని తిరగరాసింది. అభిషేక్ శర్మ కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి సంచలనం సృష్టించాడు. ఈ అద్భుత విజయంతో

## టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై రోహిత్ శర్మ ప్రశంసలు

టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తిరిగి ఫామ్‌లోకి రావడంపై హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ప్రశంసలు కురిపించాడు. సూర్య ఒక 'బిగ్ ప్లేయర్' అని, అతని ఫామ్ జట్టుకు ఎంతో మేలు చేస్తుందని అన్నాడు.స్వదేశంలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు సూర్య లయ అందుకోవడం జట్టుకు చాలా కీలకమని అభిప్రాయపడ్డారు. జియోహాట్‌స్టార్‌తో మాట్లాడుతూ రోహిత్ ఈ వ్యాఖ్యలు చేశారు.సూర్య లాంటి కీలక ఆటగాడు ఫామ్‌లో లేకపోతే జట్టు బ్యాటింగ్ లైనప్ బలహీనపడుతుంది. అతను నిలకడగా రాణించే ఆటగాడు. సూర్య తన అసాధారణ షాట్లతో ప్రత్యర్థి బౌలర్ల ప్రణాళికలను దెబ్బతీస్తాడు. బంతిని ఊహించని ప్రదేశాలకు తరలిస్తూ ఒత్తిడి పెంచుతాడు. అలాంటి ఆటగాడు ఫామ్‌లో ఉంటే జట్టు మొత్తం ఆత్మవిశ్వాసంతో ఉంటుంది అని వివరించాడు. ఇటీవలే న్యూజిలాండ్‌పై జరిగిన మ్యాచ్‌లో సూర్య 82 పరుగులతో అజేయంగా నిలిచి, దాదాపు 23 ఇన్నింగ్స్‌ల తర్వాత అర్ధశతకం నమోదు చేసిన విషయం తెలిసిందే. సూర్యకుమార్‌కు ఆటపై మంచి అవగాహన ఉందని రోహిత్ తెలిపాడు.ఐపీఎల్‌లో మేమిద్దరం కలిసి చాలా మ్యాచ్‌లు ఆడాం. ఆటలోని పరిస్థితులపై అతని స్పందన చాలా స్పష్టంగా ఉంటుంది. జట్టులోని ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శన ఎలా రాబట్టాలో అతనికి బాగా తెలుసునని అన్నాడు.ఇదే సమయంలో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్‌ను కూడా రోహిత్ మెచ్చుకున్నాడు. అభిషేక్ కేవలం దూకుడుగా ఆడటమే కాదు, చాలా తెలివిగా బ్యాటింగ్ చేస్తున్నాడు. పవర్‌ప్లేలో అతను ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టుకు సగం పని పూర్తి చేస్తాయి.



## చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ఐసీసీ




టీ20 ప్రపంచకప్‌కు ముందు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. భద్రతా కారణాల నెపంతో భారత్‌లో ఆడేందుకు మొండికేసిన బంగ్లాదేశ్‌ను టోర్నీ నుంచి తొలగిస్తూ ఆ స్థానంలో స్కాట్లాండ్‌ను తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం వెనుక గత మూడు వారాలుగా ఐసీసీ, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) మధ్య జరిగిన చర్చలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి.తాజా నివేదికల ప్రకారం ఐసీసీ నిర్వహించిన కీలక సమావేశంలో బంగ్లాదేశ్ ప్రతినిధి ఒకరు సహనం కోల్పోయినట్లు తెలుస్తోంది. భారత్‌లో తమ జట్టుకు భద్రత లేదని, తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లా ప్రతినిధులు పట్టుబట్టారు. అయితే, భారత్‌లో ఎటువంటి భద్రతా ముప్పు లేదని స్వతంత్ర ఏజెన్సీల నివేదికలు స్పష్టం చేయడంతో ఐసీసీ వారి విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఈ క్రమంలో జరిగిన వాగ్వాదం చర్చలను మరింత క్లిష్టతరం చేసింది.చివరి ప్రయత్నంగా భారత్‌లో ఆడతారో లేదో చెప్పాలని బంగ్లాదేశ్‌కు ఐసీసీ 24 గంటల అల్టిమేటం ఇచ్చింది. అయితే బంగ్లా నుంచి ఎటువంటి అధికారిక ధ్రువీకరణ రాకపోవడంతో ఐసీసీ తన అధికారాలను ఉపయోగించి ఆ జట్టుపై వేటు వేసింది. అత్యధిక ర్యాంకింగ్ (14వ స్థానం) కలిగి ఉండి, టోర్నీకి క్వాలిఫై కాని స్కాట్లాండ్‌కు ఈ అవకాశం కల్పించింది.ఈ నిర్ణయంతో టీ20 వరల్డ్ కప్ గ్రూప్-సిలో బంగ్లాదేశ్ స్థానాన్ని స్కాట్లాండ్ భర్తీ చేసింది. కోల్‌కతా, ముంబై వేదికలుగా జరగాల్సిన మ్యాచ్‌లో ఇకపై స్కాట్లాండ్ తలపడనుంది. మరోవైపు, బంగ్లాదేశ్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఆ దేశంలోనే మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ రాకపోవడమే ఈ పరిస్థితికి కారణమని బీసీబీ వర్గాలు వాపోతున్నాయి.

## సల్మాన్ ఆఘా నేతృత్వంలో పాక్ జట్టు ప్రకటన

బంగ్లాదేశ్ తరహాలోనే పాకిస్తాన్ కూడా టీ20 వరల్డ్ కప్ కు దూరంగా ఉండనుందని వస్తున్న వార్తలకు చెక్ పడింది. ఈ రోజు మధ్యాహ్నం 2026 టీ 20 ప్రపంచ కప్ కు పురుషుల జట్టును పాకిస్తాన్ అధికారికంగా ప్రకటించింది. భారత్, శ్రీలంక వేదికలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మెగా టోర్నీ కోసం సల్మాన్ అలీ అఘాను కెప్టెన్‌గా నియమిస్తూ సెలెక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. ఈ జట్టులో పలు ఆసక్తికర మార్పులు చోటు చేసుకోగా, ముఖ్యంగా వెటరన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్‌కు చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఫేస్ దళాన్ని షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షా ముందుండి నడిపించనున్నారు. టీ20ల్లో ఆల్-ఫ్ రికార్డ్ రన్ స్కోరర్ అయిన బాబర్ ఆజం, ఇటీవల బిగ్ బాష్ లీగ్‌లో పేలవ ప్రదర్శన కనబరిచినప్పటికీ తన స్థానాన్ని కాపాడుకున్నారు.పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖ్వాజా మహమ్మద్ నఫయ్ (కీపర్), మహమ్మద్ నవాజ్, మహమ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (కీపర్), సయిమ్ అయూబ్, షాహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్, ఉస్మాన్ తారిక్. భారత్‌తో హై-వోల్టేజ్ పోరు: గ్రూప్-ఎలో భాగంగా ఉన్న పాకిస్తాన్, ఫిబ్రవరి 7న నెదర్లాండ్స్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 10న అమెరికాతో తలపడనుండగా, ఫిబ్రవరి 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో చిరకాల ప్రత్యర్థి భారత్‌తో కీలక పోరు జరగనుంది. ఈ మెగా టోర్నీకి ముందు పాక్ జట్టు జనవరి29 నుంచి ఆస్ట్రేలియాతో స్వదేశంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది.





# వుదయం సినిమా





## అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు
### మెగాస్టార్ చిరంజీవి

పద్మ అవార్డు గ్రహీతలందరికీ మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ఆయన అభినందనలు తెలియజేశారు. విశిష్ట వ్యక్తులను సత్కరించడం చాలా ఆనందాన్ని కలిగిస్తుంది. శ్రీ ధర్మజీ గారి పద్మ విభూషణ్, మై డియర్ మమ్ముట్టీ గారు, డాక్టర్ దత్తాత్రేయుడు నోరి గారికి లభించిన పద్మ భూషణ్.. ఇవన్నీ దశాబ్దాల పాటు వారు చూపిన అంకితభావం, ప్రతిభకు దక్కిన గౌరవం. మిత్రులు మురళీ మోహన్ గారు, రాజేంద్ర ప్రసాద్ గారు, సోదరుడు మాధవన్ గారు, మన చాంపియన్ రోహిత్ శర్మ, అలాగే వరల్డ్‌కప్ విన్నింగ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు పద్మశ్రీ లభించడం ఎంతో సంతోషంగా ఉంది. కళలు, విజ్ఞానం, వైద్యం, సాహిత్యం, క్రీడలు వంటి రంగాల్లో విశేష సేవలు అందించిన 2026 సంవత్సరపు పద్మ అవార్డు గ్రహీతలకు నా హృదయపూర్వక అభినందనలు.



## నా పూర్వజన్మ సుకృతం
### రాజేంద్ర ప్రసాద్



మీడియా మిత్రులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షక దేవుళ్లకు నమస్కారం. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం నాకు 'పద్మశ్రీ' పురస్కారాన్ని ప్రకటించడం నా జీవితంలో మర్చిపోలేని రోజు. ఈ గౌరవం కేవలం నాకు మాత్రమే దక్కింది అని నేను అనుకోవడం లేదు. ఇది తెలుగు హాస్యానికి, వినోదాన్ని కోరుకునే సామాన్య ప్రేక్షకుడికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా నా మనసులోని మాట: కళలను గౌరవించి, నన్ను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి, జ్యూరీ సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

## లేట్‌గా వచ్చినా లేటెస్ట్‌గా వచ్చింది
### పద్మశ్రీపై మురళీ మోహన్



గణతంత్ర దినోత్సవ వేళ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో తనకు పద్మశ్రీ పురస్కారం దక్కడంపై సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్ హర్షం వ్యక్తం చేశారు. "అందరికీ నమస్కారం. నాకు చాలా సంతోషంగా ఉంది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూసిన పద్మ అవార్డు ఆదివారం సాయంత్రం ప్రకటించినప్పటి నుంచి అనేక మంది మిత్రులు, శ్రేయోభిలాషులు ఫోన్ చేశారు. వాళ్లందరితో నా సంతోషాన్ని పంచుకునే అవకాశం లభించింది. 'మీకు ఎప్పుడో రావాల్సింది.. ఇప్పుడైనా వచ్చింది' అని అంటుంటే.. లేట్ గా వచ్చినా లేటెస్ట్ గా వచ్చింది అని చెప్పాను. అన్నీ మనం అనుకున్నప్పుడే రావు. ఏదైనా ఎదురు చూపుల తర్వాత దొరికితే దాని విలువ ఎక్కువ. మిత్రులందరికీ నా శుభాకాంక్షలు. ఇంత మంచి అవార్డును ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీగారికి, ఏపీ సీఎం చంద్రబాబు గారికి, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గారికి, చలన చిత్ర పరిశ్రమ ప్రముఖులందరికీ కృతజ్ఞతలు. అవార్డు అందుకున్న తర్వాత వివరంగా ప్రెస్‌మీట్ పెట్టి చెబుతాను. థ్యాంక్యూ" అంటూ ఆయన ఓ వీడియో విడుదల చేశారు. 'జగమే మాయ' చిత్రంతో నటుడిగా అరంగేట్రం చేసిన మురళీ మోహన్, క్రమశిక్షణ గల నటుడిగా పేరు తెచ్చుకుని 350కి పైగా సినిమాల్లో నటించారు. ఆయన ప్రస్థానం ఎందరికో ఆదర్శం. మురళీ మోహన్ కేవలం హీరోగానే కాకుండా సహాయ నటుడిగా, విలన్‌గా కూడా రాణించి తన బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు.



## ప్రతిభావంతులకు విజేత అవార్డ్స

**హైదరాబాద్ (ఫిల్మ్ నగర్):** వెండితెర , మరియు వివిధరంగాలలో అలుపెరగని కృషి చేస్తున్న వారిని గుర్తించి గౌరవించుకోవడం బాధ్యతగా స్వీకరించడం గొప్పవిషయం అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ప్రముఖ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బుస్సా బాలరాజు సారథ్యంలో 'బుస్సా ఫిల్మీ ఫోకస్' ఈపేపర్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ ల్యాబ్‌లో 'విజేత అవార్డ్స్ 2026' వేడుకను ఘనంగా నిర్వహించారు.

**అతిరథ మహారథుల సమక్షంలో..**

అతిరథ మహారథుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రి శ్రీ వేణుగోపాలాచారి, విశిష్ట అతిథులుగా ప్రముఖ నటులు శ్రీ బాబు మోహన్, శ్రీ కాదంబరి కిరణ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీ సి. పార్థసారథి, ప్రముఖ దర్శకులు శ్రీ ఎన్. శంకర్, శ్రీ బాబ్జీ, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ శ్రీ ప్రసన్న కుమార్, నిర్మాత, నటులు లైన్ సాయి వెంకట్, నిర్మాత డాక్టర్ వేదాల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త శ్రీమతి చకిలం స్వప్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అభినందనల జల్లు**

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా చిత్ర పరిశ్రమలో వివిధ విభాగాల్లో పనిచేసిన అనుభవంతో, బాలరాజు గారు ప్రతిభావంతులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఈ అవార్డులను నెలకొల్పడం అభినందనీయమన్నారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి సత్కరించడం గొప్ప విషయమని కొనియాడారు. అనంతరం వివిధ విభాగాల్లో విజేతలకు అవార్డులను అందజేసి అభినందనలు తెలిపారు.









**సందడిగా సాంస్కృతిక ప్రదర్శనలు**

కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. పొదిలి వెంకటేష్ (కడప), మాధురి తమ గీతాలాపనతో సభికులను మైమరిపించారు. ఈ వేడుకకు యాంకర్ నేహా మౌనిక తన వాక్చాతుర్యంతో నిండుదనాన్ని తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో నిర్మాత గుర్రపు విజయ్ కుమార్, దర్శకుడు శ్రీనివాస్ నేదునూరి, వంశీ టీవీ MD వంశీకృష్ణ, ప్రొడక్షన్ విభాగం నుండి మధు, రామకృష్ణ ,వినోద్ బృందం పాల్గొని తమ సహాయ సహకారాలు అందించారు. ఈ వేడుక విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ బుస్సా బాలరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మోహన్ బాబుకు గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డు

తెలుగు సినిమాకు మరియు ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తూ సమాజానికి చేస్తున్న సేవను గుర్తించిన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం లెజెండరీ యాక్టర్ డా. ఎం. మోహన్ బాబు గారికి గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేయనుంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26, 2026న కోల్‌కతాలోని లోక్ భవన్‌లో జరిగే ఉత్సవ కార్యక్రమంలో ఈ అవార్డుని ప్రదానం చేయనున్నారు. గౌరవనీయులైన పశ్చిమ బెంగాల్ గవర్నర్, విశిష్ట అతిథుల సమక్షంలో ఈ అవార్డుని అందించనున్నారు. ఆ తర్వాత సాంప్రదాయకంగా ఎట్ హోమ్ రిసెప్షన్ జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ఒక తెలుగు నటుడికి ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేయడం ఇదే మొదటిసారి కానుంది. తెలుగు సినిమా ప్రస్తుతం భారత సాంస్కృతిక, సంప్రదాయాల్ని ప్రపంచానికి చాటి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇలాంటి తరుణంలో తెలుగు సినిమా పరిశ్రమకి యాభై ఏళ్లకు పైగా సేవలందించిన మోహన్ బాబు గారికి ఈ అవార్డుని ప్రదానం చేయడం గర్వించదగ్గ విషయం. ఈ అవార్డు మోహన్ బాబు గారి సినీ జీవితంలో ఒక అద్భుతమైన మైలురాయిగా నిలుస్తుంది. ఈ అవార్డు.. కళామతల్లికి 50 సంవత్సరాలకు పైగా ఆయన చేసిన సేవ, ఆయన నిరాడంబరమైన జీవితం, భారతీయ చలనచిత్ర చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరిగా ఎదగడం వరకు, ఆయన చేసిన సుదీర్ఘ ప్రయాణం, క్రమశిక్షణ, పట్టుదలకి నిదర్శనంగా నిలుస్తుంది.



## 'ఓ..! సుకుమారి' నుంచి ఫస్ట్ లుక్

యంగ్ హీరో తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తమ గత చిత్రాలతో బ్లాక్‌బస్టర్ విజయాలు అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరూ కలిసి విలేజ్ ఎంటర్టైనర్ 'ఓ..! సుకుమారి' చేస్తున్నారు. నూతన దర్శకుడు భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. విమర్శకుల ప్రశంసలు పొందిన తొలి సినిమా 'శివం భజే' తర్వాత ఈ బ్యానర్ లో రూపొందుతన్న చిత్రమిది. ఇప్పటికే దామిని పాత్రలో ఐశ్వర్య రాజేష్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన మేకర్స్, ఇప్పుడు తిరు వీర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్‌లో తిరు వీర్ రగ్గడ్, మాస్సీ విలేజ్ క్యారెక్టర్‌గా యాదగిరిగా పరిచయమయ్యారు. విలేజ్ లో నడుచుకుంటూ వస్తున్న ఆయన లుక్ వెంటనే అటెన్షన్ గ్రాబ్ చేస్తుంది. స్లీవ్‌లెస్ బనియన్, కట్టుకున్న లుంగీ, భుజాలపై వేసుకున్న తువ్వాలు మొత్తంగా ఒక ఎర్తీ, అన్‌ఫిల్టర్డ్ ఫీల్‌ను క్యాప్చర్ చేశాయి. కర్లీ హెయిర్, గడ్డం, నోట్లో టూత్‌బ్రష్ వంటి డీటెయిల్స్ క్యారెక్టర్‌కు రా, లైవ్డ్‌ఇన్ ఆథెంటిసిటీని తీసుకొచ్చాయి. ఇక ఆయన నడక, బాడీ లాంగ్వేజ్ మొత్తం యాదగిరి అటిట్యూడ్‌ను స్ట్రాంగ్‌గా ప్రొజెక్ట్ చేస్తూ, ఫస్ట్ లుక్‌తోనే క్యారెక్టర్‌పై క్యూరియాసిటీని పెంచాయి.



## రవితేజ ఇరుముడి పోస్టర్ విడుదల



మాస్ మహారాజా రవితేజ తన 77వ చిత్రం #RT77 కోసం దర్శకుడు శివ నిర్వాణతో జతకట్టారు. ఈ చిత్రాన్ని ప్రముఖ పాన్‌ఇండియా బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. రవితేజ పుట్టినరోజును సందర్భంగా, మేకర్స్ ఈరోజు ఈ చిత్రం టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు.
ఈ చిత్రానికి పవర్‌ఫుల్ 'ఇరుముడి' అనే టైటిల్ పెట్టారు. ఈ టైటిల్ ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉంది, ఇది అయ్యప్ప స్వామి దీక్షని సూచిస్తోంది. అద్భుతమైన ఫస్ట్ లుక్‌లో రవితేజ సాంప్రదాయ అయ్యప్ప మాల దుస్తులు ధరించిన శక్తివంతమైన ఆధ్యాత్మిక అవతార్ లో కనిపించారు. భక్తులతో నిండిన వేడుక ఊరేగింపులో, గొప్ప ఆనందోత్సాహాలతో కనిపించడం ఒక ట్రాన్స్ లాంటి వాతావరణాన్ని క్రియేట్ చేసింది. రవితేజ పాపని ఎత్తుకుని చిరునవ్వుతో కనిపించడం అందరినీ ఆకట్టుకుంది.

## ప్రేక్షకులకు ధన్యవాదాలు




**మెగాస్టార్ చిరంజీవి**

మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌ల పై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం మెగా బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ (రీజనల్ ఫిల్మ్స్) సెలబ్రేషన్ ని గ్రాండ్ గా నిర్వహించారు. ఈ వేడుకలో సినిమా యూనిట్, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ కి షీల్డ్స్ అందించారు. దర్శకులు కె రాఘవేంద్రరావు, వివి వినాయక్, నిర్మాత దిల్ రాజు, సుప్రియ యార్లగడ్డ పలువురు ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ (రీజనల్ ఫిల్మ్స్) సెలబ్రేషన్ లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. మీ ఆనందంలో సక్సెస్ ని ప్రత్యక్షంగా చూస్తున్నాను. ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చి గత వైభవాన్ని మళ్లీ పునరావృతం చేసిన తెలుగు ప్రేక్షకులందరికీ మనస్ఫూర్తిగా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సినిమా విజయాన్ని చూసి సుస్మిత చాలా ఎక్సైటింగ్ గా నాతో మాట్లాడింది. ఇలాంటి విజయాలు మీకు కామన్ అని చెప్పింది. సక్సెస్ ఎప్పుడూ కూడా బోర్ కొట్టదు. మనం ప్రతిరోజు తినే అన్నం కూర మనకు ఎలా అయితే బోర్ కొట్టవో విజయం ఇచ్చే ఉత్సాహం ఎప్పుడూ కూడా అద్భుతంగా ఉంటుంది. సీనియారిటీతో మెచ్యూరిటీ రావడంతో ఒక్కొక్కలా స్పందిస్తాం తప్పితే మీరందరూ ఈ విజయాన్ని ఎంతలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు అంతకంత మనసులో నేను ఆస్వాదిస్తున్నాను. ప్రజల్లోకి వెళ్ళండి వాళ్లతో ఇంట్రాక్ట్ అవ్వండి ప్రేక్షకులు ఇచ్చే కిక్కు వేరే ఉంటుందని అనిల్, సాహు తో చెప్పాను. వాళ్ళు ఇచ్చే ఉత్సాహం భవిష్యత్తులో చేసే సినిమాలకి ఒక ఇంధనం లాగా పనిచేస్తుంది. ఇలాంటి ప్రేమని నేను ఎన్నోసార్లు అనుభవించాను. అలాంటి ఉత్సాహం చాలా సంవత్సరాల తర్వాత పునరావృతం కావడం ఎంతో ఆనందంగా ఉంది.

## సిరివెన్నెల సీతారామశాస్త్రి కాంస్య విగ్రహావిష్కరణ

తానా సాహిత్య విభాగం తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో మరియు అనకాపల్లి సిరివెన్నెల కళాపీఠం ఆధ్వర్యంలో అనకాపల్లి, గాంధీనగర్, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరలో మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ గారి అధ్యక్షతన ఈరోజు ప్రముఖ సినీ గీత రచయిత పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి కాంస్య విగ్రహావిష్కరణ సుప్రసిద్ధ సినీదర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ గారు చేతుల మీదగా మరియు సిరివెన్నెల సీతారామ శాస్త్రి గారి కుటుంబ సభ్యుల మధ్య విగ్రహ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. అనంతరం పెంటకోట కన్వెన్షన్ లో శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ గారి అధ్యక్షతన శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి మహోత్సవ సభ అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ రామకృష్ణ గారు మాట్లాడుతూ రథసప్తమి రోజున అనకాపల్లి లో పుట్టి అనకాపల్లి లో పెరిగి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఒక సాహిత్య వేత్తగా ఒక గేయ రచయితగా అనకాపల్లి కి గౌరవాన్ని తీసుకొచ్చిన సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి విగ్రహ ఆవిష్కరణ ఆయన పుట్టిన ప్రాంతంలో ఆయన తిరిగి న ప్రాంతంలో గాంధీనగర్ లో ఏర్పాటు చేయడం ఆ విగ్రహ ఆవిష్కరణకు సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి అల్లుడు మంచి అభిమాని అయిన ప్రముఖ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ గారు రావడం వారు చేతుల మీద పద్మశ్రీ అవార్డు గ్రహీత సిరివెన్నెల సీతారామ శాస్త్రి గారి విగ్రహ ఆవిష్కరణ జరగడం గొప్ప విషయం అని, సిరివెన్నెల సీతారామశాస్త్రి కళాపీఠం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఒక అవార్డు ఇవ్వాలని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారని, ఈ ఏడాది విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి చేయడం జరిగిందని. విగ్రహ ఏర్పాటుకు తానా ప్రపంచ సాహిత్య వేదిక వారు సహకారం అందించారని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయి కి వెళ్ళినా పుట్టిన ఊరు, పెరిగిన వీధిలో సిరి వెన్నెల విగ్రహ ఆవిష్కరణ అనేది యాదృచికం తో పాటు దైవ సంకల్పం అన్నారు. ప్రతి ఏటా సిరి వెన్నెల కళా పీఠం పేరిట అవార్డ్ ను సాహిత్య వేత్తలకు ఇస్తామన్నారు.




Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.